Published from Ananthapuramu


PRGI NO:APTEL/2023/90641

# ప్రజాభూమి

ఇది ప్రజల వెలుగు

Prajabhoomi Telugu Daily

www.prajabhoomi.com



## లలితా త్రిపుర సుందరిగా దుర్గమ్మ

ఇంద్రకీలాద్రిపై దసరా శరన్న వరాత్రి మహోత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. ఆరవ రోజుకు దసరా ఉత్సవాలు చేరుకున్నాయి. ఈరోజు దుర్గమ్మ శ్రీ లలితా త్రిపుర సుందరీ దేవిగా భక్తులకు దర్శనమిస్తు న్నారు. దుర్గమ్మను దర్శించుకునేందుకు ఉదయం నుంచే భక్తులు క్యూలైన్లలో బారులు తీరారు. జై దుర్గా జై జై దుర్గ అన్న నామస్మరణతో ఇంద్రకీలాద్రి మారుమోగుతోంది.

అనంతపురము ANANTHAPURAMU

సంపుటి:03 | సంచిక:35 | ఆదివారం | సెప్టెంబరు 28, 2025 | ఎడిటర్: కె.పురుషోత్తమకుమార్ | పేజీలు :12 | వెల: 3 రూ

Vol.No.03 | Issue No.35 | Sunday | 28 September 2025 | Editor: K.Purushothamakumar | Pages 12 | Rs 3\-

published from Vijayawada,Kakinada, Ananthapuramu, Kadapa, Eluru Circulated at AndhraPradesh & Telangana



## కాఫీ కిక్కు అంత ఇంతా కాదు! బొత్స ను ఏమీ అనకండి!

అమరావతి ప్రజాభూమి ప్రతినిధి

ఉదయాన్నే లేచి కాలకృత్యాలు తీర్చుకుని బ్రష్ చేశాక కాసిన్ని మంచి నీళ్లు తాగాక కాఫీ కప్పు పట్టుకుని న్యూస్ పేపర్ అందుకుని కూర్చుంటే ఉంటుంది చూడండి... ఆ కిక్కే వేరప్పా! కాఫీ అంటే అంతే మరి! ఏం కలిపి కాఫీ చేస్తారో కానీ, ఇప్పుడు ఎన్నో ఫ్లేవర్లూ వచ్చాయి! మొన్న హైదరాబాద్ లో రెండు రోజులు హోటల్ లో ఉంటే అక్కడ కెటిల్ పక్కనే పెట్టిన కాఫీ పొడి ప్యాకెట్స్ భలే అందంగా కనిపించాయి! పక్కనే టీ ప్యాకెట్స్ కూడా ఉన్నాయి! కానీ, అవి మామూలుగా ఉన్నాయి! ఆ కాఫీ కలుపుకుని తాగితే వెంట వెంటనే ఇంకో రెండు కప్పులు తాగాలనిపించింది! ఎంతో హాయిగా అనిపించింది! కాఫీ కిక్కే వేరబ్బా! ఇక్కడే కాదు, అమెరికా వెళ్లినా ఇంకే దేశం వెళ్లినా హోటల్ చెక్ ఇన్ కాగానే నా కాళ్ళు కాఫీ ట్రే వైపు వెళతాయి! ఏయే ఫ్లేవర్స్ పెట్టాడో చూస్తాను, వెంటనే ఒక కప్పు సిప్ చేస్తాను! కాఫీ అంటే పిచ్చిరా అనిపించేంత పిచ్చి నాకు! పక్క రాష్ట్రంలో పెద్దల సభలో కాఫీ అధ్యక్షా అని ఇవాళ వినిపించింది!

మిగతా 2లో

# రూ.60,000 అభివృద్ధి ప్రాజెక్టుల ప్రారంభం



⌘ఒడిశాలో లాంఛనంగా సేవలను ప్రారంభించిన ప్రధాని నరేంద్ర మోదీ⌘టీసీఎస్, సీ-డాట్, తేజస్ నెట్‌వర్క్స్‌తో కలిసి పూర్తి దేశీయంగా రూపకల్పన⌘26,700 మారుమూల గ్రామాలకు అందనున్న హైస్పీడ్ ఇంటర్నెట్ సేవలు⌘సొంత టెలికాం టెక్నాలజీ కలిగిన ఐదో దేశంగా నిలిచిన భారత్⌘త్వరలోనే ఈ నెట్‌వర్క్‌ను 5జీకి అప్‌గ్రేడ్ చేయనున్నట్లు వెల్లడి

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఒడిశాలోని ఝార్సుగూడ నుంచి రూ.60,000 కోట్ల విలువైన పలు అభివృద్ధి ప్రాజెక్టులను శనివారం నాడు ప్రారంభించారు. టెలి కమ్యూనికేషన్లు, రైల్వేలు, హైయర్ ఎడ్యుకేషన్ వంటి రంగాలు ఇందులో ఉన్నాయి.దేశవ్యాప్తంగా 8 ఐఐటీ (IITs)ల విస్తరణకు ప్రధాని మోదీ శంకుస్థాపన చేశారు. ఈ ఐఐటీల్లో వచ్చే నాలుగేళ్లలో 10,000 మంది కొత్త స్టూడెంట్లకు సీట్లు లభించనున్నాయి. గుజరా త్‌లోని సూరత్ జిల్లా ఉధనాతో బెర్హాంపూర్‌ను కలిపే అమృత్ భారత్ ఎక్స్‌ప్రెస్‌ను ప్రధానమంత్రి జెండా ఊపి ప్రారంభించారు. రూ.1,400 కోట్లతో నిర్మించిన 34 కిలోమీటర్ల కోరాపుట్-బయిగూడ రైల్వే లైన్ డబ్లింగ్, 82 కిలోమీటర్ల మన్‌బార్-కొరాపుట్- గోరాపూర్ సెక్షన్‌ను ప్రధాని జాతికి అంకితం చేశారు`బీఎస్ఎన్ఎల్ స్వదేశీ టెక్నాలజీతో నిర్మించిన 97,500కు పైగా 4-జి టెలికాం టవర్స్‌ను ప్రారంభించారు.

## బీఎస్ఎన్ఎల్ స్వదేశీ 4జీ నెట్‌వర్క్... ప్రారంభించిన ప్రధాని మోదీ

ఝార్సుగూడ:ప్రభుత్వ రంగ టెలికాం సంస్థ భారత్ సంచార్ నిగమ్ లిమిటెడ్ (బీఎస్ఎన్ఎల్) ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న స్వదేశీ 4జీ సేవలను దేశవ్యాప్తంగా అందు బాటులోకి తెచ్చింది. శనివారం ఒడిశాలోని ఝార్సుగూడలో జరిగిన ఒక కార్యక్ర మంలో ప్రధాని నరేంద్ర మోదీ ఈ సేవలను లాంఛనంగా ప్రారంభించారు. పూర్తి భారతీయ పరిజ్ఞానంతో రూపొందించిన ఈ 'భారత్ టెలికాం స్టాక్' నెట్‌వర్క్‌ను జాతికి అంకితం చేశారు. ఈ చారిత్రాత్మక ఘట్టం ద్వారా టెలికాం రంగంలో ఆత్మనిర్భర్ భారత్ లక్ష్యం దిశగా దేశం ఒక కీలక మైలురాయిని అధిగమించింది.ఈ కార్యక్ర మంలో భాగంగా, సుమారు రూ.37,000 కోట్ల వ్యయంతో, సౌరశక్తితో పనిచేసే



97,500 మొబైల్ 4జీ టవర్లను ప్రధాని మోదీ ప్రారంభించారు. దేశంలోని ప్రతి గ్రామానికి 4జీ సేవలు అందించాలనే లక్ష్యంతో చేపట్టిన '100 శాతం 4జీ సాచురేషన్ ప్రాజెక్టు'కు కూడా ఆయన శ్రీకారం చుట్టారు. ఈ ప్రాజెక్టు ద్వారా ఒడిశాలోని 2,472 గ్రామాలతో సహా దేశవ్యాప్తంగా సరిహద్దు, మారుమూల,

మిగతా 2లో





# స్వదేశీ 4జీ నెట్వర్క్‌తో కనెక్టివిటీ విప్లవం

⌘బీఎస్ఎన్ఎల్ దేశంలో ఓ శక్తివంతమైన సంస్థ⌘నాలెడ్జి ఎకానమీ దశను మన యువత అందిపుచ్చుకోవాలి⌘బీఎస్ఎన్ఎల్ స్వదేశీ 4జీ నెట్వర్క్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-

స్వదేశీ 4జీ నెట్వర్క్‌తో దేశంలో కనెక్టివిటీ విప్లవం వచ్చిందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. దేశీయంగా తయారు చేసుకున్న సాంకేతికతతో దేశంలోని మారుమూల ప్రాంతాలన్నీ అనుసంధానం కావటం ప్రగతికి సూచిక అని సీఎం స్పష్టం చేశారు. శనివారం విజయవాడ ఏ కన్వెన్షన్ సెంటర్‌లో బీఎస్ఎన్ఎల్ స్వదేశీ 4జీ నెట్వర్క్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్యమంత్రి హాజరై ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, మంత్రి సత్యకుమార్ యాదవ్, బీఎస్ఎన్ఎల్ ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఒడిశాలోని ఝార్సుగూడ నుంచి ప్రధాని మోదీ ప్రారంభించిన స్వదేశీ 4జీ నెట్వర్క్ కార్యక్రమంలో సీఎం వర్చువల్‌గా పాల్గొన్నారు. దేశంలోని 97,500 ప్రాంతాల్లో 4జీ స్వదేశీ నెట్వర్క్ ను బీఎస్ఎన్ఎల్ అందించనుంది.

మిగతా 2లో

## కృష్ణా, గోదావరికి పోటెత్తిన వరద...



### మొదటి ప్రమాద హెచ్చరిక చేరువలో ప్రకాశం, ధవళేశ్వరం బ్యారేజిలు

ధవళేశ్వరం వద్ద 9.88 లక్షల క్యూసెక్కుల ప్రవాహం

ప్రకాశం బ్యారేజీకి 3.74 లక్షల క్యూసెక్కుల వరద

లోతట్టు ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచన

మరింత పెరగనున్న వరద ఉధృతి

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-

ఎగువ రాష్ట్రాల్లో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా ఏపీలో కృష్ణా, గోదావరి నదులు ఉగ్రరూపం దాల్చాయి. రెండు నదుల్లోనూ వరద ప్రవాహం పోటెత్తడంతో ధవళేశ్వరం, ప్రకాశం బ్యారేజీలు మొదటి ప్రమాద హెచ్చరిక స్థాయికి చేరువవుతున్నాయి. ఈ నేపథ్యంలో అధికారులు నదీ పరివాహక ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేశారు.గోదావరి నది ఉధృతంగా ప్రవహిస్తోంది. భద్రాచలం వద్ద గోదావరి నీటిమట్టం ఇప్పటికే 44.9 అడుగులకు చేరింది. ధవళేశ్వరం బ్యారేజీ వద్ద పరిస్థితిని అధికారులు నిశితంగా గమనిస్తున్నారు. ప్రస్తుతం బ్యారేజీలోకి 9.88 లక్షల క్యూసెక్కుల వరద నీరు వచ్చి చేరుతుండగా, అదే స్థాయిలో నీటిని సముద్రంలోకి విడుదల చేస్తున్నారు.

మిగతా 2లో



## కాఫీ గోలతో విలువైన ప్రశ్నలు రాకుండా చేశారు


### -మంత్రి సంధ్యారాణి

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-

ఆంధ్రప్రదేశ్ శాసనమండలిలో కాఫీ రగడపై మహిళా శిశు, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి స్పందించారు. కాఫీ, టీల కోసం మండలిలో వైసీపీ దెబ్బలాడటం దౌర్భాగ్యమని మండిపడ్డారు. శాసనసభలో ప్రశ్నించేందుకు వైసీపీకి అవకాశం ఉన్నా రావట్లేదని.. మండలికి వచ్చిన వారు కాఫీ, టీల కోసం దెబ్బలాడటం సిగ్గుచేటంటూ వ్యాఖ్యలు చేశారు.

మిగతా 2లో

## ఏడు పర్యాటక ప్రదేశాలను తిరిగి తెరవడానికి జమ్మూకాశ్మీర్ గవర్నర్ ఆమోదం



అనంత్‌నాగ్ :శనివారం ప్రపంచ పర్యాటన దినోత్సవం సందర్భంగా కాశ్మీర్ లోయలో తాత్కాలికంగా మూసివేసిన ఏడు పర్యాటక ప్రదేశాలను తిరిగి తెరవడానికి జమ్మూ అండ్ కాశ్మీర్ లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హా శనివారం ఆమోదం తెలిపారు. కాశ్మీర్ డివిజన్‌లోని అరు వ్యాలీ, రాఫ్టింగ్ పాయింట్ యన్నర్, అక్కాడ్ పార్క్, పద్షాహి పార్క్◌్,కమాన్ పోస్ట్, జమ్మూ డివిజన్‌లో దగన్ టాప్, రాంబన్, ధగ్గర్, సలాల్‌లోని శివ్‌గుV◌్ా రియాసి పర్యాటక ప్రాంతాలను సెప్టెంబర్ 29 నుంచి తిరిగి తెరవడానికి లెఫ్టినెంట్ గవర్నర్ ఆమోదించారు.

గవర్నర్ మనోజ్ సిన్హా శ్రీనగర్ రాజ్‌భవన్‌లో ఏకీకృత ప్రధాన కార్యాలయంలో శనివారం జరిగిన జమ్మూకాశ్మీర్‌లో భద్రతా పరిస్థితుల సమీక్ష సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సమావేశంలో ఆర్మీ నార్త్ కమాండర్, డిజిపి, చీఫ్ సెక్రటరీ, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. పెహల్గామ్ దాడి అనంతరం ముందు జాగ్రత్త చర్యగా మూసివేసిన పర్యాటక ప్రదేశాలను

మిగతా 2లో



## అమరావతికి అంతర్జాతీయ లా వర్సిటీ

⌘కీలక బిల్లులకు మండలి ఆమోదం ⌘అమరావతిలో అంతర్జాతీయ న్యాయ విశ్వవిద్యాలయం ఏర్పాటుకు ఆమోదం⌘వర్సిటీ కోసం 55 ఎకరాలు కేటాయించిన కూటమి ప్రభుత్వం ⌘ఏపీ విద్యార్థులకు 25 శాతం సీట్లు రిజర్వ్ చేస్తూ నిర్ణయం⌘విదేశీ వర్సిటీల రాకను సులభతరం చేసేలా ప్రైవేటు వర్సిటీల చట్టంలో మార్పులు ⌘కర్నూలులో హైకోర్టు బెంచ్ ఏర్పాటు ప్రక్రియ ప్రారంభమైందని మంత్రి లోకేశ్ వెల్లడి⌘మండలిలో మూడు

### కీలక విద్యా బిల్లులను ప్రవేశపెట్టి ఆమోదింపజేసుకున్న ప్రభుత్వం

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-

ఆంధ్రప్రదేశ్ ఉన్నత విద్యా రంగంలో కీలక ముందడుగు పడింది. రాజధాని అమరావతిలో అంతర్జాతీయ స్థాయి న్యాయ విశ్వవిద్యాలయం ఏర్పాటుకు మార్గం సుగమమైంది. దీనితో పాటు ప్రైవేటు విశ్వవిద్యాలయాల స్థాపనను సులభతరం చేసే సవరణ బిల్లులకు, మరికొన్ని మార్పులకు శాసనమండలి ఆమోదం తెలిపింది. రాష్ట్ర విద్యా, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ ఈ మూడు కీలక బిల్లులను మండలిలో ప్రవేశపెట్టగా, సభ వాటికి ఆమోద ముద్ర వేసింది.

మిగతా 2లో



2లో

## హైకోర్టు ఇచ్చిన సుమోటో ఆదేశాలను స్వాగతిస్తున్నా : వైఎస్.జగన్

# సంపాదకీయం

## అరవింద్ కేజ్రీవాల్ కు లక్కీ ఛాన్స్!





రాజకీయాల్లో ఎప్పుడు ఎవరు? ఏమవుతారో తెలియడం చాలా కష్టం. ఢిల్లీ పీఠం అధిరోహించడం కంటే ముందు కేజ్రీవాల్ పై ప్రజలకు విపరీతమైన నమ్మకం ఉండేది. మొదట్లో మంచి పాలన సాగించిన కేజ్రీవాల్ రాను రాను విమర్శలను, ఆరోపణలను ఎదుర్కోవాల్సి వచ్చింది. ఆ తర్వాత లిక్కర్ స్కాంలో పీకల్లోతు ఇరుకొన్ని సీఎం పదవి పోగొట్టుకోవాల్సి వచ్చింది. జైలు జీవితం కూడా గడపాల్సి వచ్చింది. ఇప్పుడు మళ్లీ ఆయన రాజకీయల్లో చురుకుగా పాల్గొనే అవకాశం వచ్చిందంటూ వార్తలు వినిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో ఇండీ కూటమి నుంచి ఆయనను ఎగువ సభకు పంపించాలన్న చర్చలు కొనసాగుతున్నట్లు తెలుస్తోంది.రాజకీయ పరిస్థితుల దృష్ట్యా ఆప్ చీఫ్ అరవింద్ కేజ్రీవాల్ రాజ్యసభకు పోటీ చేసే అవకాశంపై మళ్లీ ఊహాగానాలు తలెత్తుతున్నాయి. పంజాబ్ నుంచి రాజ్యసభకు వెళ్లే అవకాశం ఉండచ్చుని, ఇప్పటికే లుథియానా వెస్ట్ ఉప ఎన్నికల్లో గెలిచిన అరోరా స్థానంలో ఆయనే వెళ్లనున్నారని ఆప్, ఇండీ కూటమి నుంచి లీకులు వస్తున్నాయి. రాజ్యసభ ఎన్నికకు అక్టోబర్ 13వ తేదీతో నామినేషన్ల గడువు ముగియనుండగా, అక్టోబర్ 24న ఓటింగ్ జరగనుంది. ఈ నేపథ్యంలో కేజ్రీవాల్ నిర్ణయం ఎలా ఉంటుందన్న ఆసక్తి పెరుగుతోంది.కేజ్రీవాల్ ను రాజ్యసభకు పంపిస్తే కేంద్రంలో ఎన్డీయే ప్రభుత్వాన్ని జాతీయ అంశాలపై బలంగా ఢీకొట్టగలరని రాజకీయ ప్రముఖుల నుంచి విశ్లేషణలు ఉన్నాయి. అంతేకాదు.. ముందున్న రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలపై కూడా ఆయన ప్రభావం ఉండే ఛాన్స్ ఉందని రాజకీయ వర్గాలు భావిస్తున్నాయి. ముఖ్యంగా పంజాబ్‌లో ఆప్ ఆధిపత్యం ఉండడం వల్ల కేజ్రీవాల్‌కు పార్లమెంట్ రాజ్యసభ ద్వారానే జాతీయ వేదికలో మళ్లీ చురుగ్గా నిలబడే అవకాశం లభించనుంది. అయితే, ఇవి కేవలం ఊహలేనా..? లేదంటే నిజం ఉందా..? అనేది చూడాలి. ఎందుకంటే ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో ఆప్ పార్టీకి గట్టి షాక్ తగిలింది. స్వయంగా కేజ్రీవాల్ సహా అగ్రనేతలు మనీశ్ సిసోడియా, సత్యేందర్ జైన్ ఓటమి పాలవ్వడం ఆ పార్టీని చాలా వరకు కుంగదీసింది. కేజ్రీవాల్ తన నియోజకవర్గంలో కేవలం మూడు వేల ఓట్ల తేడాతో బీజేపీ అభ్యర్థి పర్వేశ్ సాహిబ్ సింగ్ వర్మ చేతిలో ఓడిపోవడం ఆయన భవిష్యత్తు రాజకీయాలపై ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ఆప్ కు బలం పెరుగుతుందా..? ఈ నేపథ్యంలో కేజ్రీవాల్ రాజ్యసభ వైపు అడుగులు వేయడం ద్వారా తన రాజకీయ కేరీర్‌ను మళ్లీ బలోపేతం చేసుకోవచ్చని అనుకునే అవకాశం ఉంది. ఒకవేళ అలాంటి నిర్ణయం తీసుకుంటే, అది ఆయనకే కాకుండా ఆప్ పార్టీ భవిష్యత్తుకు కీలకంగా మారుతుందని ప్రముఖులు విశ్లేసిస్తున్నారు. అయితే దీనిపై కేజ్రీవాల్ మాత్రం ఇప్పిటీ మీడియా ముందు ఎలాంటి విషయాలు చెప్పలేదు.

# స్వదేశీ 4జీ నెట్వర్క్‌తో కనెక్టివిటీ విప్లవం

మొదటిపేజీ తరువాయి

ఏపీలోని 10 మారుమూల గ్రామాలు సహా దేశవ్యాప్తంగా 108 గ్రామాల్లో 4జీ సేవలను ప్రధాని మోదీ వర్చువల్ గా ప్రారంభించారు. నడిపించే నాయకుడు లేక దేశం ఇన్నాళ్లూ అవస్థలు పడిందని ముఖ్యమంత్రి చంద్రబాబు వ్యాఖ్యానించారు. దేశానికి సరైన నేతగా ప్రధాని మోదీ సరైన స్థానంలో ఉన్నారని అన్నారు. అందుకే స్వదేశీ 4జీ నెట్వర్క్ లాంటి విప్లవాత్మక మార్పులు దేశంలో చోటు చేసుకుంటున్నాయని సీఎం అన్నారు. 1995 నుంచి దేశం టెక్నాలజీ పరంగా, సమాచార సాంకేతిక అంశాల్లో ముందుకు వెళ్లాలని కలగన్నానని అది ఇప్పుడు సాకారం అవుతోందని సీఎం తెలిపారు. గతంలో టెలికామ్ రంగంలో ఇచ్చిన నివేదికతో ఇప్పుడు ఈ రంగంలో విప్లవాత్మక మార్పులు వచ్చాయ న్నారు. డీ రెగ్యులేషన్ లాంటి సంస్కరణలు ఈ మార్పు న కు కారణమని స్పష్టం చేశారు. ఒక బిలియన్ సబ్ స్క్రైబర్లు కలిగిన కమ్యూనికేషన్ నెట్వర్క్ తో బీఎస్ఎన్ఎల్ దేశంలోనే ఓ శక్తివంతమైన సంస్థ అని ముఖ్యమంత్రి అన్నారు. ప్రస్తుతం దేశవ్యాప్తంగా 1 లక్ష 4జీ సైట్లను ఏర్పాటు చేసి 4 పెటా బైట్ల డేటాను ప్రతీ రోజూ అందించటం అభినందనీయమని సీఎం అన్నారు. మొత్తం 26,707 మారుమూల గ్రామాలను 4జీ టెక్నాలజీతో అనుసంధానించటం దేశ ప్రగతికి మరో కీలకమైన ముందడుగు అవుతుందన్నారు. 4జీ స్టాక్ తయారు చేసుకున్న అతితక్కువ దేశాల్లో భారత్ ఒకటిగా మారటం చారిత్రాత్మకమని అని సీఎం వ్యాఖ్యానించారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించేలా బీఎస్ఎన్ఎల్‌కు ప్రధాని మోదీ అదనపు నిధులు కేటాయించి శక్తివంతంగా తయారుచేశారని ప్రశంసించారు.



భారత్ లో తయారైన కోవిడ్ వ్యాక్సిన్ వంద దేశాల్లోని వారినీ కాపాడిందని సీఎం వ్యాఖ్యా నించారు.

ఆ సమ యంలోనే తీసుకువచ్చిన యూపీఐ డిజిటల్ పేమెంట్స్ విధానం ఇప్పుడు ఫ్రాన్స్, సింగపూర్ లాంటి దేశాల్లోనూ వాడుతున్నారని తెలిపారు. భారత్ తయారు చేసిన చాలా ఉత్పత్తులు, సాంకేతికతను విదేశాలు వినియోగిస్తున్నాయని సీఎం అన్నారు. నాలెడ్జ్ ఎకానమీతోనే సంపదప్రస్తుతం ప్రపంచ అంతా నాలెడ్జ్ ఎకానమీ దశలో ఉందని.. దీనిని మనదేశ యువత అందిపుచ్చుకోవాలని అప్పుడే సంపద సృష్టి జరుగుతుందని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ఏపీలో మొబైల్ ఫోన్ ద్వారా 735 పౌరసేవలను వాట్సప్ ద్వారా అందిస్తున్నామని తెలిపారు. 4జీ లాంటి సేవల ద్వారానే ఇది సాధ్యమైందని సీఎం వివరించారు. మేక్ ఇన్ ఇండియాలో భాగంగా దేశంలో తయారైన సెల్ ఫోన్లు ప్రపంచ దేశాలు వాడుతున్నాయని అన్నారు.

రాష్ట్రంలోని 14.30 లక్షల పైచిలుకు డ్వాక్రా గ్రూపులకు చెందిన మహిళలు స్మార్ట్ ఫోన్లు వినియోగిస్తున్నారని వివరించారు. స్మార్ట్ ఫోన్ కారణంగా ఆర్ధిక పరిస్థితులు, జీవన ప్రమాణాలు పెరిగాయని స్పష్టం చేశారు. 2030 నాటికి 6జి కూడా అందుబాటులోకి వచ్చేస్తుందన్నారు. ఏఐ, క్వాంటం టెక్నాలజీలు ఇప్పుడు రియాలిటీలోకి వచ్చేశాయని.. 2026 జనవరి నాటికి అమరావతిలో క్వాంటం వ్యాలీ ఏర్పాటు ఏర్పాటు చేస్తామన్నారు. వివిధ రకరకాల యాప్స్ ద్వారా 90 శాతం విదేశీ కంపెనీలకు డబ్బు చెల్లిస్తున్నామని, ఈ పరిస్థితి మారాలని సీఎం పిలుపునిచ్చారు. పేటెంట్స్ కూడా గరిష్టంగా నమోదు కావాలని అన్నారు. 2047 నాటికి ప్రపంచంలోనే భారత్ అగ్రస్థానానికి చేరుకుంటుందని .. భారతీయులు, తెలుగువాళ్లు నెంబర్-1గా ఎదగాలని సీఎం ఆకాంక్షించారు. అలాగే బీఎస్ఎన్ఎల్ నుంచి మరిన్ని కొత్త ఆవిష్కరణలు రావాలని.. వినియోగదారులకు మరింత మెరుగ్గా ఆ సంస్థ సేవలు అందించాలని సీఎం అభిప్రాయం వ్యక్తం చేశారు.

మొదటిపేజీ తరువాయి

## రూ.60,000 కోట్ల విలువైన అభివృద్ధి ప్రాజెక్టులను ప్రారంభించిన మోదీ

తీవ్రవాద ప్రభావిత ప్రాంతాల్లోని 26,700కు పైగా గ్రామాలకు తొలిసారిగా హైస్పీడ్ ఇంటర్నెట్ సేవలు అందుబాటులోకి రానున్నాయి. దీంతో సుమారు 2.2 కోట్ల మంది పౌరులకు ప్రయోజనం చేకూరనుంది.

భారత టెక్ దిగ్గజాల భాగస్వామ్యం

ఈ స్వదేశీ 4జీ నెట్‌వర్క్ రూపకల్పనలో బీఎస్ఎన్ఎల్‌తో పాటు దేశీయ టెక్ దిగ్గజాలైన టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టీసీఎస్), సెంటర్ ఫర్ డెవలప్‌మెంట్ ఆఫ్ టెలిమాటిక్స్ (సీ-డాట్), తేజస్ నెట్‌వర్క్స్ లిమిటెడ్ కీలక పాత్ర పోషించాయి. ఈ ప్రాజెక్టులో భాగంగా టీసీఎస్ డేటా సెంటర్ల ఏర్పాటు, నెట్‌వర్క్ నిర్వహణ వంటి బాధ్యతలను నిర్వర్తించగా, సీ-డాట్ కోర్ అప్లికేషన్‌ను, తేజస్ నెట్‌వర్క్స్ బేస్ స్టేషన్లు, రేడియో పరికరాలను అందించాయి. లక్షకు పైగా సైట్లలో ఈ స్వదేశీ పరికరాలను విజయవంతంగా నెలకొల్పారు. ఈ నెట్‌వర్క్ పూర్తిగా క్లౌడ్ ఆధారితమైనది కావడంతో, భవిష్యత్తులో సులభంగా 5జీకి అప్‌గ్రేడ్ చేసేందుకు వీలుంటుందని అధికారులు తెలిపారు.ఈ విజయంతో, సొంతంగా 4జీ, ఆపై టెక్నాలజీలను అభివృద్ధి చేసిన డెన్మార్క్, స్వీడన్, దక్షిణ కొరియా, చైనా వంటి అతికొద్ది దేశాల సరసన భారత్ నిలిచింది. టెలికాం పరికరాల కోసం విదేశాలపై ఆధారపడటాన్ని తగ్గించి, జాతీయ భద్రతను బలోపేతం చేయడంలో ఇది కీలక ముందడుగు అని నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

గ్రామీణ భారత్‌కు డిజిటల్ వరం

ఈ సందర్భంగా బీఎస్ఎన్ఎల్ సీఎండీ రాబర్ట్ జె. రవి మాట్లాడుతూ, "ఇది జాతి గర్వించదగ్గ చారిత్రాత్మక విజయం. టీసీఎస్, తేజస్ నెట్‌వర్క్స్, సీ-డాట్ భాగస్వామ్యంతో నిర్మించిన మా స్వదేశీ 4జీ నెట్‌వర్క్, ఆత్మనిర్భర్ భారత్ నినాదానికి నిలువుటద్దం" అని అన్నారు. టీసీఎస్ సలహాదారు, తేజస్ నెట్‌వర్క్స్ ఛైర్మన్ ఎన్. గణపతి సుబ్రమణియం మాట్లాడుతూ, "సొంతంగా టెలికాం టెక్నాలజీని అభివృద్ధి చేసిన అతికొద్ది దేశాల సరసన భారత్‌ను నిలబెట్టడం మాకు గర్వకారణం. బీఎస్ఎన్ఎల్‌లో ఈ నెట్‌వర్క్‌ను విజయవంతంగా వ్యవస్థీకృతం చేయడం దేశంలోని ప్రతి మూలకు శక్తివంతమైన డేటా, వాయిస్ నెట్‌వర్క్‌ను తీసుకెళ్లడంలో చరిత్రాత్మకమైనది" అని వివరించారు.గ్రామీణ ప్రాంతాల్లో డిజిటల్ విద్య, స్మార్ట్ వ్యవసా య పద్ధతులు, 24 గంటల టెలిమెడిసిన్ వంటి సేవలు అందుబాటులోకి రావడా నికి ఈ నెట్‌వర్క్ దోహదపడుతుంది. ప్రధాని మోదీ కలలు కన్న 'డిజిటల్ ఇండియా' లక్ష్య సాధనలో ఈ స్వదేశీ 4జీ నెట్‌వర్క్ ఒక మైలురాయిగా నిలిచిపోతుందని విశ్లేషకులు పేర్కొంటున్నారు.

## కాఫీ గోలతో విలువైన ప్రశ్నలు రాకుండా చేశారు

శనివారం వైసీపీ కాఫీ, టీ కోసం చేసిన గొడవ వల్ల మండలిలో ప్రశ్నలే రాకుండా పోయాయని అన్నారు. ప్రభుత్వ భూములు సాగు చేస్తున్న ఎస్టీలకు పట్టాలు ఇచ్చే విలువైన ప్రశ్నను వైసీపీ తమ కాఫీ గోలతో సభ ముందుకు రాకుండా చేశారని ఫైర్ అయ్యారు.

వైసీపీ చంపిన చంద్రయ్య కొడుక్కి ఉద్యోగం ఇవ్వటాన్ని తప్పుపట్టడం దుర్మార్గమన్నారు. వివేకా కూతురు సునీతను వైసీపీ వదిలేసినట్లుగా.. ప్రాణాలు కోల్పోయిన తమ కార్యకర్తల బిడ్డల్ని వదిలేయలేమని మంత్రి స్పష్టం చేశారు. 'వైసీపీ హయాంలో నేను ఎమ్మెల్సీగా ఉన్నప్పుడు నా హ్యాండ్ బ్యాగ్ మొత్తం తీసి తనిఖీ చేశారు. ఓ మహిళా సభ్యురాలి హ్యాండ్ బ్యాగ్ తనిఖీ చేయటం ప్రోటోకాలా' అంటూ గుమ్మడి సంధ్యారాణి తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. కాగా... ఈరోజు కాఫీ విషయంలో మండలిలో రగడ చోటు చేసుకుంది. అసెంబ్లీకి ఒకలా... మండలిలో ఒకలా కాఫీలు, భోజనాలు ఇస్తున్నారంటూ వైసీపీ ఎమ్మెల్సీలు ఆందోళనకు దిగారు. అయితే దీనిపై మంత్రి పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ శాసనసభ, మండలిలో కాఫీ, భోజనాల విషయంలో తేడా ఏం లేదని స్పష్టం చేశారు. అయినప్పటికీ సభ్యులు ఏ మాత్రం వెనక్కి తగ్గకుండా ఆందోళన కొనసాగించారు. దీంతో సభలో గందరగోళ పరిస్థితి నెలకొనడంతో ఛైర్మన్ మోషేన్ రాజు సభను కాసేపు వాయిదా వేయాల్సి వచ్చింది.

## కృష్ణా, గోదావరికి పోటెత్తిన వరద...

ఈ ప్రవాహం 11 నుంచి 12 లక్షల క్యూసెక్కులకు పెరిగే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు.మరోవైపు కృష్ణానది కూడా పరవళ్లు తొక్కుతోంది. విజయవాడలోని ప్రకాశం బ్యారేజీ వద్ద 3.74 లక్షల క్యూసెక్కుల ఇన్ ఫ్లో, ఔట్ ఫ్లో నమోదవుతోంది. రాబోయే గంటల్లో ఇది 4.5 నుంచి 5 లక్షల క్యూసెక్కులకు చేరవచ్చని అంచనా వేస్తున్నారు. దీంతో కృష్ణా నది పరివాహక ప్రాంతాల్లోనూ అధికారులు అప్రమత్తత ప్రకటించారు.ఈ నేపథ్యంలో రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ (ఏపీఎస్‌డీఎంఏ) మేనేజింగ్ డైరెక్టర్ ప్రఖర్ జైన్ ప్రజలకు కీలక సూచనలు చేశారు. నదీ పరివాహక, లోతట్టు ప్రాంతాల ప్రజలు అత్యంత అప్రమత్తంగా ఉండాలని ఆయన హెచ్చరించారు. పొంగిపొర్లే వాగులు, కాలువలను దాటే ప్రయత్నం చేయవద్దని స్పష్టం చేశారు. ఏదైనా అత్యవసర సహాయం అవసరమైతే కంట్రోల్ రూమ్ నంబర్లు 112, 1070, 18004250101 ను సంప్రదించాలని తెలిపారు.

## ఏడు పర్యాటక ప్రదేశాలను తిరిగి తెరవడానికి జమ్మూకాశ్మీర్ గవర్నర్ ఆమోదం

తిరిగి ప్రారంభించిందేకు గవర్నర్ ఆదేశించినట్లు గవర్నర్ కార్యాలయం విడుదల చేసిన ప్రకటన పేర్కొంది.ప్రపంచ పర్యాటక దినోత్సవం రోజున నేను మీ అందరినీ జమ్మూకాశ్మీర్ సందర్శించమని ఆహ్వానిస్తున్నాను. అద్భుమైన ప్రకృతి దృశ్యాలు, గొప్ప సాంస్కృతిక వారసత్వం, సాటిలేని ఆతిథ్యంతో దీవించబడిన భారతదేశం యొక్క కిరీట రత్నం జమ్మూ అండ్ కాశ్మీర్ ఈ ఏడాది పొడవునా ఉత్కంఠభరితమైన అందం, ఆధ్మాతిక అనుభవాన్ని అందిస్తుంది అని గవర్నర్ పిలుపునిచ్చారు.

## కాఫీ కిక్కు అంత ఇంతా కాదు! బొత్స ను ఏమీ అనకండి!

మొదటిపేజీ తరువాయి

కాఫీ అడిగింది సీనియర్ వైసీపీ నేత, శాసన మండలి ప్రతిపక్ష నేత బొత్స సత్యనారాయణ! పాపం ఆయన బాధ ఏమిటంటే, పక్కనున్న ఎమ్మెల్యేల క్యాంటీన్ అంటే శాసనసభ క్యాంటీన్ లో కాఫీ ఘుమఘుమలాడుతూ పొగలు కక్కుతూ యమ టేస్టీ గా ఉందట! అదే శాసన మండలి క్యాంటీన్ లో లభిస్తున్న కాఫీ పూర్తిగా రుచి పచ లేదట! పైగా చల్లగా ఉంటుందట! ఇదీ బొత్స గారి కాఫీ వేదన! చట్టసభలకు పంపించింది ఆఫ్ట్రాల్ కాఫీ కోసమా అని ఎవరూ అనకండి! అలా అన్నారంటే మీకు కాఫీ మహిమ రుచి తెలియదని అర్ధం! ప్రజా సమస్యలు పక్కనపెట్టి కాఫీ అడుక్కోవడం ఏమిటని అసలు అనకండి! కాఫీ రుచి వేరు! కాఫీ తాగితే వచ్చే కిక్కు వేరు! కాఫీ కాఫీయే! బొత్సను ఏమీ అనకండి పాపం!

## అమరావతికి అంతర్జాతీయ లా వర్సిటీ

మొదటిపేజీ తరువాయి

రాష్ట్రంలో న్యాయ విద్య, పరిశోధనలను ప్రోత్సహించే లక్ష్యంతో 'ఇండియా ఇంటర్నేషనల్ యూనివర్సిటీ ఆఫ్ లీగల్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్ ఆఫ్ ద బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ట్రస్ట్' ఏర్పాటుకు సంబంధించిన బిల్లును మంత్రి లోకేశ్ సభ ముందుంచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "గవర్నర్ ప్రత్యేక చొరవతో ఈ ప్రతిష్ఠాత్మక సంస్థను రాష్ట్రానికి సాధించుకోగలిగాం" అని తెలిపారు. అమరావతిలో ఈ విశ్వవిద్యాలయం కోసం కూటమి ప్రభుత్వం 55 ఎకరాల స్థలాన్ని కేటాయించిందని, ఇందులో ఏపీ విద్యార్థులకు 25 శాతం సీట్లు రిజర్వ్ చేయనున్నట్లు ప్రకటించారు. వర్సిటీతో పాటు ఆర్బిట్రేషన్, మీడియేషన్ సెంటర్లను కూడా ఏర్పాటు చేయనున్నట్లు వివరించారు. ఇదే సమయంలో, కర్నూలులో హైకోర్టు బెంచ్ ఏర్పాటు హామీని నిలబెట్టుకుంటామని, ఆ ప్రక్రియ ఇప్పటికే ప్రారంభమైందని లోకేశ్ స్పష్టం చేశారు.ప్రైవేటు, విదేశీ వర్సిటీలకు మార్గం సులభం

గత ప్రభుత్వం ప్రైవేటు విశ్వవిద్యాలయాల చట్టంలో చేసిన కొన్ని సవరణలు అడ్డంకిగా మారాయని మంత్రి లోకేశ్ పేర్కొన్నారు. టాప్-100 గ్లోబల్ యూనివర్సిటీలతో జాయింట్ సర్టిఫికేషన్ డిగ్రీ ఉండాలనే నిబంధన యూజీసీ మార్గదర్శకాలకు విరుద్ధంగా ఉందని, దీనివల్ల కొత్త వర్సిటీల ఏర్పాటు కష్టతరంగా మారిందని అన్నారు. ఈ అడ్డంకిని తొలగించి, రాష్ట్రంలో ఉన్నత విద్యను ప్రోత్సహించేందుకు, ప్రభుత్వ, ప్రైవేటు రంగాల్లో విశ్వవిద్యాలయాల ఏర్పాటును సులభతరం చేసేందుకే ఈ సవరణ బిల్లును తీసుకొచ్చినట్లు ఆయన వివరించారు.

## హైకోర్టు ఇచ్చిన సుమోటో ఆదేశాలను స్వాగతిస్తున్నా : వైఎస్.జగన్

ప్రజాభూమిప్రతినిధి,తాడేపల్లి:-

సవీంద్ర కేసును సీబీఐకి అప్పగించటంపై వైసిపి అధ్యక్షుడు వైఎస్.జగన్ హర్షం వ్యక్తం చేశారు. హైకోర్టు ఇచ్చిన సుమోటో ఆదేశాలను తాను స్వాగతిస్తున్నానంటూ శనివారం ట్వీట్ చేశారు. సత్యమేవ జయతే హ్యాష్ ట్యాగ్‌తో ఎక్స్‌లో ఆయన పోస్టు చేశారు. హైకోర్టు నిర్ణయం రాష్ట్రంలో నెలకొన్న ఆందోళనకరమైన పరిస్థితికి నిదర్శనమన్న వైఎస్ జగన్.. చంద్రబాబు ప్రభుత్వంలో పోలీసులు హైకోర్టు ఆదేశాలను కూడా పట్టించుకోవటం లేదన్నారు. ప్రశ్నించే గొంతులను అణిచివేస్తున్నారని ఆరోపించారు. వాక్ స్వాతంత్య్రాన్ని అడ్డుకుంటున్నారని మండిపడ్డారు. అక్రమ కేసులు, అక్రమ అరెస్టులు చేస్తున్నారని ధ్వజమెత్తారు. సెక్షన్ 111ని దుర్వినియోగం చేయటం నిత్యకఅత్యంగా మారిందన్నారు. సరైన విచారణ, ప్రజల హక్కుల పరిరక్షణ అవసరాన్ని కోర్టు ఆదేశాలు తేటతెల్లం చేశాయని వైఎస్ జగన్ ట్వీట్ చేశారు.

## నేను వీకెండ్ పొలిటీషియన్‌ను కాదు.. విజయ్‌కు ఉదయనిధి స్టాలిన్ కౌంటర్

చెన్నై:తమిళనాట అసెంబ్లీ ఎన్నికలకు సమయం దగ్గరపడుతున్న కొద్దీ రాజకీయ వాతావరణం వేడెక్కుతోంది. అధికార, విపక్షాల మధ్య మాటల తూటాలు పేలుతున్నాయి. తాజాగా, నటుడు, తమిళగ వెట్రి కళగం (టీవీకే) పార్టీ అధినేత విజయ్‌ను లక్ష్యంగా చేసుకుని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఉదయనిధి స్టాలిన్ చేసిన వ్యాఖ్యలు తీవ్ర చర్చనీయాంశమయ్యాయి. తాను కొందరిలా 'వారాంతపు రాజకీయ నాయకుడిని' కాదంటూ ఆయన పరోక్షంగా విమర్శలు గుప్పించారు.ఓ కార్యక్రమంలో పాల్గొన్న ఉదయనిధి స్టాలిన్ మాట్లాడుతూ, తాను వారంలో చాలా రోజులు అధికారిక పర్యటనలతో ప్రజల మధ్యనే ఉంటానని తెలిపారు. "కొందరిలా కేవలం శనివారాల్లో మాత్రమే బయటకు వచ్చే నేతను నేను కాదు. ఆదివారాల్లో కూడా పర్యటనలు చేస్తుంటాను. నాకు ఈ రోజు ఏ వారం అన్నది కూడా గుర్తుండదు" అని ఆయన వ్యాఖ్యానించారు. ప్రస్తుతం విజయ్ ప్రతి శనివారం రాష్ట్రవ్యాప్తంగా తన పార్టీ తరఫున విస్తృతంగా ప్రచార కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఉదయనిధి చేసిన ఈ వ్యాఖ్యలు నేరుగా విజయ్‌ను ఉద్దేశించినవేనని రాజకీయ వర్గాల్లో జోరుగా ప్రచారం జరుగుతోంది.2026లో జరగనున్న తమిళనాడు అసెంబ్లీ ఎన్నికలే లక్ష్యంగా విజయ్ రాజకీయాల్లోకి ప్రవేశించిన సంగతి తెలిసిందే. గతేడాది ఆయన 'తమిళగ వెట్రి కళగం' పేరుతో సొంత పార్టీని స్థాపించి, ముఖ్యమంత్రి అభ్యర్థిగా బరిలోకి దిగనున్నట్లు ప్రకటించారు. ఎన్నికలు సమీపిస్తుండటంతో ప్రచారాన్ని ముమ్మరం చేసిన విజయ్, వారాంతాల్లో ప్రజల్లోకి వెళుతున్నారు. ఈ క్రమంలోనే ఆయన ప్రచార శైలిని విమర్శిస్తూ ఉదయనిధి చేసిన వ్యాఖ్యలు తమిళ రాజకీయాల్లో కలకలం రేపుతున్నాయి.

## నూతన గృహప్రవేశానికి హాజరైన జనసేన నియోజకవర్గ ఇన్చార్జి



ప్రజాభూమి మార్కాపురం

మార్కాపురం పట్టణం నందు ఐనాబత్తిన వారి నూతన గృహప్రవేశానికి హాజరైన జనసేన పార్టీ మార్కాపురం నియోజకవర్గ ఇంచార్జ్ ఇమ్మడి కాశీనాథ్. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు విజయరావు నరసింహారావు, పిన్నెబోయిన శ్రీనివాసులు, బెల్లంకొండ గోపి, ఆకుల వెంకట్, శివ సింగ్, పిచ్చయ్య, శివ కృష్ణ మరియు తదితరులు పాల్గొన్నారు.

## దసరా సందర్భంగా స్పెషల్ డ్రైవ్ నిర్వహించిన పోలీసులు



ప్రజాభూమి మార్కాపురం

మార్కాపురం లో అర్ధరాత్రి పోలీసులు ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు దసరా పండుగ నేపథ్యంలో పలు అసంఘిక కార్యక్రమాలు,ముత్తు పదార్థాల సరఫరాపై నియంత్రణపై రాత్రి ప్రత్యేక పెట్రోలింగ్ లో భాగంగా పట్టణం లోని బస్టాండ్, లాడ్జీలు, వాహనలు తనిఖీ లు చేసి సీఐ సుబ్బారావు అనుమానిత వ్యక్తులను విచారించారు.ఈ ప్రత్యేక డ్రైవ్ లో పట్టణ ఎస్సై సైదుబాబు మరియు రూరల్ ఎస్సై అంకమ్మరావు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

## పేద కుటుంబానికి తన సొంత ఖర్చులతో నిఖా (పెండ్లి)


### బిజెపి రాష్ట్ర మహిళా మోర్చా స్టేట్ వైస్ ప్రెసిడెంట్ షేక్ షబానా



ప్రజాభూమి మార్కాపురం

మార్కాపురం పేద ముస్లిం కుటుంబానికి చెందిన.పేద ఇంటి బిడ్డ పై మమకారంతో సొంత బిడ్డగా భావించి తన వంతు ఆర్థిక సహకారంతొ బిజెపి మైనార్టీ మోర్చా స్టేట్ వైస్ ప్రెసిడెంట్ షేక్ షబానా నిఖా చేశారు.మనిషి ఆర్థికంగా ఎదగడం ఒక ఎత్తు అయితే పేదలను ఆర్థికంగా ఆదుకోవడం మరో ఎత్తు. ఈ నేపథ్యంలో ప్రకాశం జిల్లాకె మార్కాపురం పట్టణంలోని నిరుపేద మైనార్టీ కుటుంబంలో బిడ్డ వివాహం చేయుటకు ఆర్థిక స్తోమత లేక పలువురుని ఆశ్రయించగా ఎవరు ముందుకు రాకపోవడంతో విషయం తెలుసుకున్న బిజెపి మైనార్టీ మోర్చా స్టేట్ వైస్ ప్రెసిడెంట్ షేక్ షబానా స్పందించారు. మీకు నేనున్నాను అంటూ భరోసా కల్పించి ఆర్థిక సహాయాన్ని అందించారు. ఆ నిరుపేద కుటుంబంలోని ఆ బిడ్డకు తన సొంత ఖర్చుతో నిఖా చేశారు. ఓ తల్లిగా మహిళగా దాతృత్వంతో ముందుకు రావడంతో పలువురు ఆమెదాతృత్వానికిప్రశంసిస్తున్నారు. పట్టణంలోని జగదీశ్వరి థియేటర్ సమీపంలో గల ప్రైవేట్ ఫంక్షన్ హాల్ నందు నిఖా చేశారు. ఈ సందర్భంగా షబానా మాట్లాడుతూ తండ్రి పక్షవాతంతో తల్లి కూలికి వెళ్తూ ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న ఆ కుటుంబానికి అండగా నేను నా వంతు ఆర్థిక సహాయంతో నిఖా చేయడం జరిగిందని అన్నారు. పేపర్లలో టీవీలలో ఫేమస్ అవ్వాలనే కోరికతో కాకుండా నన్ను చూసి ఇంకొంతమంది మరి కొంతమందికి సహాయం చేస్తారని సంకల్పంతో నేను మీడియాతో మాట్లాడడం జరిగిందని అన్నారు.అనంతరం తల్లిదండ్రులు కృతజ్ఞతగా షేక్ షబానాను సత్కరించారు.


## భారీ వర్షాల సమయంలో ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలి - జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా



ప్రజాభూమి ప్రతినిధి,అనకాపల్లి

వాతావరణ శాఖ హెచ్చరికల మేరకు రానున్న రోజుల్లో జిల్లాలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని అనకాపల్లి జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా విజ్ఞప్తి చేశారు.జిల్లా ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకుని, ఎస్పీ కొన్ని సూచనలు చేశారు.తీవ్ర వర్షాల సమయంలో అత్యవసర పరిస్థితి తప్ప బయటకు వెళ్లకూడదు.నీటితో నిండిన రహదారులు, వంతెనలు లేదా కాలువల మీదుగా ప్రయాణించకూడదు.విద్యుత్ తీగలు, ట్రాన్స్‌ఫార్మర్లు లేదా కరెంటు స్తంభాలు తాకరాదు.పాత చెట్లు, బిల్డింగ్ గోడలు లేదా లైట్ పోల్స్ దగ్గర నిలుచోకూడదు ఎ అవి కూలే ప్రమాదం ఉంటుంది.తక్కువ ప్రదేశాల్లో నివసించే ప్రజలు నీటి ముంపు వస్తే సురక్షిత ప్రదేశాలకు వెళ్లాలి.ప్రభుత్వ అధికారులు, పోలీసు మరియు విపత్తు నిర్వహణ సిబ్బంది సూచనలు తప్పనిసరిగా పాటించాలి. అత్యవసర పరిస్థితుల్లో సమీప పోలీస్ స్టేషన్ లేదా 100/112 నంబర్‌కి కాల్ చేయాలి.జిల్లా పోలీసు బృందాలు ఇప్పటికే క్షేత్రస్థాయిలో మోహరించాయి. రహదారి భద్రత, రక్షణ చర్యలు, ప్రమాదాల నివారణ కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేపట్టినట్లు ఎస్పీ తెలిపారు.ప్రజలు జాగ్రత్తగా ఉండి, పోలీసు శాఖతో సహకరించాలని ఎస్పీ తుహిన్ సిన్హా విజ్ఞప్తి చేశారు.

## శ్రీ లలితా త్రిపుర సుందరీ దేవిగాఅమ్మవారు



ప్రజాభూమి, బుట్టాయగూడెం

స్థానిక త్రిశక్తిపీఠంలో దేవి శరన్నవరాత్రి మహోత్సవాల సందర్భంగా అమ్మవారు శ్రీ లలితాత్రిపుర సుందరీ దేవిగా భక్తులచే పూజలు అందుకున్నారు. దసరా మహోత్సవాలు ఆరవ రోజు శనివారం అమ్మవారు శ్రీ లలితా త్రిపుర సుందరీ దేవి అలంకారంలో భక్తులకు దర్శనం ఇచ్చారు. ఆలయ అర్చకుడు ఉమామహేశ్వరరావు అమ్మవారికి విశేష అలంకరణ, ప్రాతఃకాల అర్చన జరిపారు. బుట్టాయగూడెం కు చెందిన ధనరాజ్, దివ్య దంపతులు అమ్మవారికి నూతన వస్త్ర బహుకరణ, పుష్పాలంకరణ, ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహిళా భక్తులు ఉదయం, సాయంత్రం కుంకుమ పూజలు జరిపి, శ్రీ మహాలక్ష్మి అష్టకం, లలితా సహస్రనామ పారాయణం చేశారు. ఆలయానికి వచ్చిన భక్తులకు ఆలయ అభివృద్ధి కమిటీ తీర్థ ప్రసాద వితరణ జరిపించారు.

## ఇన్‌ల్యాండ్ స్పీడ్ పోస్ట్ (డాక్యుమెంట్) టారిఫ్‌లో మార్పు, కొత్త ఫీచర్లను ప్రకటించిన పోస్టల్ శాఖ

ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ:



దేశవ్యాప్తంగా లేఖలు పార్శిళ్లను వేగవంతంగా,విశ్వసనీయమైన పద్ధతిలో డెలివరీ చేసేందుకు డిపార్ట్‌మెంట్ ఆఫ్ పోస్ట్స్ 1986 ఆగస్టు 1న స్పీడ్ పోస్ట్‌ను ప్రవేశపెట్టింది.ఇండియా పోస్ట్ ఆధునీకరణ ప్రయత్నాలలో భాగంగా ప్రారంభించబడిన ఈ సేవ,సమయానికి అనుగుణంగా, సమర్థవంతంగా మరియు సురక్షితంగా మెయిల్ డెలివరీని అందించేందుకు రూపొందించబడింది. సంవత్సరాలుగా,స్పీడ్ పోస్ట్ దేశంలోని అత్యంత ప్రజాదరణ పొందిన, విశ్వసనీయమైన మెయిల్ సేవల్లో ఒకటిగా ఎదిగి, ప్రైవేట్ కొరియర్ కంపెనీలకు గట్టి పోటీనిస్తోంది.ప్రారంభం నుండి, మారుతున్న వినియోగదారుల అవసరాలకు అనుగుణంగా స్పీడ్ పోస్ట్ నిరంతరం అభివృద్ధి చెందుతూ వస్తోంది.దేశంలో అత్యంత విశ్వసనీయ డెలివరీ సేవగా తన స్థానాన్ని మరింత బలోపేతం చేయడానికి,భద్రతను, విశ్వసనీయతను మరియు వినియోగదారు సౌలభ్యాన్ని పెంచే లక్ష్యంతో కింది కొత్త ఫీచర్‌లతో ఇప్పుడు దీనిని అప్‌గ్రేడ్ చేయబడింది. ఓటీపీ–ఆధారిత సురక్షిత డెలివరీఆన్‌లైన్ చెల్లింపు (పేమెంట్) సదుపాయం ఎస్ఎంఎస్– ఆధారిత డెలివరీ నోటిఫికేషన్‌లు అందుబాటులో ఆన్‌లైన్ బుకింగ్ సేవలు రియల్– టైమ్ డెలివరీ అప్‌డేట్‌లు వినియోగదారుల కోసం రిజిస్ట్రేషన్ సదుపాయం ఇన్‌ల్యాండ్ స్పీడ్ పోస్ట్ టారిఫ్‌ను చివరిసారిగా అక్టోబర్ 2012లో సవరించారు.కొనసాగుతున్న అభివృద్ధిని కొనసాగించడానికి, పెరుగుతున్న నిర్వహణ ఖర్చులను భరించడానికి మరియు కొత్త ఆవిష్కరణలలో పెట్టుబడి పెట్టడానికి, స్పీడ్ పోస్ట్ (డాక్యుమెంట్స్) టారిఫ్‌ను ఇప్పుడు హేతుబద్ధంగా సవరించారు. సవరించిన టారిఫ్ అక్టోబర్ 1, 2025 నుండి అమలులోకి వస్తుంది.దీనికి సంబంధించిన నోటిఫికేషన్‌ను 25.09.2025 నాటి గెజిట్ నోటిఫికేషన్ నెం. 4256 ద్వారా జారీ చేశారు.నవీకరించబడిన టారిఫ్ నిర్మాణం ఈ విధంగా ఉంది: Weight/Distance Local upto 200 Kms.201 to 500 Kms.501 to 1000 Kms.1001 to 2000 Kms.Above 2000 Kms.Up to 50 grams19,47,47,47,47,47,51 grams to 250 grams 24,59,63,68,72,77,251 grams to 500 grams28,70,75,82,86,93, జీఎస్టీ అదనం రిజిస్ట్రేషన్ అనేది డాక్యుమెంట్లు మరియు పార్శిళ్లు రెండింటికీ వాల్యూ–యాడెడ్ సర్వీస్గా కూడా స్పీడ్ పోస్ట్ కింద అందుబాటులో ఉంది.దీని ద్వారా వినియోగదారులు ప్రత్యేకించి చిరునామాదారుకి మాత్రమే అందే సురక్షిత డెలివరీని పొందవచ్చు.ఇది విశ్వాసాన్ని, వేగాన్ని కలిపి అందించే విధంగా రూపొందించబడింది. రిజిస్ట్రేషన్ అనే ఈ అదనపు విలువ కలిగిన సేవకు ఒక్కో స్పీడ్ పోస్ట్ ఐటమ్‌పై(డాక్యుమెంట్/ పార్శిల్) నామమాత్రంగా 5/- ం వర్తించే జీఎస్టీ ను రుసుముగా వసూలు చేయబడుతుంది.ఈ రిజిస్ట్రేషన్ సేవ ద్వారా ఆర్టికల్ ను కేవలం చిరునామాదారుకి లేదా అతనిచే అధికారికంగా అనుమతించబడిన వ్యక్తికి మాత్రమే డెలివరీ చేయబడుతుంది. అదేవిధంగా,వన్–టైమ్ పాస్‌వర్డ్ ( ఓ టి పి )డెలివరీ అనే వాల్యూ–యాడెడ్ సర్వీస్‌కు కూడా ఒక్కో స్పీడ్ పోస్ట్ ఐటమ్‌పై (డాక్యుమెంట్/పార్శిల్) ?5/- ం వర్తించే జీఎస్టీ చార్జిగా వర్తిస్తుంది.ఈ ఫీచర్ కింద, డెలివరీ సిబ్బందితో పంచుకున్న ఓటీపీని విజయవంతంగా ధృవీకరించిన తర్వాత మాత్రమే ఆర్టికల్ ను చిరునామాదారుకి అందజేయబడుతుంది.విద్యార్థులకు స్పీడ్ పోస్ట్ సేవలు మరింత అందుబాటులో ఉండేలా చేయడానికి స్పీడ్ పోస్ట్ టారిఫ్‌పై 10% తగ్గింపును ప్రవేశపెట్టారు.దీంతో పాటు కొత్తగా బల్క్ సేవలను వినియోగించే కస్టమర్లకు 5% ప్రత్యేక తగ్గింపును కూడా ప్రవేశపెట్టారు.ఈ నూతన కార్యాచరణాలన్నీ మరింత సురక్షిత, పారదర్శకత మరియు సాంకేతికతతో కూడిన సేవా ప్రదాతగా ఎదగాలనే ఇండియా పోస్ట్ యొక్క నిరంతర ప్రయాణంలో భాగం.స్థిరమైన ఆవిష్కరణలను, విశ్వాసాన్ని పెంచే ఫీచర్లను ప్రవేశపెట్టడం ద్వారా, స్పీడ్ పోస్ట్ వినియోగదారుల మారుతున్న అవసరాలకు అనుగుణంగా మారుతూ, దేశంలో అత్యంత విశ్వసనీయమైన మరియు సరసమైన డెలివరీ భాగస్వామిగా తన స్థానాన్ని సుస్థిరం చేసుకుంటోంది.

## జంగారెడ్డిగూడెం టొబాకో బోర్డు - 1 కేంద్రాన్ని సందర్శించిన ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్

ప్రజా భూమి ఏలూరు జిల్లా ప్రత్యేక ప్రతినిధి



పొగాకు రైతుల ఇబ్బందులను తాను, ముఖ్యమంత్రి చంద్రబాబు కలిసి కేంద్రం దృష్టికి తీసుకు వెళ్ళి గట్టిగా ప్రయత్నించడంవల్ల అదనపు పొగాకు కొనుగోళ్లకు కేంద్రం అనుమతించిందన్నారు ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్. శనివారం జంగారెడ్డిగూడెం లోని పొగాకు కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ కొనుగోళ్ల తీరుని పరిశీలించారు. అనంతరం రైతులను, మీడియాను ఉద్దేశించి మాట్లాడారు.

స్వల్ప పెనాల్టీతో అదనపు పొగాకు కొనుగోళ్లకు కేంద్ర ప్రభుత్వం అనుమతించడంవల్ల ఏలూరు జిల్లాలో వర్జీనియా పొగాకు రైతులకు దాదాపు 74 కోట్ల లబ్ది చేకూరిందన్నారు. దీనికి తోడు ఎన్నడూ లేని స్థాయిలో పొగాకు వేలంలో కేజీకి రూ. 430 ధర పలకడంతో రైతుల ముఖంలో ఆనందం కనపడుతోందని, దీని కోసమే తాను కష్టపడుతున్నానన్నారు. పొగాకు రైతుల కోరిక మేరకు జంగారెడ్డిగూడెం పొగాకు వేలం కేంద్రంలో మరొక ఎం ఎల్ ఎస్ ప్లాట్ ఫామ్ మంజూరుకు చర్యలు తీసుకుంటానని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ హామీ ఇచ్చారు. జీలుగుమిల్లి ప్రాంతంలో రానున్న నేవీ డిపో వల్ల ఈ చుట్టుపక్కల ప్రాంతాలన్నీ అభివృద్ధి చెందుతాయని, అటువంటి పెద్ద ప్రాజెక్టుకు అందరూ సహకరించాలని ఎంపీ కోరారు. ప్రజలకు నష్టం కలిగే ఎటువంటి పని తాను చేయబోనని, జిల్లా అభివృద్దే ధ్యేయంగా ముందుకు వెళుతున్నట్లు ఎంపీ స్పష్టం చేశారు.

పొగాకు రైతు సంఘాల ప్రతినిధులు మాట్లాడుతూ..

రైతులు ఆదనంగా పండించిన పొగాకును కొనుగోలు చేసేందుకు పొగాకు బోర్డు రక రకాల నిబంధనలు చెప్పడంతో అగమ్యగోచరంగా మారిన పరిస్థితిని ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ దృష్టికి తీసుకువచ్చామని, దీనిపై వెంటనే స్పందించిన ఎంపీ, సమస్యను సీఎం చంద్రబాబుగారి దృష్టికి, కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి, కేంద్ర వాణిజ్య మంత్రిని పలుమార్లు కలిసి రైతుల తరపున విజ్ఞప్తులు చేశారన్నారు. ఎంపీ గారి కృషితో కేంద్రం స్పందించి స్వల్ప పెనాల్టీతో పొగాకు కొనుగోళ్లకు అనుమతిస్తూ ఉత్తర్వులు జారీచేసిందని, ఇందుకు ఎంపీ గారికి ఎంతో రుణపడి ఉంటామన్నారు.

స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ సందర్శన..

జంగారెడ్డిగూడెం పొగాకు కొనుగోలు కేంద్రం వద్ద ఉన్న స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ శిక్షణా కేంద్రాన్ని సందర్శించి, సర్వేయర్ శిక్షణ పొందుతున్న నిరుద్యోగ యువతతో మాట్లాడి, శిక్షణా వివరాలను అడిగి తెలుసుకున్నారు ఎంపీ పుట్టా మహేష్ కుమార్. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. నైపుణ్య శిక్షణ పొందిన యువత ప్రభుత్వ ఉద్యోగాలతో పాటు ప్రైవేటు రంగంలో కూడా మంచి ఉద్యోగావకాశాలు పొందాలని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ ఆకాంక్షించారు.

## మెయిన్ సరీక్షల కోసం ఉచిత నసతి సౌకర్యంతో కూడిన శిక్షణ కార్యక్రమం

ప్రజాభూమి ప్రతినిధి,అనకాపల్లి



మెయిన్ సరీక్షల కోసం ఉచిత నసతి సౌకర్యంతో కూడిన శిక్షణ కార్యక్రమం కొరకు అభ్యర్థుల నుండి దరఖాస్తులు కోరుతున్నట్లు ఇంచార్జి జిల్లా కోఆర్డినేటర్ ఎన్. రామకృష్ణ తెలిపారు.ఆంధ్రప్రదేశ్ సాంఘిక సంక్షేమ శాఖ పరిధిలోని డా.బి.ఆర్.అంబేద్కర్ స్టడీ సర్కిల్ ఆధ్వర్యంలో ఐ బి పి ఎస్ లో క్లర్క్ ప్రొబేషనరీ ఆఫీసర్కు , ఆర్ ఆర్ బి లో ఆఫీసర్ స్కేల్ II & III, ఆఫీస్ అసిస్టెంట్ ఉద్యోగాలకు , ఎస్ ఎస్ సి లో సి జి ఎల్ టియర్–11 వంటి పోటీ పరీక్షల టైర్ – లేదా మెయిన్ సరీక్షల కోసం ఉచిత నసతి సౌకర్యంతో కూడిన శిక్షణ కార్యక్రమం నిర్వహించబడుచున్నదని అయన తెలిపారు.

దరఖాస్తు చేసుకొనుటకు అర్హతలు

అభ్యర్థులు తప్పనిసరిగా గ్రాడ్యుయేట్ డిగ్రీ కలిగి ఉండాలని, సంబంధిత పరీక్షల టైర్–/ప్రిలిమినరీ పరీక్ష రాసి ఉండాలని(ఫలితాల కోసం ఎదురుచూస్తున్నవారు కూడా అర్హులు), కుటుంబ వార్షికాదాయం ?6,00,000/– లోపు ఉండాలి (%ాజ/ు% అభ్యర్థులకు).ఉచిత వసతి సౌకర్యంతో కూడిన రెసిడెన్షియల్ శిక్షణ 60 రోజులు పాటు తిరుపతి మరియు విశాఖపట్నం స్టడీ సర్కిల్స్ నందు ప్రతి కేంద్రం లో 80 మంది చొప్పున మ్యాథమెటికల్ ఎబిలిటీస్, రీజనింగ్ (వర్బల్ %ఱ% నాన్ వర్బల్), ఇంగ్లీష్ %ఱ% కమ్యూనికేషన్, డెస్క్రిప్టివ్ ఇంగ్లీష్ (%×దీూా ూా% మెయిన్స్ మాత్రమే), జనరల్ అవేర్నెస్, కంప్యూటర్ ప్రొఫిషెన్సీ స్టాటిస్టిక్స్ %ఱ% ఎకానమిక్స్ డాటా ఇంటర్ప్రిటేషన్ సబ్జెక్టులలో కోచింగ్ అందించటం జరుగుతుందన్నారు.దరఖాస్తులు ఆన్లైన్ లో సెప్టెంబర్ 24వ తేది నుండి అక్టోబర్ 10వ తేది వరకు స్వీకరించడం జరుగుతుందని, స్క్రీనింగ్ టెస్ట్ అక్టోబర్ 12 తేదిన నిర్వహించి, శిక్షణ అక్టోబర్ 22వ తేది నుండి ప్రారంభించడం జరుగుతుందన్నారు. అభ్యర్థులు తమ కుల, ఆదాయం, విద్యార్హత సర్టిఫికెట్లు, ఫోటో, టియర్–1 పరీక్ష వివరాలతో కూడిన దరఖాస్తులను https://apstdc.apcfss.in నందు తప్పనిసరిగా అప్లోడ్ చేయాలన్నారు. సందేహాల నివృత్తికి డా.బి.ఆర్.అంబేద్కర్ స్టడీ సర్కిల్, జిల్లా కోఆర్డినేటర్, APSWREIS అనకాపల్లి కార్యాలయాన్ని లేదా మొబైల్ 9440280275 / 7995562114 లకు సంప్రదించవచ్చునని తెలిపారు.

## గిరిజన గ్రామాల అభివృద్ధికి ఆదికర్మయోగి అభియాన్ గొప్పవరం

ప్రజాభూమి, బుట్టాయగూడెం.



గిరిజన గ్రామాల అభివృద్ధికి ఆది కర్మయోగి అభియాన్ గొప్ప వరమని జిల్లా కలెక్టర్ కె. వెట్రి సెల్వి అన్నారు. బుట్టాయిగూడెం మండలం రాజానగరం ఆదిసేవా కేంద్రంలో శనివారం ఆది కర్మయోగి అభియాన్ గిరిజన గ్రామస్తులను భాగస్వామ్యం చేస్తూ " విలేజీ విజన్ మ్యాప్, విలేజ్ యాక్షన్ ప్లాన్ పై" ఐటిడిఏ పివో, ఆర్డీవో, జిల్లా, మండల వివిధ శాఖల అధికారులతో మండలాలు వారీగా జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి సమీక్షించారు. సమావేశంలో గ్రామాల్లో జనాభాకు అనుగుణంగా గ్రామాలకు కావలసిన అభివృద్ధి, విద్య, వైద్యం, గృహా నిర్మాణాలు, ఇంటి స్థలాలు, వివిధ రకాలు సామాజిక పింఛన్లు, స్వచ్ఛమైన రక్షిత మంచినీటిని రెండుపూటలూ పుష్కలంగా అందించేలా ఇంటింటికి కుళాయి ట్యాప్లు, వ్యక్తిగత మరుగు దొడ్లు, డ్రైన్లు, రహదారులు, వ్యవసాయం, హార్టికల్చర్, సెరీకల్చర్, ఆక్వా, పరిశ్రమలు, ఆడపిల్లలను అల్లరిపెట్టే అకతాయలు జాబితా, గ్రామానికి ఏమి కావాలి, ప్రజలు ఏమి కోరుకుంటున్నారు తదితర పూర్తి స్థాయి నివేదికలు, తదితరుల అంశాలుపై జిల్లా కలెక్టరు సుదీర్ఘంగా సమీక్షించారు. అనంతరం ఆదిసేవా కేంద్ర ఆవరణలో జిల్లా కలెక్టరు మొక్కను నాటారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించిన ఆది కర్మ యోగి పథకం జిల్లాలో తొమ్మిది గిరిజన మండలాలలో బుట్టాయగూడెం 19, ఏలేరుపాడు 9, పోలవరం 5, జీలుగుమిల్లి 5,కుక్కునూరు 2, టి.నరసాపురం 1, చాట్రాయి 1, నూజివీడు 2, చింతలపూడి 2 మొత్తం 46 గ్రామాలు ఉన్నాయని తెలిపారు. పూర్తిస్థాయిలో రూపొందించిన గ్రామవిజన్ ప్రణాళికలను సంబంధిత గ్రామంలో అక్టోబరు 02వ తేదీన ప్రత్యేక గ్రామ సభలు నిర్వహించి, ప్రజలతో చర్చించి తుది ప్రణాళిక తయారు చేయాలన్నారు. అనంతరం ప్రజల ఆమోదంతో సంబంధిత నివేదికలను కేంద్ర గిరిజన వ్యవహారాల మంత్రిత్వ శాఖకు పంపాలన్నారు. అధికారులు సమర్పించిన గ్రామ విజన్ ప్రణాళికకు అనుగుణంగా కేంద్ర ప్రభుత్వం ఆయా గ్రామాలలో మౌలిక సదుపాయాలు, అభివృద్ధి కార్యక్రమాలను రానున్న రోజులలో చేపడుతుందని తెలిపారు.కావున గ్రామ విజన్ ప్రణాళిక రూపొందించడంపై అధికారులు బాధ్యతగా వ్యవహరించాలన్నారు. గ్రామ విజన్ ప్రణాళికను సంబంధిత శాఖల అధికారులు క్షేత్రస్థాయిలో పూర్తి స్థాయిలో పరిస్థితులను పూర్తిగా పరిశీలించి, ప్రజలతో చర్చించి రూపొందించాలని, ప్రణాళిక రూపొందించడంలో సంబంధిత శాఖల అధికారులు ఏదైనా పొరపాటు చేస్తే అందుకు వారే బాధ్యులు ఆవుతారని జిల్లా కలెక్టరు హెచ్చరించారు. ఈ సమావేశంలో ఐటిడిఏ పివో కె.రాములు నాయక్, ఆర్డీవో యం.వి.రమణ, ట్రైబల్ వెల్ఫేర్ డిడి యన్.శ్రీవిద్య, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా.పి.జె. అమృతం, జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ విశ్వ మోహన్ రెడ్డి, ఐసిడియస్ పిడి పి.శారద, జిల్లా పంచాయతీ రాజ్ యస్ఇ జెడ్.రమేష్ , డివిజనల్ పంచాయతీ అధికారి ఏ.వి. సుబ్బరాయన్, గిరిజన కార్పొరేషన్ డైరెక్టరు యం.కన్నపరాజు, మండల వివిధ శాఖల అధికారులు, జెడ్పీటీసీ సభ్యులు యం.రామతులసి, గ్రామ సర్పంచి కె.దుర్గమ్మ, సచివాలయ, ఐటిడిఏ ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు.

## లలితాశ్రీపీఠంనందు లలితా పరమేశ్వరి అమ్మవారిగా పూజలు


ప్రజాభూమి, కామవరపుకోట




లలితా పరమేశ్వరి అమ్మవారికి ప్రాతఃకాలమున శ్రీచక్రరాజమునకు గోక్షీరాభిషేకం కుంకుమార్చన పూజలు జరిగాయి. అనంతరం బ్యాంకు మేనేజర్ రాఘవేంద్ర దంపతులు ఊరేగింపు గా వేంచేసి అమ్మవారికి మంగళ ద్రవ్యాలను(సారె),వెండి పాత్రను సమర్పించారు. సుదర్శనం దుర్గబాబు లలితాదేవి విశిష్టత గురించి తెలియజేసారు.తదుపరి లోకకళ్యాణార్థం లలితాశ్రీపీఠందర్బార్ నందు వందలాది భక్తుల అమ్మ నామస్మరణ నడుమ మద్దిపోటి. నాగేశ్వర్రావ దంపతులు, పుల్లేశ్వర్రావు దంపతుల లలితాపరమేశ్వరులకళ్యాణం నిర్వహిం చారు. అనంతరం తొమ్మిది మంది సుహాసినులకు నవదుర్గలగా పూజ చేసారు.తదుపరి యజమానులకు,భక్తులకు మహదాశీర్వచనం చేసి తీర్థప్రసాద వితరణ, అన్నప్రసాదవితరణ చేసారు.సాయంత్రం లలితా పరమేశ్వరులు నందివాహనంపై వేంచేసి ఊరేగింపుగా వెళ్లి భక్తులను అనుగ్రహించారు.

## ప్రతిభ జూనియర్ కాలేజీలో విద్యార్థులకు గుడ్ టచ్, బాడ్ టచ్, సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమం.

ప్రజా భూమి ఏలూరు జిల్లా ప్రతినిధి



ఏలూరు జిల్లా ఎస్పీ కె ప్రతాప్ శివ కిషోర్ ఐపీఎస్ యొక్క ఆదేశాలపై జంగారెడ్డి గూడెం డీఎస్పీ యు రవిచంద్ర చింతల పూడి ఇన్స్పెక్టర్ క్రాంతి కుమార్ ధర్మాజీ గూడెం ఎస్ఐ వెంకన్న యొక్క సిబ్బంది తో కలిసి లింగపాలెం మండలం దర్మజీ గూడెం గ్రామములో ఉన్న ప్రతిభా జూనియర్ కాలేజీ లో విద్యార్థిని విద్యార్థులకు గుడ్ టచ్ %–% బ్యాడ్ టచ్, సైబర్ నేరాలు , స్వీయ రక్షణపై అవగాహన కల్పిస్తున్న చింతలపూడి ఇన్స్పెక్టర్ పోలీసులు విద్యార్థుల భవిష్యత్తు కోసం చైతన్యంతో ముందుకు సాగుతున్న గుడ్ పోలీసింగ్ కార్యక్రమము నిర్వహించారు.ఏలూరు జిల్లా ఎస్పీ కె ప్రతాప్ శివ కిషోర్ ఐపీఎస్., ఆదేశాల మేరకు, జిల్లా వ్యాప్తంగా వివిధ పోలీస్ స్టేషన్ పరిధుల్లో పాఠశాలలు మరియు కళాశాలల విద్యార్థులకు గుడ్ టచ్ – బ్యాడ్ టచ్, లైంగిక వేధింపులు, సైబర్ నేరాలు, శక్తి యాప్ మరియు డయల్ 112 సేవలపై ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి.ఈ కార్యక్రమాల్లో ముఖ్యంగా విద్యార్థినులకు:మంచి మరియు చెడు టచ్ మధ్య తేడా, స్వీయ రక్షణ పద్ధతులు, ఈవ్ టీజింగ్, ప్రేమ పేరుతో మోసాలు, మహిళలపై జరిగే నేరాలపై చట్టాల వివరణ, సోషల్ మీడియా వాడకంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పోలీసులు విద్యార్థులకు బంగారు భవిష్యత్తు కోసం క్రమ శిక్షణ, బాధ్యతాయుతమైన చదువు ఎంతో ముఖ్యమని తెలియ చేశారు. అత్యవసర సమయంలో డయల్ 112 ద్వారా సత్వర సహాయం పొందవచ్చని వివరించారు.పోలీసుల శక్తి దళం సభ్యులు ప్రతి రోజూ స్కూల్ కాలేజీ ప్రాంగణంలో ఎటువంటి ఆకతాయి వేధింపులకు విద్యార్థినులు గురి కాకుండా గస్తీని ఏర్పాటు చేసినట్లు గా విద్యార్థిని విద్యార్థులకు జంగారెడ్డి గూడెం డీఎస్పీ వివరించారు.



## జడ్పీ చైర్మన్ ను మర్యాదపూర్వకంగా కలిసిన కలిసిన డి ఎస్ ఓ విలియమ్స్

ప్రజాభూమి ఏలూరు ప్రతినిధి



ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా పరిషత్ చైర్పర్సన్ ఘంటా పద్మ శ్రీ ప్రసాద్ ని వారి క్యాంపు కార్యాలయంలో జిల్లా పౌరసరాఫరాధికారి విలియమ్స్ ఏలూరు వారు నూతనంగా పదవీ బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా మర్యాదపూర్వకంగా కలిసి, పూల మొక్కను అందజేస్తూ శుభాకాంక్షలు తెలియజేశారు. జిల్లాలో సివిల్ సప్లైస్ శాఖ ద్వారా చేపట్టబడుతున్న పథకాల అమలు, నాణ్యమైన బియ్యం సరఫరా, పౌరులకు సమయానుసారం సరుకుల అందుబాటు వంటి అంశాలపై చైర్పర్సన్ వారు సమగ్రంగా చర్చించారు. ముఖ్యంగా ప్రజలకు కలిగే ఇబ్బందులు లేకుండా పథకాల అమలు జరగాలని, ఎటువంటి లోపాలు లేకుండా నాణ్యతతో కూడిన సరఫరా కొనసాగాలని సూచించారు. అలాగే రానున్న నెలల్లో పండుగల దృష్ట్యా జిల్లాలో రేషన్ సరుకుల సమయపూర్వక పంపిణీకి అవసరమైన ఏర్పాట్లు ముందుగానే చేయాలని, ప్రతి గ్రామంలోని బియ్యం నాణ్యతపై నిరంతర పరిశీలన జరగాలని చైర్పర్సన్ సూచించారు. ఈ సందర్భంగా విలియమ్స్ శాఖ తరపున అన్ని విధాల సహకారం అందించి, జిల్లాలో సివిల్ సప్లైస్ సేవలను మరింత బలోపేతం చేయడానికి కృషి చేస్తామని తెలిపారు.

## పోలవరం నియోజవర్గం అభివృద్ధికి నిధులు కేటాయించాలని ఎమ్మెల్సీ నాగబాబుకి వినతి

ప్రజాభూమి, జీలుగుమిల్లి



ఏజెన్సీ ప్రాంతంలో అభివృద్ధికి నోచుకోవటం లేదని, గిరిజనుల అభివృద్ధి కోసం పోలవరం నియోజక వర్గం నిధులు కేటాయించా లంటూ పోలవరం శాసన సభ్యులు బాలరాజు, జిల్లా జనసేన అధికార ప్రతినిధి గద్దమడుగుల రవి కుమార్ నాగబాబుకి వింత పత్రం అందజేశారు. ఈరోజు అసెంబ్లీ సమావేశాల్లో భాగంగా పోలవరం నియోజకవర్గ అభివృద్ధి కొరకు జనసేన ఎమ్మెల్సీ నాగబాబు ని కలిసి నియోజకవర్గం ఏడు మండలాల అభివృద్ధి కొరకై నివేదిక ఇవ్వటం జరిగినది శాసనసభ్యులు బాలరాజు పోలవరం నియోజకవర్గ అధికార ప్రతినిధి గద్ద మనుగు రవికుమార్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఏజెన్సీ ప్రాంతంలో మౌలిక వసతులు కల్పించాలని వినతి

ప్రజాభూమి, జీలుగుమిల్లి



రాష్ట్ర అసెంబ్లీ సమావేశం ముగిసిన అనంతరం పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌ను మర్యాదపూర్వకంగా కలిసి ఏజెన్సీ ప్రాంతపు విషయాలను ఆయన దృష్టికి తీసుకుని వెళ్లారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బాలరాజు పోలవరం నియోజకవర్గంలో విద్యా రంగం అభివృద్ధి గురించి మంత్రి గారితో చర్చించారు. ఏజెన్సీ ప్రాంతంలోని గిరిజన విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలు, పాఠశాల భవనాల మరమ్మత్తులు, హాస్టల్‌లలో మౌలిక వసతుల కల్పన, ఉపాధ్యాయుల ఖాళీల భర్తీపై ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. ముఖ్యంగా గిరిజన ప్రాంతాల్లో విద్యా శాతం పెంచేందుకు, డిజిటల్ ఎడ్యుకేషన్, స్మార్ట్ క్లాస్ రూమ్‌లు, ఉన్నత విద్యకు ప్రోత్సాహకాలు అందించేలా ప్రత్యేక పథకాలు అమలు చేయాలని ఎమ్మెల్యే విజ్ఞప్తి చేశారు. మంత్రి నారా లోకేష్ ఎమ్మెల్యే అభ్యర్థనలను శ్రద్ధగా విని, విద్యా రంగ అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, పోలవరం నియోజకవర్గానికి కూడా తగిన నిధులు, సౌకర్యాలు కేటాయించడానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే చిర్రి బాలరాజు మంత్రి స్పందనపై సంతృప్తి వ్యక్తం చేస్తూ, నియోజకవర్గ ప్రజల అభివృద్ధి కోసం ఎల్లప్పుడూ కృషి చేస్తానని తెలిపారు. ఆయన వెంట జనసేన జిల్లా కార్యదర్శి గద్దమనగు రవికుమార్ ఉన్నారు.

## శ్రీశ్రీశ్రీ లలితా త్రిపుర సుందరి దేవి అవతారంలో పూజలు అందుకుంటున్న అమ్మవారు

ప్రజా భూమి, జీలుగుమిల్లి



దేవీ నవరాత్రుల్లో పాములు వారి గూడెం రామాలయం వద్ద ఏర్పాటుచేసిన నవరాత్రులలో నేడు శ్రీశ్రీశ్రీ లలిత త్రిపుర సుందరీ దేవి అవతారంలో ఎంద్రపాటి శ్రీను పద్మావతి దంపతులు, లావణ్య నిర్వహించారు. శుక్రవారం రాత్రి అమ్మవారికి తీన్మార్ డబ్బులతో, గణాచార్ల ఆధ్వర్యంలో అమ్మవారికి సాంబ్రాణి పొగలు అందించారు. ప్రత్యేక అలంకరణ చేశారు. ఉదయం సాయంత్రం మహిళా భక్తుల ఆధ్వర్యంలో దేవి స్తోత్రాలు, లలితా సహస్రనామం పటిస్తున్నారు. పూజలు నిర్వహింపజేసి భజన కాలక్షేపం చేస్తున్నారు. అనంతరం తీర్థ ప్రసాదాలు భక్తులకు అందజేస్తున్నారు.

## ఆరవ రోజు లలిత త్రిపుర సుందరి దేవిగా భక్తులకు దర్శనమిచ్చిన శ్రీ అంబికా దేవి అమ్మవారు..

### భక్తిశ్రద్ధలతో అమ్మవారికి పూజలు నిర్వహించిన రెడ్డి అప్పలనాయుడు దంపతులు..

ప్రజాభూమి ఏలూరు ప్రతినిధి



ఏలూరులో దసరా శరన్నవరాత్రుల మహోత్సవములు ఘనంగా అంగరంగ వైభవంగా అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహిస్తున్నారు. సత్రంపాడులో కొలువై ఉన్న శ్రీ అంబికా దేవి ఆలయంలో రోజుకు రూపంలో అమ్మవారు భక్తులకు దర్శనం ఇస్తున్నారు. 6 వ రోజు శనివారం శ్రీ లలితా త్రిపుర సుందరి దేవి రూపంలో అమ్మవారు భక్తులకు దర్శనం ఇచ్చారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమానికి ఏపీఎస్ఆర్టీసీ విజయవాడ జోనల్ చైర్మన్, ఏలూరు నియోజకవర్గ జనసేన ఇన్చార్జి రెడ్డి అప్పలనాయుడు, రెడ్డి అనురాధ దంపతులు ముఖ్య అతిథిగా హాజరై అమ్మవారిని దర్శించుకున్నారు. తొలుత వీరికి ఆలయ ప్రధాన ద్వారం వద్ద వేద పండితులు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. ఆలయ ప్రధాన అర్చకులు వారణాసి రాఘవేంద్ర శర్మ అమ్మవారికి ప్రత్యేక పూజలు,అర్చనలు, నిర్వహించి భక్తులకు దర్శనం కల్పించారు. భక్తులు భక్తి శ్రద్ధలతో అమ్మవారికి పొంగలి నైవేద్యం సమర్పించి తమ తమ మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయ పూజారి తీర్థప్రసాదాలను భక్తులకు అందజేయగా, ఆలయ ధర్మకర్త అంబికా రాజా కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. మరోవైపు పెద్ద సంఖ్యలో భక్తులు వస్తుండటంతో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అంబికా దేవి ఆలయ ఉత్సవ కమిటీ అన్ని ఏర్పాట్లు చేసింది. శరన్నవరాత్రుల మహోత్సవం జరుగుతున్న శుభ సందర్భంగా ఏలూరు నగరం అంతా భక్తి పరవశాన్ని నింపింది. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, భారీ సంఖ్యలో భక్తులు, భవానీలు పాల్గొన్నారు.

## ఆరో రోజు నాయకులు కులస్తులు మోకాళ్ళపై రిలే నిరాహార దీక్షలు

ప్రజాభూమి, కామవరపుకోట



నాయకులకు కులస్తుల పిల్లలకు ఎస్టీ సర్టిఫికెట్ మంజూరు చేయాలంటూ గత ఆరు రోజుల నుండి రిలే నిరాహార దీక్షలు చేస్తూ నేడు మోకాళ్లపై నిరసన చేపట్టారు. కామరకోట మండలం, కొండగూడెం గ్రామం నాయక్స్ కులస్తులు చేస్తున్న రిలే నిరాహార దీక్షలో భాగంగా ఆరవ రోజు మోకాళ్లపై నిలబడి నాయక క్యాస్ట్ కు ఎస్టి సర్టిఫికెట్స్ ఇవ్వాలని నినాదాలు చేస్తూ ఉన్నారు. ఈరోజుకి కూడా అధికారుల నుంచి ఎటువంటి స్పందన రాలేదు. మా పిల్లలకు చదువులు నాశనం అయిపోతున్నాయి. ఇలాగే కొనసాగితే ఆమరణ నిరాహార దీక్షలు కూడా కూర్చోవడానికి మా కొమరం భీం నాయక కులస్తుల సంఘం వెనుకాడదని వారన్నారు. చింతలపూడి ఎమ్మెల్యే శాసనసభలో మా నాయక క్యాస్ట్ కి అధికారులును న్యాయం చేయాలని కోరినా గాని ఇంకా ఎవరూ కూడా స్పందించలేదు అని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇదేతరహాలో ఆరు సంవత్సరాల నుండి మా పిల్లలు యొక్క చదువులని అధికారులు సర్వనాశనం చేస్తున్నారు. వారి భవిష్యత్తు అంధకారం చేస్తున్నారు. వెంటనే దీని పైన నిర్ణయం తీసుకోవాల్సిందిగా డిమాండ్ చేస్తున్నారు. పిల్లలు, తల్లులు కుటుంబాలలు నిరాహార దీక్షలో పాల్గొన్నారు.

## క్యాన్సర్ బాధితురాలికి అండగా చింతమనేని

ప్రజా భూమి దెందులూరు ప్రతినిధి:



క్యాన్సర్ బాధితురాలి వైద్యానికి దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ అండగా నిలిచారు. వైద్యం కోసం ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి మంజూరైన రూ. 8,00,000/- ఎల్ ఓ సి కాపీని బాధితురాలి కుటుంబసభ్యులకు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ అందించారు. దెందులూరు నియోజకవర్గ పరిధిలో ఇప్పటికే దాదాపు మూడు కోట్ల రూపాయల పైగా సీఎం సహాయనిధి చెక్కులను నియోజకవర్గ పరిధిలో అనారోగ్యంతో బాధపడుతున్న పలువురు బాధితులకు అందించి వారికి అండగా నిలిచామని ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ తెలిపారు. దుగ్గిరాలలోని క్యాంపు కార్యాలయంలో శనివారం నియోజకవర్గ పరిధిలోని పలువురు కూటమి నాయకులు, అధికారులు, ప్రజలు దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ ని మర్యాదపూర్వకంగా కలిసి పలు ఆహ్వాన పత్రికలు, పుష్పగుచ్చాలు అందించారు. ఈ సందర్భంగా పెదవేగి మండలం దొండపాడు గ్రామానికి చెందిన కోరాడ ఆదిలక్ష్మి దుర్గ అనే మహిళ క్యాన్సర్ తో బాధపడుతూ ఉండగా ఆమెకు మెరుగైన వైద్య చికిత్స అందించేందుకు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ కృషి చేసారు. బాధితురాలికి ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి మంజూరైన ఎనిమిది లక్షల రూపాయల ఎల్ఓసి కాపీ ప్రతులను ఆమె కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్‌కి కృతజ్ఞతలు తెలిపారు.


## నిండా ముంచిన గోదావరి వరద : భారీగా నష్టపోయిన మిర్చి రైతులు

ప్రజాభూమి, వేలేరుపాడు





ఊహించకుండా సెప్టెంబర్ నెలలో వచ్చిన గోదావరి వరద పరివాహక ప్రాంతాల రైతాంగాన్ని నిండా ముంచింది. ఈ విధంగా మిర్చి పంటను సాగుచేసిన రైతాంగానికి భారీ నష్టం వాటిల్లింది. గతంలో మూడుసార్లు గోదావరి వరదరావడం తగ్గటంతో, ఇక రాదులే అనే ఉద్దేశంతో, పరివాహక ప్రాంతాల రైతాంగం తమ తమ భూముల్లో మిర్చి పంటను నాటు వేశారు. ఈ విధంగా ప్రతి రైతు ఎకరానికి లక్ష రూపాయలు వరకు పెట్టుబడిగా వెచ్చించటం జరిగింది. అంతా బాగుంది మంచిగా నాటుకున్నాయి, అన్న సంతృప్తిలో ఉన్న రైతాంగానికి ఆకస్మికంగా వచ్చిన గోదావరి వరద భారీ నష్టాన్ని చేకూర్చింది. ఈ విధంగా రేపాకగొమ్ము, రుద్రం కోట, తాటుకూరు గొమ్ము, తిర్లాపురం, నార్లవరం, చిగురుమామిడి తదితర ప్రాంతాల రైతాంగానికి గోదావరి వరద భారీ నష్టాన్ని మిగిల్చింది. గత రెండు నెలలుగా ఎంతో వ్యయంతో నార్లు పెంచుకొని తమ భూములను నాటుకు అనుకూలంగా దుక్కులు చేసుకుని, భూమిలో బలమైన ఎరువులు వేయటం, అచ్చులు తోరటం, నాటువేయటం వంటి పనులకు దరిదాపు లక్ష రూపాయలకు పైగానే ఎకరానికి ఖర్చుపెట్టిన రైతులకు ఈ వరద నిరాశను మిగిల్చింది. మరల ఇదే భూములో అదే పంట వేయాలంటే నారు కొనేందుకు ఎంతగానో వేయప్రయాసాలకు గురి కావలసిన దుస్థితి నెలకొంది. అయినప్పటికీ నమ్మకమైన నారు లభించే అవకాశాలు అంతంత మాత్రమే గా అన్నది జగమెరిగిన సత్యం.



**పరిహారాలు ఇచ్చినప్పుడే బయటకు తరలిస్తే ఈ నష్టం వాటిల్లేది కాదు!**

పాలక ప్రభుత్వాలు 41 కాంటూరు పరిధిలో నిర్వాసితులకు ఇవ్వాల్సిన పరిహారాలు గత జనవరిలోనే దరిదాపు 80% అందించింది. అదే సమయంలో తమను పునరావాస ప్రాంతాలకు తరలించినట్లయితే ఈ విధంగా నష్టపోయే వారము కాదని వాపోవటం నిర్వాసిత ప్రాంత రైతాంగం ఎంత అయింది. ప్రభుత్వం తమకు అందించిన ఆర్ అండ్ ఆర్ పరిహారం మొత్తం ఈ పంటలకే కేటాయించడం జరిగిందని అవన్నీ ప్రకృతి వైపరీత్యాలతో నష్టపోవడం జరుగుతుందని దీనవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం పోలవరం నిర్వాసితుల విషయంలో సరైన నిర్ణయం తీసుకొని, తమకు ప్రభుత్వ పరంగా అందాల్సిన మిగిలిన నష్టపరిహారాలను అందించడంతోపాటు ,పునరావాస ప్రాంతాల్లో గృహ నిర్మాణాలు త్వరితగతిని చేపట్టి తరలించాల్సిందిగా వేడుకుంటున్నారు.

## ఆంజనేయ స్వామి సన్నిధిలో రాష్ట్ర హైకోర్టు జడ్జి మల్లికార్జున రావు



ప్రజా భూమి పెదపాడు ప్రతినిధి

ఏలూరు జిల్లా పెదపాడు మండలం అప్పనవీడు గ్రామంలో వేంచేసుకున్న శ్రీ అభయాంజనేయ స్వామి వారిని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హైకోర్ట్ జడ్జ్ మల్లికార్జునరావు కుటుంబ సమేతంగా శనివారం దర్శించుకున్నారు. వీరికి ఆలయ అర్చక స్వాములు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి , శ్రీ స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం స్వామివారి ప్రసాదం అందజేశారు. ఈ సందర్భంగా హైకోర్టు జడ్జ్ మల్లికార్జునరావు మాట్లాడుతూ స్వామివారిని దసరా శరన్నవరాత్రుల సందర్భంగా దర్శించుకోవడం చాలా ఆనందంగా ఉందని వెల్లడించారు.

## మరణించిన వ్యక్తి కుటుంబానికి అండగా నిలిచిన యువకులు



ప్రజాభూమి టీ నర్సాపురం

టీ నర్సాపురం మండలం బచ్చులేటి గూడెం గ్రామంలో కట్ట లక్ష్మయ్య మరణించిన విషయం తెలుసుకొని ఆ కుటుంబానికి నిత్యవసర సరుకులు అందించిన బచ్చులేటి గూడెం యువకులు ఆపదలో ఉన్న వారికి మా వంతుగా చిన్న సహాయం చేయటంలో ఆనందంగా ఉందన్నారు గ్రామ పెద్ద కట్ట నక్షత్రం మాట్లాడుతూ యువకులు మంచి మార్గంలో నడిచి ఆపదలో ఉన్న వారికి సాయం చేయడం వలన రానున్న కాలంలో వారిని చూసి మరి కొందరు మంచి నడవడకలకు దారి చూపించిన వారు అవుతారని యువకులను అభినందించారు ఈ కార్యక్రమంలో నారం రామచంద్ర రావు,నారం రాంబాబు,కుర్సం రామచంద్ర రావు,ఎడమ చిన్న వెంకటేశ్వరరావు కట్టం చలమయ్య,నారం శ్రీను,ఎడమ నాగేశ్వరరావు,పాయం వెంకటేశ్వరరావు,పాల్గొన్నారు.

## తిరుమల డైరీ సామాజిక సేవలు ఆదర్శనీయం



దెందులూరు ప్రజా భూమి ప్రతినిధి:

సీతంపేట తిరుమల డైరీ సామాజిక సేవలు ఆదర్శనీయమని ప్రజాప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థలు, ఉపాధ్యాయులు అభినందించారు. తిరుమల డైరీ సీతంపేట పంచాయతీ శివారు ప్రాంతాల ప్రజలు సంపూర్ణ ఆరోగ్య పరిరక్షణ అవగాహన కోసం సీతంపేట గ్రామంలో ఫ్లెక్సీలు పట్టుకొని ప్రధాన వీధుల్లో ర్యాలీ నిర్వహించారు .స్వచ్ఛభారత్ అమలు పై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో తిరుమల డైరీ ప్లాంట్ మేనేజర్ రసూల్, హెచ్ ఆర్ మేనేజర్ మల్లికార్జున్ క్వాలిటీ మేనేజర్ పోల్ నాయుడు సిబ్బంది ఉన్నారు.

## రాష్ట్ర గిరిజన కమిటీలో పోలవరం ఎమ్మెల్యేకి స్థానం

ప్రజా భూమి, జీలుగుమిల్లి




గిరిజన సంక్షేమ కమిటీ సభ్యులుగా పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు నియ మితులయ్యారు. ఎమ్మెల్యే గిరిజనుల అభి వృద్ధి, సంక్షేమం పట్ల ఎప్పటికప్పుడు కృషి చేస్తూ వస్తున్నారు. ఈ నియా మకం ద్వారా గిరిజనుల సమస్యలు, అభివృద్ధి కార్యక్ర మాలకు మరింత ప్రాధాన్యం కలుగుతుందని భావిస్తున్నారు. గిరిజన విద్య, వైద్యం, ఉపాధి అవకాశాలు, మౌలిక సదుపాయాల అభివృద్ధి కోసం తాను కృషి చేస్తానని ఎమ్మెల్యే చిర్రి బాలరాజు తెలిపారు.

## పోటెత్తుతున్న గోదావరి

### భద్రాచలం వద్ద ఒకటో ప్రమాద హెచ్చరిక జారీ

ప్రజా భూమి ఏలూరు జిల్లా ప్రతినిధి

గోదావరి పోటెత్తుతోంది. ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న భారీ వర్షాలకు వాగులు, ఉపనదులు పొంగి గోదావరిలో కలవడంతో ఉధృతంగా వరద నీరు ప్రవహిస్తోంది. భద్రాచలం వద్ద శనివారం సాయంత్రం 6 గంటలకు వరద నీటిమట్టం 44.30 అడుగులుగా నమోదయింది. నదిలో 9.88,792 క్యూసెక్కుల నీరు ప్రవహిస్తుండడంతో మొదటి ప్రమాద హెచ్చరిక జారీ చేశారు. ఉదయం నుండి 46.60 అడుగుల వద్ద సుమారు ఐదు గంటల పాటు నిలకడగా ఉన్నవరద ఆ తర్వాత క్రమేణా తగ్గుతూ 44.30 అడుగులకు చేరింది. ఎగువన శబరి, ఇంద్రావతి తదితర ఉపనదులు వరద నీటితో ఉరకలేస్తున్నాయి. దీంతో గోదావరి నీటిమట్టం మరింతగా పెరిగే అవకాశాలున్నట్లు అధికారులు ఆందోళనచెందుతున్నారు. భద్రాచలం నుండి వరద నీరు వేలేరుపాడు, కుక్కునూరు మీదుగా పోలవరం ప్రాజక్టుకు చేరుకుంటోంది. ప్రస్తుతం సాయంత్రం 6గంటలకు పోలవరం ప్రాజక్టులోకి స్పిల్‌వే ఎగువన 32.730 మీటర్లు వరద నీరు చేరుతుండగా, దిగువన 24.100 మీటర్లు నీటిమట్టం నమోదైంది. ఎగువ కాఫర్ డ్యాం వద్ద 33.450 మీటర్లు దిగువ కాఫర్ డ్యాం వద్ద 23.660 మీటర్లుగా నీటిమట్టం నమోదైంది. దీంతో స్పిల్‌వే గేట్ల నుండి 10,13,149 క్యూసెక్కులు దిగువకు విడుదల చేస్తున్నారు.



## కామ్రేడ్ సుధాకర ప్రసాద్ 24 వ వర్ధంతి కార్యక్రమం

### కాంస్య విగ్రహం, ఆయన జీవిత చరిత్ర పుస్తకం ఆవిష్కరణ

ప్రజాభూమి ఏలూరు

రాష్ట్రం లో ఉద్యోగుల హక్కుల కోసం పోరాడిన కీర్తి శేషులు కామ్రేడ్ తోట. సుధాకర ప్రసాద్ చిరస్మరణీయుడని ఏ పి జె ఏ సి అమరావతి రాష్ట్ర ఛైర్మెన్ బొప్పరాజు వెంకటేశ్వర్లు అన్నారు,ఏలూరులో రెవిన్యూ భవన్ లో శనివారం ఏ పి ఎన్ జి ఓ అధ్యక్షుడు కె రమేష్ కుమార్ అధ్యక్షతన కామ్రేడ్ తోట సుధాకర ప్రసాద్ 24 వ వర్ధంతి సభ జరిగింది. ఈ సందర్భంగా ఏ పి జె ఏ అమరావతి ఏ పి రెవిన్యూ సర్వీసెస్ అసోసియేషన్ సంయుక్త ఆధ్వర్యంలో సుధాకర్ ప్రసాద్ కాంస్య విగ్రహాన్ని బొప్పరాజు వెంకటేశ్వర్లు ఆవిష్కరించారు,ఈ సందర్భ%శీ%గా కామ్రేడ్ సుధాకర ప్రసాద్ సతీమణి కామాక్షమ్మ ప్రసాద్ రచించిన సుధాకర్ ప్రసాద్ జీవిత చరిత్ర పుస్తకాన్ని ఆవిష్కరించారు,అనంతరం జరిగిన మీడియా సమావేశం లో బొప్పరాజు మాట్లాడుతూ కామ్రేడ్ ప్రసాద్ అప్పటి ప్రభుత్వాలను ఒప్పించి ఉద్యోగుల సమస్యల పై ఎన్నో



పోరాటాలు చేసి సాధించారని కొనియాడారు. ఈ కార్యక్రమం లో సుధాకర్ ప్రసాద్ సతీమణి కామాక్షి ప్రసాద్ మాట్లాడుతూ ఉద్యోగుల హక్కుల సాధనకు సుధాకర ప్రసాద్ అప్పటి ప్రభుత్వ పెద్దలతో చర్చలు జరిపారన్నారు. ఏ పి ఎన్ జి ఓ జిల్లా అధ్యక్షులు చోడగిరి శ్రీనివాస్ మాట్లాడుతూ సుధాకర ప్రసాద్ ఉద్యోగ సంఘాల హక్కుల కోసం పోరాటం చేసిన గొప్ప నాయకుడని కొనియాడారు. అనంతరం ఆయన జీవిత చరిత్ర పుస్తకం ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమం లో ఏ పి జె ఏ సి అమరావతి నాయకులు పలువురు ఉద్యోగులు పాల్గొన్నారు.

## ధన సత్తమ్మకు భక్తి శ్రద్దలతో బోనాలు సమర్పించినగ్రామ మహిళలు



ప్రజాభూమి ప్రతినిధి.జగ్గంపేట

జగ్గంపేట శెట్టి బలిజిపేట శివారు పంట పొలాల్లో వెలసి ఉన్న శ్రీ ధన సత్తమ్మ అమ్మవారికి వందలాది మంది మహిళలు బోనాలు సమర్పించారు. ముందుగా శెట్టిబలిజిపేటలోని రామకోవిల వద్ద వేంచేసి ఉన్న దేవి మండపం వద్ద మహిళలు పూజలు నిర్వహించి అక్కడ నుండి బోనాలు నెత్తిన పెట్టుకుని అమ్మవారి పూనకాలతో నాట్యాలు చేసుకుంటూ ధన సత్తమ్మ అమ్మవారి ఆలయం వద్దకు చేరుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయం వద్ద భక్తులకు త్రాగునీరు అందించేందుకు జగ్గంపేట కు చెందిన కీర్తిశేషులు కిల్లి రవికుమార్ జ్ఞాపకార్థం వారి కుమారుడు కిల్లి భవాని శంకర్ భాగ్యలక్ష్మీ దంపతులచే ఏర్పాటుచేసిన మంచినీటి ట్యాంకును రాష్ట్ర టిడిపి కార్యదర్శి ఎస్వీఎస్ అప్పలరాజు, నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు దేవరపల్లి మూర్తి వాటర్ ట్యాంక్ ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎస్వీఎస్ మాట్లాడుతూ పచ్చని పంట పొలాల మధ్య రైతులు, జగ్గంపేట ప్రజలు ధన సత్తమ్మ అమ్మవారి ఆలయం నిర్మించారని ఈరోజు దసరా నవరాత్రులు పురస్కరించుకుని అమ్మవారికి మహిళలు బోనాలు సమర్పించారని ఆలయం వద్ద భక్తుల సౌకర్యార్థం మంచినీ టిట్యాంకు కిల్లి భవాని శంకర్ వారి తండ్రి పేరిట నిర్మించారని ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, జ్యోతుల నవీన్ ఆధ్వర్యంలో ఆలయాన్ని మరింత అభివృద్ధి కి కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు వైభోగుల కొండబాబు యాదవ్, జగ్గంపేట పంచాయతీ సెక్రెటరీ శివ, రీసు రమణ, గొర్రెల వీరబాబు, వాన శెట్టి తాతాజీ , సిమ్మ ముత్యాలు, వానశెట్టి గురయ్య, కొప్పు అర్జున్, కాకినాడ శ్రీను, వైభోగుల ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## గండే కాశీ విశ్వనాథ్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం

ప్రజా భూమి కిర్లంపూడి



మండల కేంద్రమైన కిర్లంపూడిలో ఉచిత వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కిర్లంపూడి మండలం తెలుగు యువత అధ్యక్షుడు గండే కాశీ విశ్వనాథ్ పిలుపు నిచ్చారు.శనివారం కిర్లంపూడి మండలం వేలంక గ్రామంలో కాకినాడ వాసన్ ఐ కేర్ సౌజన్యంతో గండే కాశీ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించారు.కంటి వైద్య శిబిరాన్ని గండే కాశీ విశ్వనాథ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా గండే కాశీ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత ప్రజలు సుదూర ప్రాంతాలకు వెళ్లకుండా తమ గ్రామంలోనే ఉచిత కంటి పరీక్షలు చేయించుకోవడానికి కంటి వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.ఈ అవకాశాన్ని కంటి సమస్య ఉన్నవారు ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కాశీ పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా వాసన్ ఐ కేర్ సిబ్బంది ఉచిత కంటి పరీక్షలతో పాటు బీపీ,షుగర్ వంటి పరీక్షలు నిర్వహించారు.ఉచిత కంటి వైద్య శిబిరానికి సుమారు 200 మంది ఉచిత కంటి పరీక్షలు చేసుకోగా 36 మందికి కంటి ఆపరేషన్లు అవసరమని డాక్టర్లు గుర్తించారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు ఇంటి చెల్లారావు, బేతాళ నారాయణమూర్తి బేతాళవీరబాబు,గండే చల్లారావు,గండే రామలక్ష్మణమూర్తి,గండే తాతీలు, ఎరిగిరెడ్డి అప్పన్న,వాసన్ ఐ కేర్ మేనేజర్ పి స్వామి వందనం,డాక్టర్ రమేష్,టెక్నీషియన్ సాగర్,పి.ఆర్.ఓ నాగేంద్ర,స్థానిక ఆర్ఎంపీ వైద్యులు నైదాన రవి,శ్రీపతి రామకృష్ణ సిబ్బంది పాల్గొన్నారు.

## లంపకలోవలో ఘనంగా బోనాల జాతర,విశేష కుంకుమ పూజలు

ప్రజా భూమి ప్రతినిధి ప్రత్తిపాడు



కాకినాడ జిల్లా ప్రత్తిపాడు మండలం లంపకలోవ గ్రామంలో దేవి శరన్నవరాత్రి మహోత్సవాల్లో భాగంగా శనివారం శ్రీ లక్ష్మీ గణపతి వినాయకుని ఆలయం వద్ద కొలువైయున్న శ్రీ కనకదుర్గ అమ్మవారి ఆలయంలో దుర్గమ్మ అమ్మవారిని ఆరవరోజు లలితా త్రిపుర సుందరి దేవిగా అలంకరించి ఆలయ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా వేద పండితులు సుమారు 300 మంది మహిళా భక్తులచే భక్తిశ్రద్ధలతో విశేష కుంకమ పూజలు చేయించారు.అదే విధంగా గ్రామంలో సుమారు 300 మంది ఆడపడుచులు,భవానీ భక్తులు భక్తిశ్రద్ధలతో ఉపవాసం ఉండి బోనాలు ఎత్తుకొని అంగరంగ వైభవంగా గ్రామమంతా తిరగడంతో గ్రామమంతా ఆధ్యాత్మిక శోభ సంతరించుకుని చూపరులను ఆకట్టుకుంది.ఈ సందర్భంగా బోనమెత్తిన మహిళలు తమ గ్రామాన్ని దుర్గమ్మ అమ్మవారు పాడిపంటలతో వృద్ధి చెందేలా, అందరూ సుభిక్షంగా ఉండాలని దీవించాలని కోరుకున్నట్లు తెలిపారు.ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన భారీ అన్నదాన కార్యక్రమంలో భక్తులు తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

## దుకాణం దారులు జీఎస్టీ పై పాత కొత్త రేట్లు పట్టిక ఏర్పాటు చేయాలి



ప్రజాభూమి, విఆర్.పురం.

కలెక్టర్ దినేష్ కుమార్, ఐటీడీఏ పీవో చింతూరు శుభం నొక్వాల్ ఆదేశాల మేరకు, విఆర్ పురం మండలంలొ వస్తు సేవల పన్ను జీఎస్టీ తగ్గింపు సెప్టెంబర్ 22వ తేదీ నుండి కొత్త జీఎస్టీ రేట్లు అమలులోకి వచ్చిన తర్వాత, మొత్తం 375 రకాల వస్తువులు ఉత్పత్తుల ధరలు తగ్గినవనీ, దుకాణం దారులు జీఎస్టీ పై పాత కొత్త రేట్లు పట్టికలను షాపుల వద్ద ఏర్పాటు చేయాలనీ, ఎంపీడీవో ఇమ్మానియల్, మండల ప్రత్యేక అధికారి మురళి దుకాణం దారులను శనివారం ఆదేశించారు. డైరీ ఉత్పత్తులు ఎలక్ట్రానిక్ వస్తువుల ధరలు భారీగా తగ్గాయని, వాటితోపాటు ఆహార పదార్థాలు శీతల పానీయాలు వస్త్రములు అన్ని విభాగాలలో రేట్లలో మార్పులు చోటు చేసుకున్నాయి అని వారు తెలిపారు. విఆర్ పురం, రేఖపల్లి వినియోగదారులు మరియు దుకాణదారులు వద్దకు వెళ్లి జీఎస్టీ పై పాత కొత్త రేట్లు పట్టిక ఏర్పాటు చేయాలని వారికి తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి వాళ్ల రంగారెడ్డి, ఆచంట శ్రీనివాసరావు, ముత్యాల రాంబాబు, ముత్యాల సిద్దు, బొర్రా నరేష్, బీరపు ప్రకాశరావు, అంజనరావు, ముత్యాల బాను, హైపతి రావు, కడుపు రాజేంద్ర, ఇతర ప్రజాప్రతినిధులు, మండల కూటమి నాయకులు, పంచాయతీ కార్యదర్శులు, మరియు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## పోతులూరులో స్వస్త్ నారీ సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమంలో పాల్గొన్న కూటమి శ్రేణులు

ప్రజా భూమి ప్రతినిధి ప్రత్తిపాడు



స్వస్త్ నారీ సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమం ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతుందని పోతులూరు మాజీ సర్పంచ్ పంచాది వీరబాబు అన్నారు.కాకినాడ జిల్లా ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ రాజా ఆదేశాల మేరకు ప్రత్తిపాడు మండలం పోతులూరు గ్రామంలో ఎంపీయుపీ పాఠశాలలో స్వస్త్ నారీ సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమం కూటమి శ్రేణులతో కలిసి ఆరోగ్య వైద్య అధికారులు శనివారం నిర్వహించారు.ఆరోగ్యకరమైన మహిళలు,బలమైన కుటుంబాల కోసం గర్భిణీ స్త్రీల కోసం ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో శాంతిఆశ్రమం పీహెచ్సీ డాక్టర్ రామ్ కుమార్ మరియు జిజిహెచ్ గైనకాలజిస్ట్ డాక్టర్ సిహెచ్ వంశీప్రియ తదితరులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో పోతులూరు మాజీ సర్పంచ్ పంచాది వీరబాబు,మాజీ ఎంపీటీసీ నాగులాపల్లి బాబ్జి,వాకపల్లి సర్పంచ్ రొంగల నాగేశ్వరావు,మాజీ ఉప సర్పంచ్ గోగాడ చినబాబు,నాగులాపల్లి రాంబాబు,ఉప సర్పంచ్ బర్ల చక్రం, బుడంకాయల రాంబాబు,పంచాది బుజ్జిబాబు,శెట్టి బాబులు,సిద్ధా దొర,ఆవాల చంద్రరావు,గింజాల వీరబాబు,అనసూరి రాంబాబు,వల్లు సత్తిబాబు,ముప్పిడి జోజిబాబు,శ్రీమంతుల సింహాచలం,చిన్నం అచ్చిరాజు,మాజీ ఉప సర్పంచ్ చిన్నం మునిలి,మాత ఏసుబాబు గారు,స్కూల్ చైర్మన్ కుంచె కృష్ణ,శెట్టి వెంకన్న,టీడీపీ నాయకులు,కూటమి నాయకులు,పంచాయతీ వార్డు మెంబెర్స్,గ్రామ పెద్దలు,హెల్త్ డిపార్ట్మెంట్ హెచ్ వి రాజేశ్వరి,హెచ్ఎస్ వీర్రాజు,ఎం ఎల్ హెచ్ పి కె పవన్ కుమార్,హెల్త్ అసిస్టెంట్ రామకృష్ణ,ఏఎన్ఎం సిహెచ్ ఉమా మహేశ్వరి,ఆశా వర్కర్లు ఎం మేరీ,ఎంమరియమ్మ,ఎం లక్ష్మి, సిహెచ్ మరియ,సి హెచ్ నాగలక్ష్మి, అంగన్వాడీ టీచర్స్ వి తులసి,ఎం అప్పలకొండ,ఆర్ అన్నపూర్ణ,జి దైవ కృప,మరియు యానిమేటర్స్ అంగన్వాడీ సిబ్బంది,సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో గర్భిణీ స్త్రీలు బాలింతలు ?అధిక సంఖ్యలో పాల్గొని వైద్య పరీక్షలు చేయించుకున్నారు.

## ఇంకా వదలని గోదావరి వరద

### గోదావరి నదికి ఎగువ ప్రాంతాల్లో కురిసిన భారీ వర్షాలు.

### భయం గుప్పిట్లో లోతట్టు గ్రామాల ప్రజలు.- జలదిగ్బంధంలో మగ్గుతున్న గ్రామాలు



ప్రజాభూమి, వి.ఆర్. పురం

గోదావరి నదికి ఎగువ ప్రాంతంలో కురిసిన భారీ వర్షాలకు గోదావరి పెరుగుతుంది. నిదానంగా పెరుగుతున్న వరద ఉధృతి విఆర్ పురం మండలం వద్ద శనివారం సాయంత్రానికి 19.13 మీటర్లకు చేరుకొని డేంజర్ లెవెల్లో దాటి ప్రవహిస్తుంది. భద్రాచలం వద్ద కూడా గోదావరి వరద శుక్రవారం వరకు క్రమేణా పెరుగుతూ వచ్చింది, కాని శనివారం ఉదయం నుంచి నిలకడగా ఉంటూ వరద ఉధృతి సాయంత్రానికి క్రమేణా తగ్గుముఖం పట్టి 44.60 అడుగులకు చేరుకొని క్రమేణా తగ్గుతూఉంది. భద్రాచలానికి ఎగువున గోదావరి వరద ప్రవాహం పేరూరు వద్ద వరద ఉధృతి పెరుగుతుంది. పెరుగుతున్న గోదావరి వరద ఉధృతి వల్ల మండలంలోని జల్లివారి గూడెం గ్రామం వద్ద, రామవరం రామవరప్పాడు గ్రామాల మధ్య, చింత రేగుపల్లి కన్నాయిగూడెం గ్రామాల మధ్య, ఏవి గూడెం తుష్టివారిగూడెం గ్రామాల మధ్య, ఇప్పురూ పోచవరం గ్రామాల మధ్య, శ్రీరామగిరి సీతంపేట గ్రామాల మధ్య, సీతంపేట మొద్దులగూడెం గ్రామాల మధ్య, వడ్డీగూడెం వడ్డీగూడెం కాలనీ గ్రామాల మధ్య వరద ఉధృతి పెరిగి రోడ్లపై నుంచి ప్రవహిస్తుంది. పొంగి ప్రవహిస్తున్న వరద ఉధ్ధృతితో గత మూడు రోజులుగా చింతూరు విఆర్ పురం మండలాలకు రాకపోకలు నిలిచిపోయాయి. అదేవిధంగా పెరిగిన వరద ఉధృతి వల్ల రోడ్లపైకి వరదనీరు చేరుకొని ప్రవహించడం వల్ల దాదాపు 30 గ్రామాల ప్రజలు జల దిగ్బంధంలో చిక్కుకొని మండల కేంద్రానికి ఆయా గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. పెరుగుతున్న వరద ఉధృతి వల్ల మండలంలోని పలుచోట్ల వరి పంటలు వరదనీట మునిగాయి, అలాగే పలుచోట్ల లంక పొగాకు నారుమళ్ళు వరద నీట మునిగాయి, చాలా చోట్ల ఇంక వరదలు రావు అని రైతులు పంటలు వేసుకునేందుకు దుక్కులు దున్ని సిద్ధం చేసుకున్న పొలాలు సైతం వరద నీటిలో మునకకు గురయ్యాయి, దీంతో మండల రైతులు తీవ్ర నష్టాన్ని చవిచూశారు. పెరుగుతున్న వరద ఉధ్ధృతిని చూసి లోతట్టు గ్రామాల ప్రజలు తీవ్ర భయాందోళనకు గురి అవుతున్నారు చీటికిమాటికి వస్తున్న వరదల వల్ల ఏ పనులు లేక ప్రజలు నానా అవస్థలు పడుతున్నారు. వరద బాధితుల సమస్యలను ఎప్పటి కప్పుడు తెలుసుకునేందుకు స్థానిక తాసిల్దార్ కార్యాలయం వద్ద ఒక కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి ఫోన్ నెంబర్ అందరికీ ఇచ్చి, ఎవరికి ఏ సమస్య ఉన్న తెలపాలని వారు కోరుతున్నారు.

## ఏలేశ్వరంలో లోక కల్యాణ్ మేళ....ఇంచార్జ్ కమిషనర్ పి సూర్య ప్రకాష్.

ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం



ఏలేశ్వరం పట్టణంలో లోక కళ్యాణ్ మేళ కార్యక్రమాన్ని ఇన్చార్జ్ కమిషనర్ పి సూర్యప్రకాశ్ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ పట్టణంలోని 100 మంది సీట్ వెండర్స్ ని ఎంపిక చేసి వారికి మొదటి విడత పదివేల నుండి 15 వేల వరకు రుణ సహాయం అందజేయడం, అదేవిధంగా రెండో విడత 20వేల నుండి 25 వేల రూపాయల వరకు మూడో విడత 50 వేల వరకు ఆర్థిక సహాయాన్ని అందజేయడం ద్వారా ఆర్థిక తోడ్పడమే ఈ పథకం యొక్క ముఖ్య ఉద్దేశం అని నగర పంచాయతీ ఇంచార్జ్ కమిషనర్ పి.సూర్య ప్రకాష్ రావు శనివారం వెల్లడించారు. ఈ కార్యక్రమానికి నగర పంచాయతీ చైర్పర్సన్ అలమండ సత్యవతి చలమయ్య అధ్యక్షత వహించారు. లోక కళ్యాణ్ మేళా అనే కార్యక్రమం వీధి వ్యాపారస్తు అభివృద్ధి కోసమే ప్రధానమంత్రి దేశవ్యాప్తంగా అభివృద్ధి చేస్తున్నారని కౌన్సిలర్ బొదిరెడ్డి గోపాలకృష్ణ తెలిపారు. సిటీ టౌన్ ఆర్డినేటర్ పి ప్రసాద్ బాబు మాట్లాడుతూ పి ఎం స్వానిధి ని పట్టణంలోని వీధులను ఎంపిక చేసి వాటిలోనే చిరు వ్యాపారం చేయడానికి అనుకూలంగా ఉన్న ప్రాంతాన్ని ఎన్నుకొని చిరు వ్యాపారస్తులు బ్యాంకుల ద్వారా మొదటి మిడతగా పదివేల నుండి 15000 రూపాయలు రెండో విడతగా 20 వేల నుండి 25 వేల రూపాయలు మూడో విడతగా 50 వేల రూపాయలు బ్యాంకుల నుండి రుణ సౌకర్యం పొంది వారి వ్యాపారాన్ని అభివృద్ధి పరచుకుంటూ జీవనోపాధి పొందాలని ఉద్దేశంతో ఈ పథకాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. సిటీ టౌన్ కోఆర్డినేటర్ పి ప్రసాద్ బాబు ఆధ్వర్యంలో ఏలేశ్వరం పట్టణంలో ప్రాథమికంగా పదిమంది స్ట్రీట్ వందర్ను ఎంపిక చేసి వారికి బ్యాంకుల ద్వారా పదివేల రూపాయల ఆర్థిక ఋణ సహాయము ఇన్చార్జ్ కమిషనర్ పి. సూర్యప్రకాష్ ద్వారా శనివారం అందచేసారు. ఏలేశ్వరం పట్టణంలో ఉన్న ఎస్ బి ఐ, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ తదితర బ్యాంకు మేనేజర్లు అసిస్టెంట్ బ్రాంచ్ మేనేజర్లు ఈ కార్యక్రమంలో హాజరై నూతనంగా ఈ పథకంలో చేరగోరిన వారు నేరుగా మెప్మా అధికారులతో పాటు బ్యాంకులకు అప్రోచ్ అవ్వాలని సూచించారు. అలాగే ముద్ర రుణాలను కూడా మెప్మా అధికారుల ద్వారా తమను సంప్రదిస్తే వారికి సహకారం అందిస్తామని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మెప్మా సి ఓ పి అప్పలనాయుడు ఆర్ పి లు వ్యాపారస్తులు మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## తిరుమాలిలో బోనాల జాతరలో పాల్గొన్న జనసేన నాయకురాలు బార్లపూడి క్రాంతి



ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం

కాకినాడ జిల్లా ఏలేశ్వరం మండలం తిరుమాలి గ్రామంలో దేవీ నవరాత్రి పూజా కార్యక్రమాలలో జనసేన నాయకురాలు బార్లపూడి క్రాంతి పాల్గొన్నారు.ఈ సందర్భంగా గ్రామ ప్రజల ఆహ్వానం మేరకు విచ్చేసిన క్రాంతికి గ్రామ జనసేన నాయకులు కోరుకొండ అప్పారావు,మాగాపు రాజా ఆధ్వర్యంలో గ్రామ ప్రజలు ఘన స్వాగతం పలికారు.దసరా నవరాత్రి మహోత్సవాలలో ఆరవ రోజు లలితా త్రిపుర సుందరి దేవి అలంకారంలో ఉన్న అమ్మవారికి చీర, జాకెట్ సమర్పించి ప్రత్యేక పూజలు చేపట్టారు.భక్త జన సందోహంతో బోనాల జాతర కన్నుల పండుగగా జరిగింది.ఉదయం నుండి మహిళలు బోనాలు ఎత్తుకొని శ్రీ కనకదుర్గమ్మ అమ్మవారి ఆలయం నుండి భాజా భజంత్రీ లతో,వేదమంత్రాలతో బోనాలు ఎత్తుకుని గ్రామ పురవీధుల్లో ఊరేగారు.భక్తి శ్రద్దలతో ఉదయం నుండి ఉపవాస దీక్షతో ఏకధాటిగా ఎత్తిన బోనాలను మోస్తున్న భక్తులు ఊరేగింపుగా వెళ్లడంతో తిరుమాలి గ్రామంలో ఆధ్యాత్మిక శోభ సంతరించికోంది.ఈ సందర్భంగా బార్లపూడి క్రాంతి మాట్లాడుతూ ముందుగా నియోజకవర్గ ప్రజలందరికీ దసరా శుభాకాంక్షలు తెలిపారు. నియోజకవర్గ ప్రజలందరూ పాడిపంటలతో,సుఖసంతోషాలతో జీవించేలా ఆ దుర్గమ్మ ఆశీస్సులు ఉండాలని అమ్మవారిని కోరుకున్నట్లు మీడియాకు తెలిపారు.ఈ కార్యక్రమంలో సూర్నీడి సురేష్ కుమార్,బోస్ రాజు,దొడ్డా బుజ్జి,వలవల నాని,సిద్ధా శివ పాల్గొన్నారు.

## పెట్టవిదిలో అంగరంగా వైభవంగా వినాయకుని విగ్రహప్రతిష్ట



ప్రజాభూమి, వి.ఆర్.పురం.

మండల కేంద్రంలోని వడ్డీగూడెం పంచాయితిలోని పెట్టవిదిలో నూతనంగా నిర్మించిన గుడిలో శనివారం వినాయకుని విగ్రహాన్ని అంగరంగా వైభవంగా ప్రతిష్టించారు. ముందుగా భక్తులు వినాయకుని విగ్రహాన్ని ట్రాకర్లో తీసుకోని భక్తులు దేవుని భజన పాటలతో గ్రామంలో ఊరేగింపు చేశారు. అనంతరం ఆలయం వద్ద శ్రీరామగిరి రామాలయం ప్రధానార్చకులు సౌమిత్రి పురుషోత్తమాచార్యులు వేద మంత్రాలతో, విగ్రహ దాత తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు, టీడీపీ మండల అధ్యక్షుడు ఆచంట శ్రీనివాసరావు దంపతుల చేతుల మీదుగా విగ్రహ ప్రతిష్టను నిర్వహించారు. రంపచోడవరం ఎమ్మెల్యేగా మిరియాల శిరీష దేవి గెలుపొందితే విగ్రహాన్ని గుడికి అందిస్తానని అలాగే విగ్రహ ప్రతిష్ట ఖర్చులు కూడా తాను భరిస్తానని ఆచంట శ్రీనివాసరావు పెట్టిది గ్రామస్తులకు హామీ ఇవ్వగా ఆ హామీని నేడు ఆయన నెరవేర్చుకున్నారు. విగ్రహ ప్రతిష్ట అనంతరం భక్తులు స్వామివారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. అలాగే ఆలయ ప్రాంగాణం వద్ద దాదాపు ఒక వేయి మందికి అలయ కమిటీ వారి ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ వాళ్ల రంగారెడ్డి,బొర్రా నరేష్ కుమార్, బుర్కా కన్నారావు, ముత్యాల సిద్దు, బొర్రా ఆది, పెందుర్తి సుదర్శన్ రావు, బీరపు ప్రకాసరావు,ముత్యాల చంద్రశేఖర్, వైస్ ఎంపీపీ వడ్డానపు బాగ్యలక్ష్మి మోదుగుల వెంకన్న బాబు, బాగుల అంజనరావు, ముత్యాల రాంబాబు, స్థానిక పెట్టవిది గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## బాలకృష్ణ జగన్మోహన్ రెడ్డి కి క్షమాపణ చెప్పాలి

### వైఎస్ఆర్సి జిల్లా సెక్రెటరీ పొగాకు శ్రీను,

ఉప్పలగుప్తం ప్రజాభూమి



హిందూపురం కూటమి ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ చెసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్న అమలాపురం నియోజకవర్గం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా వైఎస్ఆర్సిపి పార్టీ జిల్లా సెక్రెటరీ పొగాకు శ్రీను. విలేకరుల సమావేశంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అనేక అభివృద్ధి పనులు చేసి రాష్ట్ర ప్రజల గుండెల్లో గూడు కట్టుకున్న వ్యక్తి వైయస్ జగన్మోహన్ రెడ్డి ని అసెంబ్లీలో సైకో అని కించపరిచే విధంగా తగదన్నారు. అసెంబ్లీలోనే జగన్మోహన్ రెడ్డికి క్షమాపణ చెప్పాలని అన్నారు. అసెంబ్లీలో బాలకృష్ణ మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి ని రెచ్చగొట్టే విధంగా సైకో అని ప్రస్తావించడాన్ని పోగాకు శ్రీను ఖండించారు మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి హాయంలో చిత్ర పరిశ్రమలో ముఖ్య మైన సభ్యులను చిరంజీవి నెత్తి మీద వేసుకొని అప్పటి ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డికి పూర్తిగా చిత్ర పరిశ్రమలో టికెట్లు రేట్లు పెంచుకునే లా జగన్మోహన్ రెడ్డి జీవో జారీ చేయడంలో చిరంజీవి కృషి ఎంతో ఉందన్నారు.

## మన్యం వారి పాలెంలో అంగరంగ వైభవంగా బోనాల పండగ

### దేవీ నవరాత్రుల సందర్భంగా అమ్మవారికి బోనాలు సమర్పించిన 108 మంది కన్యలు



ప్రజాభూమి.ప్రతినిధి జగ్గంపేట.

దేవీ నవరాత్రులు పురస్కరించుకుని జగ్గంపేట మండలం, మన్యం వారి పాలెం గ్రామంలో శరన్నవరాత్రులు పురస్కరించుకుని పై వీధి రామాలయం వద్ద ఉన్న దుర్గా భవాని ఆలయ ఏడవ వార్షికోత్సవ సందర్భంగా అమ్మవారికి 108 మంది కన్యలు బోనాలు సమర్పించారు. గత ఏడు సంవత్సరముల నుండి ఈ గ్రామంలో దేవీ నవరాత్రులలో అమ్మవారికి బోనాలు సమర్పించడం ఆచారంగా వస్తుందని భక్తులు తెలియజేశారు. అధిక సంఖ్యలో 108 మంది కన్యలతో పాటు మహిళలు అమ్మవారి బోనాలు తలపై ఎత్తుకుని గ్రామం అంతా తిరిగి దుర్గ భవాని అమ్మవారికి బోనాలు సమర్పించారు. ఈ గ్రామములో అమ్మవారికి బోనాలు సమర్పించడం వలన కోరిన కోరికల సిద్ధిస్తాయని, పిల్లలు లేని వారికి పిల్లలు పుడతారని, వివాహం కాని వారికి వివాహం అవుతుందని, సమస్యలు ఉన్నవారికి సమస్యలు తీరుతాయని భక్తుల ప్రగాఢ నమ్మకం. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో మహిళలు బోనాలు ఎత్తుకుని కనకదుర్గ అమ్మవారి కి సమర్పించారు. మన్యవారిపాలెం గ్రామం ప్రజలంతా పాల్గొని కనుల పండగగా ఈ కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చుట్టుపక్క గ్రామాల భక్తులు కూడా వచ్చి పాల్గొన్నారు.

## సిరిపురం గ్రామ ఆడపడుచులు బోనాల సమర్పణ.

ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం

ఏలేశ్వరం మండలం సిరిపురం గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ కనకదుర్గ అమ్మవారి నవరాత్రుల ఉత్సవాల్లో భాగంగా శ్రీ శ్రీ కనకదుర్గ ఆలయ కమిటీ వారు భవానీ భక్తులు ఏర్పాటు చేసినటువంటి బోనాల పూజా కార్యక్రమంలో అత్యధికంగా పాల్గొన్న భక్త జన సమూహం.గ్రామంలో మహిళలు ఆడపడుచులు అమ్మవారి బోనాలు ఎత్తి బాణా సంచాలతోమంగళ వాయిద్యాలతో గ్రామంలో ఊరేగింపుగా అమ్మవారి సన్నిధానం చేరుకొని అత్యంత భక్తిశ్రద్ధలతో బోనాలు సమర్పించారు..ఈరోజు శ్రీ లలితా దేవి అవతారంలో వున్నా అమ్మవార్ని భక్తులు దర్శించుకుని కోరిన కోర్కెలు తీర్చే దేవిగా అమ్మవారిని భవాని మాల ధరించినటువంటి భక్తులతోపూజలు జరిపారు... గ్రామంలో మొట్టమొదటిసారిగా జరుగుతున్న బోనాల పండుగకు గ్రామ ప్రజలు ఆనందోత్సవాలు తో పాల్గొన్నారు.



## లలితా దేవి అలంకారంలో లేపాక్షి దుర్గాదేవి





ప్రజాభూమి,లేపాక్షి:

శిల్పకళారామంగా ప్రసిద్ధిగాంచిన లేపాక్షి వీరభద్రాలయంలో వెలసిన దుర్గాదేవి శనివారం భక్తులకు లలితాదేవి అలంకారంలో దర్శనమిచ్చింది. ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ కరణం రమానందన్, ఈవో నరసింహామూర్తి ఆధ్వర్యంలో ఆలయ ప్రధాన అర్చకులు లక్ష్మీ నరసింహ శర్మ, శ్రీనివాస్ కుమారులు స్వామి వార్లకు అభిషేకార్చనలు నిర్వహించారు. అమ్మవారిని శ్రీ లలితా దేవిగా తీర్చిదిద్దారు. అనంతరం అమ్మవారికి కుంకుమార్చన పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు దుర్గాదేవికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ కరణం రమానందన్ మాట్లాడుతూ, లేపాక్షి వీరభద్రాలయంలో శరన్నవరాత్రి ఉత్సవాలు గతంలో కంటే ఘనంగా నిర్వహిస్తున్నమన్నారు. గత ఏడాది కంటే ఈ ఏడాది పర్యాటకుల సంఖ్య కూడా పెరిగిందన్నారు. ఆలయానికి విచ్చేసిన భక్తులకు అన్నదాన కార్యక్రమం కూడా భారీ ఎత్తున నిర్వహిసు_్తన్నట్లు చైర్మన్ పేర్కొన్నారు. ఆంధ్ర,కర్ణాటక ప్రాంతాల నుండి భక్తులు పాల్గొన్నారు.

## నవోదయ విద్యాలయాలు ఖాళీ సీట్ల భర్తీకి సుందరకాస్తుల ఆహ్వానం

ప్రజాభూమి,లేపాక్షి



లేపాక్షి జవహర్ నవోదయ విద్యాలయంలో 9, 10 తరగతుల్లో ఖాళీ సీట్ల భర్తీకి అర్హులైన విద్యార్థులు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని విద్యాలయ ప్రిన్సిపాల్ నాగరాజు తెలిపారు. ఆన్లైన్ దరఖాస్తు గడువును అక్టోబర్ 7వ తేదీ వరకు చేసుకోవచ్చునని ప్రిన్సిపల్ నాగరాజు తెలిపారు. ఈ రెండు తరగతుల్లో సీట్ల భర్తీకి ఆన్లైన్ రిజిస్ట్రేషన్ జరుగుతోందన్నారు. ప్రస్తుతం ఎనిమిదో తరగతి చదువుతున్న వారు తొమ్మిదో తరగతి కి అర్హులన్నారు. పదో తరగతి లో ఉన్నవారు పదకొండవ తరగతికి అర్హులు అన్నారు. అక్టోబర్ ఏడవ తేదీ సాయంత్రం ఐదు గంటల లోపు దరఖాస్తులను ఆన్లైన్ చేయాల్సి ఉందన్నారు. అర్హులైన విద్యార్థులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రిన్సిపల్ నాగరాజు సూచించారు.

## క్రీడలతో మానసిక ఉల్లాసం -వాలీబాల్ టోర్నీ ప్రారంభం



ప్రజాభూమి, హిందూపురం టౌన్

క్రీడలను అభ్యసనం చేయడంవల్ల మానసిక ఉల్లాసంతో పాటు శారీరక దృఢత్వం కలుగుతుందని చారిటబుల్ ట్రస్ట్ కన్వీనర్ ఉదయ్ కుమార్ పేర్కొన్నారు. వైకాపా యువ నాయకులు మనోజ్ జూలియట్ (మింటూ) ఆధ్వర్యంలో శనివారం రెండు రోజులపాటు మహాత్మా గాంధీ మున్సిపల్ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో నిర్వహించే వాలీబాల్ టోర్నమెంట్ ను ఆయన ప్రారంభించారు. ఈ టోర్నమెంట్ లో ఉమ్మడి అనంతపురం జిల్లాతో పాటు కర్ణాటక జట్లతో కలుపుకుని 31 జట్లు పాల్గొంటున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఉదయ్ కుమార్ మాట్లాడుతూ, యువత విద్యతో పాటు క్రీడలు పట్ల ఆసక్తి చూపాలని సూచించారు. క్రీడాకారులు గెలుపోటములను సమానంగా తీసుకోవాలన్నారు. ప్రతి క్రీడాకారుడు క్రీడా స్ఫూర్తితో ముందుకు సాగాలన్నారు. దసరా సెలవుల సందర్భంగా యువతను ప్రోత్సహించేందుకు టోర్నమెంట్ నిర్వహించడం పట్ల నిర్వాహకులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉమర్ ఫరూక్, శాంతరాజు, రైల్వే పోలీస్ శీనా, శ్రీరాములు, దాదా ఖలందర్, సిరాజ్, పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు మహేష్, చిన్న కొండప్ప, వెంకటేష్, మూర్తి తదితరులు పాల్గొన్నారు.

## అక్రమకేసులతో ప్రజాస్వామ్యం అపహాస్యం

### - కూటమి ప్రభుత్వంపై వైసిపి ఐటి విభాగం జిల్లా అధ్యక్షుడు మండిపాటు

ప్రజాభూమి, గుంతకల్లు ప్రతినిధి:

ఆంధ్ర రాష్ట్రంలో కూటమి ప్రభుత్వ హయాంలో ప్రజాస్వామ్యం అపహాస్యం పాలవుతోందని వైసిపి ఐటి విభాగం జిల్లా అధ్యక్షుడు వై. రాజశేఖర్ రెడ్డి మండిపడ్డారు.ఈ మేరకుగుంతకల్లు పట్టణంలోని వైఎస్సార్సీపీ కార్యాలయంలో వైఎస్సార్సీపీ ఐటీ విభాగం ఆధ్వర్యంలో శనివారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ విభాగం జిల్లా అధ్యక్షుడు వై రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ అసెంబ్లీ వేదికగా మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పై హిందూపురం ఎమ్మెల్యే, సినీ నటుడు నందమూరి బాలకృష్ణ అనుచిత వ్యాఖ్యలకు నిరసన తెలిపిన వైఎస్సార్సీపీ యువజన విద్యార్థి సంఘం నాయకులపై కేసు పెట్టడం దారుణం అన్నారు.పోలీసులు పూర్తి స్థాయిలో కూటమి పార్టీలకు అనుకూలంగా పనిచేయడాన్ని ఖండిస్తున్నామన్నారు.పవిత్రమైన అసెంబ్లీ లో ప్రజాసమస్యలపై చర్చించకుండా వైఎస్సార్సీపీ పార్టీని విమర్శిస్తూ కాలం గడుపుతున్నారు.కొత్త పరిశ్రమలు ఒకటి రాకపోగా ఉన్న పరిశ్రమలే మూలన పడుతున్నాయ్ కావున రాయలసీమ లో కొత్త పరిశ్రమలు, ఉద్యోగాల కోసం కూటమి ఎమ్మెల్యేలు ప్రయత్నం చేయాలన్నారు.ఇప్పటికే కర్నూలు హైకోర్టు లా యూనివర్సిటీ నిలిపివేసి తరలించాలని చూడటం దారుణం అన్నారు.వెంటనే బాలకృష్ణ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ ఐటీ వింగ్ గుంతకల్లు నియోజకవర్గ అధ్యక్షుడు సూర్యప్రకాష్ రెడ్డి, నాయకులు మద్దికెర ప్రతాప్, జ్ఞానేశ్వర్ రెడ్డి, రవీంద్ర పాల్గొన్నారు.



## పరిపాలనా న్యాయమూర్తిని కలిసిన న్యాయవాదులు

### -నూతన భవనాలు మంజూరు చేయించాలని వినతి

### -స్మారకచిహ్నంగా పాత భవనాన్ని వినియోగిస్తాం

ప్రజాభూమి, హిందూపురం టౌన్



హిందూపురం న్యాయస్థానాల నిర్వహణ ప్రస్తుతం రెండు చోట్ల నిర్వహిస్తుండడంతో అటు న్యాయమూర్తులు, ఇటు న్యాయవాదులు, సిబ్బంది తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నట్లు బార్ అసోసియేషన్ ప్రతినిధులు ఉమ్మడి అనంతపురం జిల్లా పరిపాలనా న్యాయమూర్తి రామకృష్ణ ప్రసాద్ దృష్టికి తీసుకెళ్లారు. శని వారం అనంతపురం విచ్చేసిన పరిపాలనా న్యాయమూర్తిని బార్ అసోసియేషన్ అధ్యక్షులు వన్నేరువప్ప, న్యాయవాదులు ఇందాద్, శివశంకర్ కలిసి సమస్యలపై వివరించారు. ప్రధానంగా పాత జూనియర్ సివిల్ జడ్జి న్యాయస్థానం ఇప్పటికే కూలదోసేందుకు అనుమతి ఇవ్వడం జరిగిందన్నారు. అయితే సంబంధిత అధికారులు తీవ్రత జాప్యం చేస్తున్నట్టు న్యాయమూర్తి దృష్టికి తీసుకెళ్లగా పరిశీలిస్తామని తెలిపారు. ముఖ్యంగా పాత అదనపు జూనియర్ సివిల్ జడ్జి న్యాయస్థానం గత 1966 లో నిర్మించడం జరిగిందని, ప్రస్తుతం ఆ భవన సముదాయంలోని ఉపఖజానా, ట్రాఫిక్ పోలీస్ స్టేషన్, తహసిల్దార్ కార్యాలయం వంటి కార్యాలయాలను నిర్వహించడం జరుగుతుందని, కోర్టు భవనం మాత్రమే మార్పు చేయడం జరిగిందన్నారు. ఈ భవనాన్ని స్మారక భవనంగా ఉపయోగించుకుంటామని, మరమ్మతులు చేయించేందుకు అనుమతించాలని కోరగా పరిపాలన న్యాయమూర్తి సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. అలాగే ప్రస్తుతం రెండుచోట్ల న్యాయస్థానాల నిర్వహణ కష్టతరమవుతుందని, దీని దృష్టిలో ఉంచుకొని త్వరితగతిన నూతన భవనాల మంజూరుకు సహకరించాలని విజ్ఞప్తి చేయగా అన్ని అంశాలను పరిశీలించి సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటారని పరిపాలన న్యాయమూర్తి తెలియజేసినట్లు బార్ అసోసియేషన్ అధ్యక్షులు అధ్యక్షులు వన్నేరువప్ప వివరించారు.

## ఈవీఎం గోడౌన్ ను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్

ప్రజాభూమి, అనంతపురము ప్రతినిధి



అనంతపురం ప్రధాన కేంద్రంలోని పాత ఆర్ డి ఓ కార్యాలయం ప్రాంగణం వద్ద ఏర్పాటు చేసిన ఈవీఎం గోడౌన్ ను జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్ శనివారం మధ్యాహ్నం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రాజకీయ ప్రతినిధులు, అధికారుల సమక్షంలో ఈవీఎంలు భద్రపరిచిన గదుల తలుపులకు వేసిన సీల్లను పరిశీలించారు. అనంతరం సీల్ ను తెరిపించి లోపలికి వెళ్లి ఈవీఎంలు ,వి. వి.ప్యాడ్ లు ఇతర ఎన్నికల సామాగ్రిని భద్రపరిచిన గదులను జిల్లా కలెక్టర్ పరిశీలించి.. తిరిగి గోడౌన్ల తలుపులకు సీల్ చేయించారు. అనంతరం గౌడౌన్ తనిఖీ రిజిస్టర్ లో జిల్లా కలెక్టర్ సంతకం చేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, గోడౌన్ల వద్ద విధులు నిర్వర్తిస్తున్న సిబ్బంది ఎల్లవేళలా అప్రమత్తంగా ఉండాలని, గోడౌన్ గదులతో పాటు పరిసర ప్రాంతాలను శుభ్రంగా ఉంచుకోవాలని అనుమతి లేనిదే గౌడౌన్ లోపలికి ఎవరిని కూడా అనుమతించరాదని సంబంధిత అధికారులను, సెక్యూరిటీ గార్డులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. భారత ఎన్నికల సంఘం, రాష్ట్ర ప్రభుత్వం ఆదేశం మేరకు జిల్లా కేంద్రంలో ఉన్న ఈవీఎం గోడౌన్లను ప్రతి త్రైమాసానికి ఒకసారి తనిఖీల ప్రక్రియ ఉంటుందని పేర్కొన్నారు. ప్రస్తుత వర్షాకాలంలో నిరంతర విద్యుత్ సరఫరా, వర్షపు నీటి నిలువ తదితర అంశాలపై దృష్టిని సారించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ తో పాటు అనంతపురం ఆర్ డి ఓ కేశవ నాయుడు, ఎన్నికల విభాగం డిప్యూటీ తాసిల్దార్ కనకరాజు, కలెక్టరేట్ సూపరిండెంట్ కోఆర్డినేషన్ యోగేశ్వరి దేవి, రెవెన్యూ ఇన్స్పెక్టర్ తేజ, రాజకీయ ప్రతినిధులు తెలుగుదేశం తరపున పవన్ కుమార్, బిజెపి ఈశ్వర ప్రసాద్, జనసేన కిరణ్ కుమార్, ఐ ఎన్ సి ఇమామ్ , సిపిఐ బాల రంగయ్యతదితరులు పాల్గొన్నారు.

## నిబంధనలు అతిక్రమిస్తే పీడీ యాక్ట్

### -అంతరాష్ట్ర మద్యం రవాణాపై ప్రత్యేక నిఘా ఉంచాలి

### -అధిక ధరలకు మద్యం విక్రయిస్తే కఠిన చర్యలు- ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ నాగమద్దయ్య

ప్రజాభూమి, హిందూపురం టౌన్



నిబంధనలకు అతిక్రమించి వ్యవహరించే వ్యక్తులపై పీడి యాక్టు కింద కేసులు నమోదు చేయాలని ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ నాగమద్దయ్య ఆదేశించారు. శనివారం ఆయనతో పాటు అసిస్టెంట్ సూపరింటెండెంట్ శ్రీరామ్, ఎక్సైజ్ సిఐ లక్ష్మీ దుర్గయ్య తో సరిహద్దు చెక్ పోస్ట్ లతోపాటు ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా స్టేషన్ లో పలు రికార్డులను పరిశీలించి పెండింగ్ కేసులను, మద్యం అక్రమ రవాణా కేసులలో పట్టుబడిన వాహనాలు త్వరగా క్లియర్ చేయాలని ఆదేశించారు. కల్లు దుకాణాల నుండి కల్లు శాంపిల్స్ సేకరించి చిత్తూరు ప్రయోగశాలకు పరీక్షల నిమిత్తం పంపించాలన్నారు. కల్తీ కల్లు అరికట్టేలా కల్లు అమ్మకదారులకు కౌన్సిలింగ్ ఇవ్వాలని సూచించారు. కల్తీ కల్లు విక్రయ దారుల మీద పిడి యాక్ట్ నమోదు చేయాలని తెలిపారు. కర్ణాటక రాష్ట్ర మద్యం అక్రమ రవాణా దారుల మీద కేసులు నమోదు చేసి, పాత ముద్దాయిలు, అనుమానితులను బైండోవర్ చేయాలన్నారు. రెండు అంతకుమించి ఒక వ్యక్తి మీద కేసులు నమోదైతే పీడీ యాక్ట్ నమోదు చేయాలని ఆదేశించారు. ఎక్కువ కేసులు కల్గిన వ్యక్తుల మీద జిల్లా బహిష్కరణ చర్యలు చేపట్టాలని తెలిపారు. పరారైన ముద్దాయిలను వెంటనే అరెస్ట్ చేయాలని ఆదేశించారు. ఇతర రాష్ట్ర మద్యం పై గట్టి నిఘా ఉంచి కేసులు నమోదు చేయాలన్నారు. మద్యం దుకాణాలలో మద్యం ఎం.ఆర్.పి ధరలకు విక్రయించేలా చర్యలు తీసుకోవాలని, అంతకుమించి విక్రయాలు చేస్తే చర్యలు తీసుకోవాలన్నారు. బెల్టు దుకాణాలపై కేసులు నమోదు చేయాలని పేర్కొన్నారు. దసరా పండుగ, గాంధీ జయంతి సందర్భంగా అదనపు బలగాలతో గస్తీ నిర్వహించాలని పేర్కొన్నారు. అలాగే మిథనాల్ యూనిట్లను ఆకస్మిక తనిఖీ చేశారు. ఇందులో భాగంగా హిందూపురం మండలం తూముకుంట చెక్ పోస్ట్ లో వాహనాలు తనిఖీ నిర్వహించి సిబ్బందికి వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ చేయాలని, కర్ణాటక రాష్ట్ర అక్రమ మద్యం రవాణా అరికట్టాలని, సిబ్బంది చెక్ పోస్ట్ లో విధులకు హాజరు ఉండి, సక్రమంగా విధుల నిర్వహించాలని ఆదేశించారు. విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఉద్యోగులకు రివార్డ్, ప్రశంసా పత్రాలు అందజేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ సీఐలు, ఎస్ఐలు పాల్గొన్నారు.

## నందమూరి బాలకృష్ణ వ్యాఖ్యలు ఆక్షేపనీయం

### - గుంతకల్లు నియోజకవర్గం వైసీపీ యువజన విభాగం అధ్యక్షుడు అబ్దుల్ బాసీద్

ప్రజాభూమి, గుంతకల్లు ప్రతినిధి:



ఇటీవల అసెంబ్లీ వేదికగా మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పట్ల హిందూపురం ఎమ్మెల్యే, సినీ నటుడు నందమూరి బాలకృష్ణ చేసిన వ్యాఖ్యలు తీవ్ర ఆక్షేపనియమని గుంతకల్లు నియోజకవర్గం వైసీపీ యువజన విభాగం అధ్యక్షుడు అబ్దుల్ బాసీద్ పేర్కొన్నారు. ఈ మేరకు శనివారం గుంతకల్లులో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.వై ఎస్ జగన్మోహన్ రెడ్డి గురించి మాట్లాడే నైతిక హక్కు బాలకృష్ణకు లేదన్నారు.చిరంజీవి లేదా చంద్రబాబుతో విభేదాలు ఉంటే వాళ్లతోనే బాలకృష్ణ తేల్చుకోవాలి తప్ప వైయస్ జగన్మోహన్ రెడ్డి గురించి నోటికొచ్చినట్లు మాట్లాడడం సరికాదు అన్నారు.అసెంబ్లీ సమావేశాల్లో సభ్య సమాజం తలదించుకునేలా ఎమ్మెల్యే బాలకృష్ణ మాట్లాడారని,సభ మర్యాదలు పాటించకుండా ప్రజలకు అసెంబ్లీ సమావేశాల నుండి ఏమి సందేశం ఇవ్వాలనుకుంటున్నారని ప్రశ్నించారు.సభలో హిందూపురం ఎమ్మెల్యే బాలకృష్ణ తీరు చూశాక అసెంబ్లీకి వచ్చే సమయంలో ఆయనకు బ్రీత్ ఎనలైజర్ పరీక్షలు చేయాలనేమో లేక మెంటల్ సర్టిఫికెట్ ను రెన్యువల్ చేయకుండా మెంటల్ హాస్పిటల్ లో చేర్పించి ట్రీట్మెంట్ ఇవ్వాలేమో అనే విధంగా ఆయన ప్రవర్తన ఉందని రాష్ట్ర ప్రజలు భావిస్తున్నారు అని అన్నారు.బాలకృష్ణ తండ్రి అయిన స్వర్గీయ ఎన్టీ రామారావు పేరును ఒక జిల్లాకు ఎన్టీఆర్ జిల్లాగా పెట్టింది వైయస్ జగన్మోహన్ రెడ్డి అని.. బాలకృష్ణ బసవతారకం క్యాన్సర్ హాస్పిటల్ పెండింగ్ లో ఉన్న బిల్లులను క్లియర్ చేసింది వైఎస్ జగన్మోహన్ రెడ్డిఅనే విషయాన్ని గుర్తు చేసుకోవాలని తెలిపారు. గతంలో మహిళలపై బాలకృష్ణ చేసిన అనుచిత వ్యాఖ్యలు అందరికి తెలిసిందే. మహిళలంటే ఎలాగో బాలకృష్ణకు గౌరవం లేదన్నారు. మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి గురించి మాట్లాడేటప్పుడు నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడాలని భవిష్యత్తులో ఇలాంటి వాఖ్యలు పునరావృతం అయితే తీవ్రమైన పరిణామాలు మీరు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరిస్తున్నామన్నారు.మెగాస్టార్ చిరంజీవిని వైయస్ జగన్మోహన్ రెడ్డి అవమానించార ని అబద్ధాన్నిఆలస్యంగానైనా నిజం చెప్పినందుకు మెగాస్టార్ చిరంజీవికి ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. విలేకరుల సమావేశంలోవై ఎస్సార్ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం పట్టణ అధ్యక్షుడు మనోజ్ కుమార్, పట్టణ ఉపాధ్యక్షుడు ఫయాజ్ భాష, మండల ఉపాధ్యక్షులు కసాపురం గోవిందు,పట్టణ కార్యదర్శి మహబూబ్ బాషా (రాఖీ), సహాయ కార్యదర్శి షేక్ జాఫర్,అనిల్ కుమార్,యువజన నాయకులు జీలన్ తదితరులు పాల్గొన్నారు.

## అర్హులందరికీ సంక్షేమ పథకాలు

### -స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీలో టిడిపి నేతలు

ప్రజాభూమి, హిందూపురం టౌన్



కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అర్హులందరూ సద్వినియోగం చేసుకోవాలని తెలుగుదేశం పార్టీ నాయకులు పేర్కొన్నారు. శనివారం చిలమత్తూరు మండలకేంద్రంలోని ఎస్సీ కాలనీలో ఎమ్మెల్యే వ్యక్తిగత సహాయకులు వీరయ్య చేతుల మీదుగా స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ ప్రారంభించారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు మాట్లాడుతూ, అన్ని వర్గాల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని కూటమి ప్రభుత్వం వివిధ రకాల పథకాలను అమలు చేయడం జరుగుతోందన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ కన్వీనర్ శ్రీనివాస్, జనసేన కన్వీనర్ చిన్న ప్రవీణ్, కూటమి నాయకులు రంగారెడ్డి, గౌరీ శంకర్ , లక్ష్మీనారాయణ యాదవ్, అశ్వర్థప్ప, భాస్కర్,నందీష్, రామాంజనేయులు, విశ్వనాథ్ రెడ్డి, చంద్రమోహన్, గంగప్ప, నాగేంద్ర, ఖలీం, ఆదిమూర్తి, మోహన్, జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

## దళితుల వార్డుల్లో సమూల అభివృద్ధి

### -వార్డు పర్యటనలో మున్సిపల్ చైర్మన్

ప్రజాభూమి, హిందూపురం టౌన్



హిందూపురం మున్సిపల్ పరిధిలోని దళిత వార్డుల్లో అన్ని విధాలా అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని మున్సిపల్ చైర్మన్ డిఈ రమేష్ కుమార్, ఎమ్మెల్యే వ్యక్తిగత కార్యదర్శి వీరయ్య, మున్సిపల్ కమిషనర్ మల్లికార్జునలు పేర్కొన్నారు. శనివారం హిందూపురం పట్టణంలోని దళిత వార్డులైన ఇందిరా నగర్, ఎన్టీఆర్ కాలనీ, శ్రీకంఠపురం, ఫణీనగర్ ప్రాంతాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, పట్టణంలో ఉన్న వార్డుల్లో ఉన్న దళిత వాడల్లో నీరు, రహదారులు, మురికి కాలువలు, వీధి దీపాలు తదితర సమస్యలను పరిశీలించడం జరిగిందన్నారు. ప్రభుత్వం ఎస్సీ సబ్ ప్లాన్ కింద హిందూపురం మున్సిపాలిటీకి రూ. 2కోట్లు విడుదల చేయడం జరిగిందన్నారు. ఈ నిధులతో దళితవాడల్లో అన్ని సమస్యలను ప్రాధాన్యతా క్రమంలో పరిష్కరించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ పట్టణ అధ్యక్షులు ప్రెస్ వెంకటేష్, కౌన్సిలర్లు సతీష్ కుమార్, గిరీష్ కుమార్, టీడీపీ నాయకులు వెంకటేష్ రెడ్డి, మోదా శివ, వెంకట నారాయణ, టైలర్ గంగాధర్, మహేష్, ఏఈ. జనార్ధన్, సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రజారోగ్యంలో ప్రజాప్రతినిధుల పాత్ర కీలకం

ప్రజాభూమి, హిందూపురం టౌన్



ప్రజారోగ్యం, పర్యావరణ పరిరక్షణ వంటి అంశాల్లో ప్రజాప్రతినిధుల పాత్ర ఎంతో కీలకమైందని శిక్షకులు పేర్కొన్నారు. శనివారం ఓ ఫంక్షన్ హాల్ లో కౌన్సిలర్లకు స్వచ్ఛాంధ్ర %-% స్వర్ణాంధ్ర సౌజన్యంతో సాహస్, వాషీ సంయుక్తంగా శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ శిక్షణను మున్సిపల్ చైర్మన్ డిఈ రమేష్ కుమార్ తో పాటు మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు వార్డు కౌన్సిలర్లకు పట్టణ పరిశుభ్రత, వ్యర్థ నిర్వహణ, ప్రజా ఆరోగ్యం, పర్యావరణ పరిరక్షణ వంటి అంశాలలో చురుకైన పాత్ర వహించాల్సిన అవసరాన్ని వివరించారు. సాహస్ ప్రతినిధులు మురళి, జెస్లిన్,అశ్విని శిక్షణ నిర్వహించి, ఘన వ్యర్థ నిర్వహణ, మూలస్థాయిలో వ్యర్థ విభజన, శానిటేషన్ మరియు పరిశుభ్రతపై అవగాహన, పౌరుల భాగస్వామ్యం పెంపు, సుస్థిర పట్టణాభివృద్ధి వంటి అంశాలపై సమగ్ర వివరణ ఇచ్చారు. శిక్షణలో ఆధునిక వ్యర్థ నిర్వహణ విధానాలు, సమాజం భాగస్వామ్యం మరియు వార్డు స్థాయిలో అమలు చేయదగిన ఉత్తమ పద్ధతులపై విస్తృత చర్చలు జరిగాయి. శిక్షణ అనంతరం వార్డు కౌన్సిలర్లు మాట్లాడుతూ, ఈ శిక్షణ ద్వారా పరిశుభ్రత అంశాలపై మరింత అవగాహన కలిగిందని చెప్పారు. ఇలాంటి కార్యక్రమాలను పట్టణ అభివృద్ధికి తరచూ నిర్వహించాలన్నారు. హిందూపురం పట్టణాన్ని శుభ్రం, ఆరోగ్యకరమైన, సుస్థిర పట్టణంగా అభివృద్ధి చేయడానికి దోహదపడే ఒక ముఖ్యమైన అడుగుగా నిలుస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ వార్డుల కౌన్సిలర్లు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రపంచ పర్యాటక దినోత్సవం

ప్రజాభూమి, గుంతకల్లు ప్రతినిధి (గుత్తి):



గుత్తి కోట సంరక్షణ సమితి ఆధ్వర్యంలో శనివారం ఘనంగా ప్రపంచ పర్యాటక దినోత్సవం నిర్వహించారు. ఈ మేరకు గుత్తిపట్టణం లోని గుత్తి కోట రైల్వే స్టేషన్ సమీపంలో ఉన్న సాయి తైక్వో%శీ%డో స్పోర్ట్స్ అకాడమీలో జరిగిన ప్రపంచ పర్యాటక దినోత్సవానికి సంరక్షణ సమితి అధ్యక్షుడు విజయభాస్కర్ చౌదరి అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గుత్తి మునిసిపల్ కమిషనర్ శ్రీ జబ్బార్ మియా హాజరైయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచ పర్యాటక దినోత్సవం గుత్తి కోట ప్రాంతంలో ప్రతి సంవత్సరం జరుపుకోవడం అభినందనీయం అన్నారు. పురాతన కట్టాడాల సంరక్షణ అందరి బాధ్యత అన్నారు. గుత్తి కోటకు కూడా దాదాపుగా మౌర్య సామ్రాజ్యం నుండి బ్రిటిష్ వరకు చరిత్ర ఉందని గుత్తి కోటను కూడా యూనిస్కో సంస్థ గుర్తించాలని ఈ సందర్భంగా తెలిపారు. సమితి అధ్యక్షుడు విజయభాస్కర్ మాట్లాడుతూ పురాతన సంస్కృతి, సంపద, చరిత్రను కాపాడడమే ధ్యేయంగా సంరక్షణ సమితి స్థాపించిన నాటి నుండి ప్రతీ సంవత్సరం ప్రపంచ పర్యాటక దినోత్సవాలు నిర్వహిస్తున్నామని చెప్పారు.దేశంలోని పురాతన కట్టడాలను సంరక్షణ దిశగా తీసుకొని పోవలసిన బాధ్యత ప్రతీ భారత పౌరుడు తీసుకోవాలని తెలియజేశారు. సాయి తైక్వోండో మాస్టర్ సాయి ని మునిసిపల్ కమిషనర్ జబ్బార్ మియా గుత్తి పట్టణంలోని సామాజిక కార్యకర్త నజీర్ ను, మునిసిపల్ సానిటరీ ఫిల్డ్ అసిస్టెంట్ రాజేంద్రకుమార్ లను ఘనంగా సన్మానించారు. అనంతరం సాయి తైక్వోండో విద్యార్థులు మార్షల్ ఆర్ట్స్ నో ప్రదర్శించారు. ఈ సందర్భంగా అకాడమీ విద్యార్థుల ప్రతిభను మున్సిపల్ కమిషనర్ ప్రశంసించారు.ఈ కార్యక్రమంలో సంరక్షణ సమితి ఉపాధ్యక్షుడు సుధాకర్ నాయుడు, సమితి సోషల్ మీడియా కన్వినర్ శివ, మునిసిపల్ సిబ్బంది, సాయి అకాడమీ విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## మాంసపు దుకాణాలు తెరవకూడదు

ప్రజాభూమి, పులివెందుల



అక్టోబర్ 2 గాంధీ జయంతి పురస్కరించుకొని మాంసపు దుకాణాలు తెరవకూడదని మున్సిపల్ కమిషనర్ రాముడు అన్నారు.జిల్లా కలెక్టర్ ఆదేశా ల మేరకు గాంధీ జయంతి రోజు పులివెందుల పురపాలక సంఘం పరిధిలోని అన్ని జంతువధ శాలలు, మటన్, చికెన్, చేపలు విక్రయ దుకాణా లు, నాన్ వెజ్ టిఫిన్ సెంటర్లు, రెస్టారెంట్లు, హొటల్స్ తప్పనిసరిగా మూసి వెయ్యాలని ఆయన ఆదేశించారు. నిబంధనలు అతిక్రమించి మూసివే యని దుకాణ యజమానులపై మున్సిపల్ చట్టము ప్రకారము చర్యలు తీసుకుంటామని కమిషనర్ రాముడు హెచ్చరించారు.


## త్రిపుర సుందరీ దేవి అలంకరణలో మాలే గంగమ్మ తల్లి

ప్రజాభూమి,పులివెందుల



పులివెందుల మున్సిపాలిటీ పరిధిలోని బ్రాహ్మణ పల్లి గ్రామంలో మా లే గంగమ్మ దేవాలయంలో దసరా శరన్నవరాత్రుల ఉత్సవాలు శనివారం ఘనంగా గ్రామ ప్రజల ఆధ్వర్యంలో నిర్వహిం చారు. ఆరవ రోజున అమ్మవారికి అభిషేకం ప్రత్యేక పూజలు, కుంకుమార్చన కార్యక్రమాన్ని నిర్వహిం చారు.అమ్మవారు త్రిపుర సుందరీ దేవి అలంకర ణలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా అమ్మవారికి భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించా రు. ఆలయ కమిటీ సభ్యులు ఏర్పాటు చేసిన తీర్థప్రసాదాలను వారు అందుకున్నారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా దసరా ఉత్సవాల్లో భాగంగా అమ్మవారు రోజు ఒక అవతారంలో ప్రజలకు దర్శనం ఇవ్వడం జరుగుతుందన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన తులసి రెడ్డి



ప్రజాభూమి, పులివెందుల

పులివెందుల పట్టణం లోని శ్రీకర్ ఫంక్షన్ హాల్ లో శివ చరణ్ రెడ్డి సాయి సృజనల వివాహం శాస్త్రోక్తంగా, వైభవంగా జరిగింది. అలాగే ఏఎంఏ కళ్యాణ మండపం శ్రీలక్ష్మి,ప్రభాస్‌ల వివాహం ఘనంగా జరిగింది.రాజ్యసభ మాజీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి వధూవరులను ఆశీర్వ దించారు.ఈ సందర్భంగా తులసి రెడ్డి మాట్లాడు తూ మానవ సంబంధాలలో భార్యాభర్తల సంబం ధం అతి పవిత్రమైనదని, ప్రధానమైనదని అన్నారు.ఈ బంధానికి వివాహం చట్టబద్ధత, సామాజిక భద్రత కల్పిస్తుందన్నారు.వివాహ వేడుకలో కాంగ్రెస్ నాయకులు శ్రీయుతులు అమర్ నాథ్ రెడ్డి, ఉత్తన్న, బండారు వెంకటేశు, చిన్న కోట్ల నాగరాజు, భాషా, నూర్ భాషా తదితరులు పాల్గొన్నారు

## వైయస్ భాస్కర్ రెడ్డి ని కలిసిన గ్రూప్ ఆఫ్ టెంపుల్ చైర్మన్ సుధీకర్ రెడ్డి

ప్రజాభూమి, పులివెందుల



పులివెందులవైకాపా పార్టీ ఇంచార్జ్ వైయస్ భాస్కర్ రెడ్డి ని హైదరాబాదులో తన నివాసం లో శనివారం పులివెందుల గ్రూప్ ఆఫ్ టెంపుల్ చైర్మన్ చింతకుం ట సుదీకర్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగావైయస్ భాస్కర్ రెడ్డి ఆరోగ్య విషయాలు అడిగి తెలుసుకున్నారు. పులివెం దుల రాజకీయ పలు విషయాలను ఆయన తో చర్చించారు. అనంతరం వైయస్ భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా నియోజక వర్గాల వ్యాప్తంగా వైసిపి పార్టీ అభివృదే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ పనిచేసే రాబోవు రోజులలో మళ్లీ జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రి ని చేసే విధంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, వైసిపి పార్టీని నమ్ముకున్న వారికి ప్రతి ఒక్కరికి పార్టీ అండదండలు ఉంటాయని తెలియజేశారు.

## వాసవి మాత “శ్రీ త్రిపుర సుందరీ దేవి” అలంకార దర్శనం

ప్రజా భూమి ఒంటిమిట్ట:



వాసవి కన్యకాపరమేశ్వరి దేవి నవరాత్రుల సందర్భంగా, ఒంటిమిట్టలోని శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి ఆలయంలో ఆరవ రోజు మాత “శ్రీ త్రిపుర సుందరీ దేవి” అలంకారంలో భక్తులకు దర్శనమిస్తుంది. భక్తజనం అధిక సంఖ్యలో తరలివచ్చి అమ్మవారి దర్శనాన్ని పొందుతున్నారు రాత్రి 9 గంటలకు మంత్ర పుష్పంతో పాటు దశ హారతులు, మంగళహారతి వైభవంగా నిర్వహించనున్నారు. అనంతరం తీర్థ ప్రసాద వినియోగం ఏర్పాటు చేయబడుతుంది. ఆలయ పరిధిలో శుభ్రత, భద్రత ఏర్పాట్లతో కూడిన ఏర్పాట్లు ఆలయ కమిటీచే సమర్థవంతంగా చేపట్టబడ్డాయి భక్తులు సమయానికి విచేసి అమ్మవారి కృపకు పాత్రులవ్వవలసిందిగా నిర్వాహకులు కోరారు.

## సూపర్ సేవింగ్స్ పై అవగాహన పెంచుకోవాలి- ఏపిఎం వెంకటేశ్వర రావు



ప్రజాభూమి, వేంపల్లె

సూపర్ జీఎస్టీ 2.0, సూపర్ సేవింగ్స్ పై అవగాహన పెంచుకో వాల్సిన అవసరం ఉందని వేంపల్లె మండల సమాఖ్య అసిస్టెంట్ ప్రాజెక్ట్ మేనేజర్(ఏపిఎం) వెంకటేశ్వర రావు సూచించారు. శనివారం స్థానిక వెలుగు కార్యలయం వద్ద సూపర్ జీఎస్టీ, సూపర్ సేవింగ్స్ పై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం తగ్గించిన జీఎస్టీతో పాటు మాదకద్రవ్య నియం త్రణ, మహిళలపై నేరాలు అరికట్టేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో అవగాహన కల్పించాలన్నారు. అలాగే ఐసిడిఎస్ సూపర్వైజర్ డా.స్వర్ణలత మాట్లాడుతూ మాదకద్రవ్యాలు, మత్తు పదార్థాల నివారణతో పాటు మహిళలపై నేరాలు అరికట్టడం, భద్రత కల్పించడం తదితర అంశాలను వివరించారు. ఈ కార్యక్రమంలో ఆయా సిబ్బంది, పాల్గొన్నారు.

## ఎన్నికల సంఘం వ్యవహార శైలి మార్చుకోవాలి

### కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు ఎన్.డి విజయ జ్యోతి

ప్రజాభూమి పోరుమామిళ్ల :



భారతీయ జనతా పార్టీతో కుమ్మక్కై ఓట్లు దొంగతనానికి పాల్పడిన కేంద్ర ఎన్నికల సంఘం వ్యవహార శైలి మార్చుకోవాలని ఆమె డిమాండ్ చేశారు శనివారం లక్ష సంతకాల సేకరణలో భాగంగా ఏఐసీసీ మరియు రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిలా రెడ్డి ఆదేశాల మేరకు ఈరోజు పోరుమామిళ్ల పట్టణంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర పిసిసి సభ్యులు మరియు పోరుమామిళ్ల మండల అధ్యక్షులు అన్వర్ ఆధ్వర్యంలో సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించడం జరిగిందిఈ సందర్భంగా జిల్లా అధ్యక్షురాలు ఎన్.డీ. విజయ జ్యోతి మాట్లాడుతూ కేంద్ర ఎన్నికల సంఘం ఓటర్ల జాబితాలో అవకతవకలు సృష్టించి భారతీయ జనతా పార్టీతో కుమ్మక్కై అనేక రకాలుగా ఓట్ల చోరీకి పాల్పడుతుందని వారు హెచ్చరించారు అంతేకాకుండా లోక్ సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ వేసిన ప్రశ్నలకు ఎన్నికల సంఘం దగ్గర ఎలాంటి సమాధానం లేదని, ఎన్నికల సంఘానికి ప్రశ్నలు వేస్తుంటే భారతీయ జనతా పార్టీ ఉలిక్కిపడటం హాస్యాస్పదంగా ఉందని,ఇలాంటి పరిణామాలన్నీ భారతీయ జనతా పార్టీకి ఎన్నికల సంఘానికి ఉన్న దోస్తీని తేటతెల్లం చేశాయని కాబట్టి భారతీయ జనతా పార్టీ దేశాన్ని పరిపాలించే హక్కు కోల్పోయిందని రాజ్యాంగబద్ధ , స్వయం ప్రతిపత్తి కలిగిన ఎన్నికల సంఘం వైఖరి భారత రాజ్యాంగానికి తీరని మచ్చ అని వారు ఆవేదన వ్యక్తం చేస్తూ ఇద్దరు కూడా నివసించలేని ఒక ఇంట్లో కర్ణాటకలో ఏకంగా 80 మంది పేరున ఓటర్ లిస్ట్ తయారు చేయడం, ఒకే వ్యక్తి రెండు లేదా మూడు రాష్ట్రాలలో ఓటు హక్కును కలిగి ఉండడం భారత ఎన్నికల సంఘం యొక్క దిగజారుడుతనానికి నిదర్శనమని వారు పేర్కొన్నారు. ఓట్ల చోరీతో ఏకంగా మూడుసార్లు గద్దెనెక్కిన బిజెపి పార్టీ భారత ప్రజలకు క్షమాపణ చెప్పాలని వారు డిమాండ్ చేశారు అంతేకాకుండా మీడియా సమావేశంలో విలేకరులు కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు విజయ జ్యోతి ని పోరుమామిళ్ల లో జరుగుతున్న రోడ్డు గురించి ఎందుకు మేడం రోడ్డుకు అనుమతి వచ్చినప్పుడు 90 అడవులు వెడల్పు అన్నారు మళ్లీ వైయస్సార్ ప్రభుత్వంలో దానిని 80 అడుగులు ఇప్పుడేమో కూటమి ప్రభుత్వం మళ్లీ దానిని 80 అడుగుల నుంచి 72 అడుగులకు కుదించడం ఎంతవరకు సమంజసమని వారు ప్రశ్నించగా ఆమె మీడియా వారితో రోడ్డు సమస్య గురించి ఇంతకు ముందు కడపకు వచ్చినప్పుడు సీఎం కి లెటర్ రూపంలో పంపించాను అప్పుడు రోడ్డుపై స్పందించి రోడ్డు పనులు మొదలుపెట్టారు ఇప్పుడు కూడా రోడ్డు వెడల్పు లు ఎంత మేరా ఉంటే అంతమేరా పనులు చేసే విధంగా అధికారుల దృష్టికి తీసుకువెళ్తానని ప్రతిపక్ష పార్టీ పాత్రలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు అయినందున కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లి ప్రజలందరికీ ఇబ్బందులు కలగకుండా చేస్తామని వారు కూడా చర్యలు తీసుకోకపోతే చేసేంతవరకు పోరాడుతామని ఈ సందర్భంగా మీడియాకు తెలిపారు సంతకాల సేకరణ కార్యక్రమంలో పీసీసీ సభ్యులు మరియు పోరమామిళ్ల మండల పార్టీ అధ్యక్షుడు అన్వర్, బద్వేల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులు పుల్లూరు భాష, బి.కోడూరు మండల పార్టీ అధ్యక్షుడు గుర్రప్ప, కాశినాయన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పుల్లూరు పెద్ద ఖాజావల్లి, కాంగ్రెస్ పార్టీ నాయకులు బండి బాలసుబ్బయ్య, బుడిగి శ్రీనివాసులు, కార్యకర్తలు నాగరాజు, సోహెల్, ముజ్జు , సమీర్ ,రిజ్వాన్ , నాయబ్ రసూల్ తదితరులు పాల్గొన్నారు

## స్మార్ట్ రేషన్ కార్డు పంపిణీలో గందరగోళం

### స్మార్ట్ రేషన్ కార్డుల తంటా !! అన్ని సచివాలయాలు తిరగాలంట!!!

### లబ్ధిదారులను విసుక్కుంటున్న సచివాలయ ఉద్యోగులు

### వాలంటీర్ లు ఉంటే బాగుండు !!

ప్రజాభూమి, పులివెందుల



స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీలో గందరగోళం నెల కొంది. వాలంటీర్ లు ఉండి ఉంటే ప్రభుత్వం ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకం ఇంటి ముంగిటికి చేరేవని, వాలంటీర్ లేని లోటు ఇప్పుడు స్పష్టంగా కనబడు తుందని, సచివాలయం ఉద్యోగులు ఏదైనా సమస్యపై అడిగితే విసుక్కుంటున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. రేషన్ కార్డు లబ్ధిదారులకు ప్రభుత్వం డిజిటల్ స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ మొదలెట్టింది. అయితే కొన్ని సచివాలయాల ఉద్యోగులు లబ్ధిదారుల ఇంటి వద్దకు వచ్చి స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేస్తుండగా, కొంతమంది సచివాలయ ఉద్యోగులు తమకు అధికారులు ఇంటి వద్ద పంపిణీ చేయమని చెప్ప లేదని అందుకు సచివాలయం వద్దనే పంపిణీ చేస్తున్నా మని చెబుతున్నారు. అలాగే సచివాలయాలలో ఆధార్ కార్డు ఇస్తేనే స్మార్ట్ కార్డు పంపిణీ చేస్తామని చెబుతున్నప్పటికీ, మరికొందరు రేషన్ కార్డు జిరాక్స్ లేకుండానే స్మార్ట్ కార్డ్ పంపిణీ చేస్తున్నారు. దీంతో సచివాలయానికి జిరాక్స్ ఆధార్ కార్డు తీసుకురాని లబ్ధిదారులు తిరిగి ఇంటికి వెళ్ళవ లసిన పరిస్థితి నెలకొంది. స్మార్ట్ రేషన్ కార్డ్ పంపిణీ లో గందరగోళం జరుగుతుందని ప్రజలు అంటున్నా రు. మరికొందరు రేషన్ డీలర్లు స్మార్ట్ కార్డులు పంపిణీ చేస్తున్నట్లు సమాచారం. ఇదిలా ఉంటే వార్డులవారిగా స్మార్ట్ రేషన్ కార్డులు రాకపోవ డంతో తమ కార్డు ఎక్కడ ఉందో వెతికే పనిలో లబ్ధిదారులు అన్ని సచివాలయాలు చుట్టూ ప్రదక్షి ణలు చేస్తున్నారు. దీంతో లబ్ధిదారులు సచివాల యాలకు క్యూ కడుతుండడంతో ప్రజలకు సమాధా నాలు చెప్పలేక సచివాలయ ఉద్యోగులు ప్రజలపై కోప్పడుతున్నారు. సచివాలయాలలో కార్డులు కనపడకపోవడంతో ఒకటో తేదీ బియ్యం పంపిణీ లో తమకు బియ్యం వస్తాయో రావో అని పేద ప్రజలు అయోమయ స్థితిలో పడ్డారు. ఇప్పటికైనా అధికారులు చొరవ తీసుకొని స్మార్ట్ రేషన్ కార్డులు లబ్ధిదారుల ఇంటి ముంగిటకు చేర్చే విధంగా చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

## ఈ పంట నమోదుపై సమీక్ష సమావేశం

ప్రజాభూమి, పులివెందుల



ఉద్యాన శాఖ , ఆంధ్రప్రదేశ్ సూక్ష్మ నీటి సాగు పథకం వారి ఆధ్వర్యంలో పులివెందుల ఎంపీడీవో కార్యాలయం సభ భవనంలో శనివారం పులివెందు ల, లింగాల, వేముల మండలాలలో పనిచేస్తున్నటు వంటి రైతు సేవా కేంద్రం సిబ్బందికి ఉద్యాన శాఖ ప్రగతి పైన , ఈ పంట నమోదు పైన సమావేశం నిర్వహించడం జరిగినది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా జిల్లా ఉద్యాన అధికారి సతీష్, ఏపీఎంఐపి ప్రాజెక్ట్ డైరెక్టర్ వెంకటేశ్వర్ రెడ్డి, లు పాల్గొన్నారు. ఈ సందర్భంగాఏపీఎంఐపి ప్రాజెక్ట్ డైరెక్టర్ వెంకటేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ డ్రిప్పుకు సంబంధించి రైతు సేవా కేంద్రాల వారీగా ఇచ్చిన లక్ష్యాలను పూర్తి చేయాలని, 5 ఎకరాల లోపు ఉన్న ఎస్సీ, ఎస్టీ రైతు సోదరులకు 100% రాయితీతో 2 లక్షల 18 వేల వరకు అలాగే చిన్న, సన్నకారు రైతులకు 90% సబ్సిడీతో రెండు లక్షల 18 వేల వరకు రాయితీ ఇవ్వడం జరుగు తుందని ఆయన తెలిపారు. ఐదు ఎకరాల నుండి 10 ఎకరాలు లోపు ఉన్న రైతు సోదరులకు 90% సబ్సిడీతో 3,46,000 వేల వరకు, పది ఎకరాల పైన ఉన్న రైతు సోదరులకు 50 శాతం రాయితీతో నాలుగు లక్షల వరకు సబ్సిడీ ఇవ్వడం జరుగు తుందని తెలియజేశారు. అనంతరం జిల్లా ఉద్యాన అధికారి సతీష్ మాట్లాడుతూ ఉద్యాన శాఖలో కొత్తగా ఉద్యాన పంటలు నాటుకునే రైతు సోదరు లకు దానిమ్మ, సీతాఫలం, డ్రాగన్ ఫ్రూట్, నేరేడు వంటి పంటలకు రైతు లకు రాయితీ ఇవ్వడం జరుగుతుందని తెలియజేశారు. రైతు సేవ కేంద్రం వారీగా ఈ పంట నమోదు యొక్క పురోగతిని రైతు సేవా కేంద్రం సహాయకులను అడిగి తెలుసుకు న్నారు. ప్రస్తుతం తుఫాన్ హెచ్చరికల నేపథ్యంలో అరటిలో సిగటోక ఆకు మచ్చ తెగులు కు చేపట్టవలసిన నివారణ చర్యలను రైతు సేవా కేంద్రం సిబ్బందికి వివరించారు . ఈ కార్యక్రమంలో ఏపీఎంఐపీ ఎమ్ఐ ఇంజనీర్ శ్రీనివాసులు , పులివెందుల ఉద్యాన అధికారి రాఘవేంద్ర రెడ్డి , రైతు సేవ కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.

## కిరాణా దుకాణాల్లో తగ్గని జీఎస్టీ ధరలు..!

### వినియోగదారుల దుస్థితిని పట్టించుకోని వ్యాపారులు - నిర్వీర్యమైన అధికార యంత్రాంగం

ప్రజాభూమి ఒంటిమిట్ట:



కేంద్ర ప్రభుత్వం నిత్యావసర వస్తువులు అందరికీ అందుబాటులో ఉండాలనే లక్ష్యంతో ఇటీవల జీఎస్టీ ధరలను తగ్గించింది. ఈ నూతన ధరలు ఈ నెల 22వ తేదీ నుండి అమలులోకి రాగా, కిరాణా దుకాణాల్లో మాత్రం ఇప్పటికీ పాత రేట్లే వసూలు చేస్తున్నారు వినియోగదారులు ధరల గురించి ప్రశ్నిస్తే, వ్యాపారులు “పాత స్టాక్” అన్న పేరుతో అధిక ధరలకు వస్తువులు విక్రయిస్తున్నారు. దీనివల్ల గ్రామీణ ప్రజలు తీవ్రంగా నష్టపోతున్నారు. కేవలం కిరాణా దుకాణాలే కాకుండా, ఇతర వ్యాపారులు సైతం జీఎస్టీ విధానాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేస్తూ, గిరాకీలను మోసం చేస్తున్నారు అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో వ్యాపారులకు ఇది ఇష్టారాజ్యంగా మారింది. జీఎస్టీ అమలులోకి వచ్చి నాలుగు రోజులు గడిచినా, దుకాణాల్లో జీఎస్టీ అమలుపై ఎటువంటి స్పష్టమైన పట్టికలు లేకుండా విక్రయాలు జరుగుతుండటం ఆందోళన కలిగిస్తోంది సామాన్య ప్రజలకు ప్రభుత్వం నిర్దేశించిన ధరలే అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని, సత్వరంగా అధికారుల పర్యవేక్షణను బలోపేతం చేయాలని ఒంటిమిట్ట,సిద్ధవటం మండల ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

## కొత్త జీఎస్టీ చార్జీలతో సామాన్య ప్రజలకు ఎంతో మేలు

### మున్సిపల్ కమిషనర్ రాముడు

ప్రజాభూమి, పులివెందుల



కేంద్రప్రభుత్వం ప్రవేశపెట్టిన కొత్త జీఎస్టీ చార్జీల అమలుతో సామాన్య ప్రజలకు ఎంతో మేలు చేకూరుతుందని మున్సిపల్ కమిషనర్ రాముడు అన్నారు.శనివారం స్థానిక మున్సిపల్ కార్యాల యంలోని సభా భవనంలో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశానుసారం సూపర్ జీఎస్టీ,సూపర్ సేవింగ్స్ గురించి మున్సిపల్ కమిషనర్ డి రాముడు మెప్మ సిబ్బంది కి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అర్బన్ సీఐ సీతారామిరెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ సామాన్య ప్రజలకు అవసరమైన వస్తువులపై కేంద్ర ప్రభుత్వము 18 శాతం ఉన్న జీఎస్టీ ని ఐదు శాతం వరకు తీసుకొ చ్చిందని, దీనివల్ల ప్రజలకు చాలావరకు వస్తువుల తగ్గుతాయన్నారు. నిత్యవసర సరుకులతో పాటు గృహోపకరణాలు దుస్తులు తదితర రోజు ఉపయో గించే వస్తువులు తక్కువ ధరలకు అందుతాయి అన్నారు. కావున మెప్మా సిబ్బంది ఈ విషయాన్ని డ్వాక్రా మహిళలకు సమావేశాలను ఏర్పాటు చేసి తెలియజేయాలన్నారు. అలాగే సీఐ సీతారాంరెడ్డి మాట్లాడుతూ మాదక ద్రవ్యాలు, గంజాయి తదితర మత్తు పదార్థాల వల్ల జీవితాలతో పాటు సంసారా లు కూడా రోడ్డున పడే అవకాశం ఉందని, మత్తు పదార్థాలకు దూరంగా ఉండే విధంగా ప్రజలకు అవగాహన కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఏ. సి.టి. వో.స్వరాజ్యం, మెప్మా సి. ఎమ్. ఎమ్.నాగలక్ష్మి, మెప్మా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఇతిహాసాలు సంస్కారాలకు మూలాలు

ప్రజాభూమి పోరుమామిళ్ల :



ఇతిహాసాలైనా రామాయణ మహాభారతాల కథలు సంస్కారాలకు మూలాలని నైతిక విలువలకు ఆదర్శాలకుమూల కేంద్రాలని వాటిని చిన్నారుల్లోకి తీసుకెళ్లాలని అప్పుడే వారు గొప్ప వ్యక్తులుగా తయారవుతారని కడప జిల్లా టీటీడీ హిందూ ధర్మ ప్రచార పరిషత్ సభ్యులు తుపాకుల శ్రీనివాసులు అన్నారు టీటీడీ ధర్మ ప్రచార పరిషత్ అన్నమయ్య కడప జిల్లాల సంయుక్త కోఆర్డినేటర్ డాక్టర్ టి గోపి బాబు ఆధ్వర్యంలో మండలంలోని రెడ్డి కొట్టాల ఎస్టీ కాలనీ శ్రీ రామాలయంలో ధార్మిక కార్యక్రమాలలో భాగంగా సెప్టెంబరు 23వ తేదీ మంగళవారం నుంచి 27వ తేదీ శనివారం వరకు భజనలతోపాటు రామాయణం, మహాభారతం, భగవద్గీత ఉపన్యాసాలతో పాటు కుంకుమ పూజ కూడా భక్తిశ్రద్ధలతో నిర్వహించడం జరిగిందని దేవాలయ కమిటీ కార్యదర్శులు వరలక్ష్మి ఆదిలక్ష్మి తెలిపారు తీర్థ ప్రసాదాలతో పాటు కావలసిన ఏర్పాట్లన్నీ కమిటీ సభ్యులు మూల రవీంద్రబాబు మరియు చెన్నరాయుడు ఏర్పాటు చేశారు భజన మండలి సభ్యులైన చెన్న కృష్ణయ్య, తిరుపతయ్య, రాధిక, నాగమ్మ, రమణమ్మ, లక్ష్మీ మాధవి, రవళి, భారతి మరియు గ్రామ భక్తులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేసిన ఆర్డిఓ, మాజీ పట్టణ అధ్యక్షుడు

ప్రజాభూమి, పులివెందుల



పులివెందుల మునిసిపాలిటీ పరిధిలోని వెలమ వారిపల్లి గ్రామంలో స్మార్ట్ రేషన్ కార్డ్ పంపిణీ కార్యక్రమం అధికారులు శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆర్డీవో చిన్నయ్య, మాజీ పట్టణ అధ్యక్షుడు బ్రాహ్మణపల్లి వెంకట్రామి రెడ్డి హాజరై ప్రజలకు స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ చేశారు. పులివెందుల మాజీ పట్టణ అధ్యక్షులు మద్దూరి వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ స్మార్ట్ రేషన్ కార్డులతో లబ్ధిదారులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా, త్వరితగతిన రేషన్ సరుకు లు పొందే అవకాశం కలుగుతుంది అన్నారు. ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తోంది అన్నారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి అనేక కార్యక్రమాలను చేపట్టి ప్రజలందరికీ అండగా కూటమి ప్రభుత్వం ఉంటుంది అన్నారు. అంతకు ముందుగా కూటమి నాయకులు వారికి ఘనస్వా గతం పలికి దుష్యాల్వాలతో, పూలహారాలతో సత్కరించారు.ఈకార్యక్రమంలో కూటమి నాయకులు, అధికారులు ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## పర్యాటక రంగం ప్రధానమైన రంగం

### - ఏపీసీసీ ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ ఎన్. తులసి రెడ్డి

ప్రజాభూమి, చక్రాయపేట



పర్యాటక రంగం ప్రధానమైన రంగమని, ఈ రంగాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మరింత ప్రోత్సహించాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని రాజ్యసభ మాజీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి అన్నారు. ప్రపంచ పర్యాటక దినం సందర్భంగా ప్రముఖ పుణ్యక్షేత్రం, పర్యాటక కేంద్రం అయిన కడప జిల్లాలోని గండి క్షేత్రాన్ని కాంగ్రెస్ పార్టీ నాయకులు శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా తులసి రెడ్డి మాట్లాడుతూ పర్యాటకం పై అవగాహన కల్పించేందుకు ఐక్య రాజ్యసమితి సెప్టెంబర్ 27 ను ప్రపంచ పర్యాటక రోజుగా 1980 సం,,లో ప్రకటించింది అని అన్నారు. సామాజిక, రాజకీయ, సాంస్కృతిక, ఆర్థిక రంగాల మీద పర్యాటక రంగం ఎక్కువ ప్రభావం చూపుతుందన్నారు. వివిధ దేశాలు, రాష్ట్రాలు, ప్రాంతాల మధ్య అనుబంధాలు పెంచడంలో పర్యాటకం పాత్ర గణనీయంగా ఉంటుందన్నారు. కడప జిల్లాలో గండికోట, సిద్ధవటం కోట, గండి క్షేత్రం, ఒంటిమిట్ట కోదండ రామస్వామి దేవాలయం, అమీన్ పీర్ దర్గా, దేవుని కడప దేవాలయం, బ్రహ్మంగారిమఠం, సంగమేశ్వర దేవస్థానం, లంకమల్ల అభయారణ్యం, పుష్పగిరి ఇలా ఎన్నో పర్యాటక కేంద్రాలు ఉన్నాయన్నారు. వీటికి తగిన ప్రచారం, వసతులు ప్రభుత్వం కల్పించాలని తులసి రెడ్డి అన్నారు. పులివెందుల నియోజకవర్గంలో ఉన్న గండి క్షేత్రం శ్రీ వీరాంజనేయ స్వామి దేవాలయం అతి పురాతన ఆలయం అని, పవిత్ర పాపాగ్ని నది తీరాన, శేషాచల కొండల మధ్య ప్రకృతి అందచందాలతో ఉంటుందన్నారు. ప్రతి పర్యాటక ప్రేమికుడు సందర్శించాల్సిన ప్రదేశం అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పార్టీ అమర్నాథ్ రెడ్డి, ఉత్తన్న, వెంకటేశు, నాగరాజు, భాషా తదితరులు పాల్గొన్నారు.

## ప్రకృతి సిద్ధమైన ఆహారమే ఆరోగ్యానికి పునాది - బీజేపీ నేత డా.చంద్రప్ప

ప్రజాభూమి ప్రతినిధి - శ్రీకాళహస్తి



ప్రకృతి సిద్ధమైన సహజ ఆహారాల అవసరం నేటి సమాజానికి ఎంతైనా ఉందని బీజేపీ తిరుపతి జిల్లా మాజీ అధ్యక్షులు చంద్రప్ప తెలిపారు. శ్రీకాళహస్తి మండలం కాపు గున్నేరి గ్రామంలో తేజోరస సంస్థ ఆధ్వర్యంలో ఆహారోగ్యం పేరుతో గ్రామ ప్రజలకు శనివారం నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సదస్సులో ప్రకృతి సిద్ధమైన ఆహారంతో ఆరోగ్యం, రుచి ఎలా వస్తాయి అనే అంశం పై నిపుణులు విశ్లేషణాత్మకంగా వివరించారు. ఈ సందర్భంగా చంద్రప్ప మాట్లాడుతూ మన సమాజం సాంకేతికంగా ఎదుగుతున్నప్పటికీ, ఆరోగ్య పరంగా మరింత ముందుకు వెళ్లాల్సిన అవసరం ఉందన్నారు. మార్కెట్‌లో లభిస్తున్న ప్రాసెస్డ్ ఫుడ్స్ వల్ల అనేక వ్యాధులు పెరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో సహజమైన సాంప్రదాయ ఆహారపు అలవాట్లను మళ్లీ ఆచరించడం తప్పనిసరి అని అన్నారు. తన చిన్న వయసులోనే ఆహారోగ్యం ఉత్పత్తులను ప్రారంభించి ప్రజారోగ్యం కోసం కృషి చేస్తున్న కీర్తిను ఆయన అభినందించారు. ఇలాంటి యువత సమాజానికి మార్గదర్శకులు కావాలి అని అన్నారు. సదస్సులో పాల్గొన్న ఔత్సాహికులు, వినియోగదారులు అడిగిన సందేహాలకు కీర్తితో పాటు ఇతర డైటీషియన్లు సమగ్రమైన సమాధానాలు ఇచ్చారు. సహజ ఆహారం ద్వారా శారీరక, మానసిక ఆరోగ్యం ఎలా సాధించవచ్చో వివరణాత్మకంగా వివరించారు. స్థానిక మాజీ సర్పంచ్ జగదీశ్వరరెడ్డి, తేజోరస ఫౌండర్ సంగటి విష్ణు, కీర్తి, ఆహారోగ్యం క్లినికల్ డైటీషియన్ లు డా.పూజిత, భాగ్యరేఖ, గోవర్ధన్, అనూష, ఆశ్రీత, యోగ గురువు సిద్దమ్మ లు డా.చంద్రప్పని మర్యాద పూర్వకంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కాపుగున్నేరి గ్రామ పెద్దలు, ప్రజలు, మహిళలు, యువత విస్తృతంగా తదితరులు పాల్గొన్నారు...

## పవర్ ఆఫ్ ఉమెన్ అవార్డ్ 2025 గ్రహీత ఆర్.కె.విమల




ప్రజాభూమి ప్రతినిధి - తిరుపతి
తిరుపతి వేదికగా హొటల్ రెగాలియాలో ఎవర్‌గ్రీన్ 8వ వార్షికోత్సవం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా పవర్ ఆఫ్ ఉమెన్ అవార్డ్స్ - 2025 కార్యక్రమం నిర్వహించారు. విద్య, వైద్యం, అందం, ఆరోగ్యం వంటి రంగాల్లో విశేష కృషి చేస్తున్న మహిళలకు అవార్డులు ప్రదానం చేశారు. ఈ వేడుకలో ఆర్.కె. గ్రూప్ ఆఫ్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ డైరెక్టర్ ఆర్.కె. విమల, విద్యా అవార్డు అందుకున్నారు. ఉపాధ్యాయురాళ్లు కూడా అవార్డులు అందుకున్నారు. ఎస్. రూప, బి.స్వప్న - ప్రైమరీ టీచర్, బి.మయూరి - హై స్కూల్ టీచర్, సి.వినయశ్రీ, కూచిపూడి ఆర్టిస్ట్, ఈ సందర్భంగా ఆర్.కె. గ్రూప్ ఆఫ్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ చైర్మన్ డాక్టర్ ఆర్.కె. రెడ్డి మాట్లాడుతూ..మహిళలు ప్రతి రంగంలోనూ ప్రతిభ కనబరుస్తున్నారు. వారి కృషికి ఇచ్చే గుర్తింపులు మరింత మంది మహిళలకు ప్రేరణనిస్తాయి. విద్యా రంగంలో మా సంస్థ ఉపా ధ్యాయుల సాధన ఈ అవార్డుల ద్వారా వెలుగులోకి రావడం ఆనందకరం అని పేర్కొన్నారు. నిర్వాహకులు మహేష్ మాట్లాడుతూ మహిళల పాత్ర సమాజ అభివృద్ధికి మూల స్థంభమని ఇటువంటి అవార్డులు వారికి ఉత్తేజం కలిగిస్తాయని అన్నారు. అవార్డు ప్రదానం చేస్తున్న పసుపులేటి శివ ప్రసాద్ మాట్లాడుతూ..దేశ నిర్మాణంలో స్త్రీల బాధ్యత వినలేని తెలిపారు. స్త్రీ మూర్తి లేనిదే మానవ మనుగడ లేదు అన్ని తెలిపారు...

## డప్పు కళాకారుల సంఘం జిల్లా మహాసభలను జయప్రదం చేయండి



ప్రజా భూమి ప్రతినిధి - శ్రీకాళహస్తి
29వ తేదీన శ్రీకాళహస్తిలోని మహేష్ కళ్యాణ సదన్ వేదికగా జరిగే డప్పు కళాకారుల సంఘం తిరుపతి జిల్లా ప్రప్రధమ మహా సభలను జయప్రదం చేయాలని ఆ సంఘం జిల్లా అధ్యక్షులు పెంచలయ్య విజ్ఞప్తి చేశారు. స్థానిక పుచ్చలపల్లి సుందరయ్య భవన్ లో శనివారం డప్పు కళాకారుల సంఘం జిల్లా విస్తృత స్థాయి సమావేశం జరిగింది. ఈ సందర్భంగా మహాసభల కరపత్రాలను ఆవిష్కరించారు. రాష్ట్ర స్థాయి ముఖ్య నేతలు హాజరుకానున్న ఈ సమావేశాల్లో డప్పు కళాకారుల సమస్యల పరిష్కారం పై భవిష్యత్తు ఉద్యమ కార్యాచరణను రూపొందించనున్నట్లు పెంచలయ్య తెలిపారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న డప్పు కళాకారులు పెద్ద సంఖ్యలో హాజరై మహా సభలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. సంఘం జిల్లా గౌరవాధ్యక్షులు అంగేరి.పుల్లయ్య, సంక్రాంతి వెంకటయ్య, గెడి.వేణు, గంధం మణి, రాపూరు.సుబ్రమణ్యం తదితరులు పాల్గొన్నారు...

## వైసీపీ జిల్లా పబ్లిసిటీ సెక్రటరీగా ఓడూరు ఉజ్వలరెడ్డి



ప్రజాభూమి ప్రతినిధి - వరదయ్యపాలెం
తిరుపతి జిల్లా వరదయ్యపాలెం మండలానికి చెందిన వైఎస్ఆర్సిపి నేత ఓడూరు ఉజ్వలరెడ్డిని జిల్లా పబ్లిసిటీ సెక్రటరీగా నియమిస్తూ వైఎస్ఆర్సిపి తాడేపల్లి కేంద్ర కార్యాలయం పత్రిక ప్రకటన విడుదల చేసింది. ఈ నియామకం మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు జరిగినట్లు అందులో పేర్కొంది. ఈ నియామకం పట్ల ఉజ్వలరెడ్డి మాట్లాడుతూ మొదటగా పార్టీ అధ్యక్షుడు మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డికి నా హృదయ పూర్వక కృతజ్ఞతలు వైసిపి రీజినల్ కోఆర్డినేటర్ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డికి రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డికి తిరుపతి జిల్లా వైసీపీ అధ్యక్షుడు భూమన కరుణాకర్ రెడ్డికి తిరుపతి పార్లమెంట్ సభ్యుడు మద్దెల గురుమూర్తికి సత్యవేడు వైసిపి సమన్వయకర్త నూక తోటి రాజేష్ కి నియోజకవర్గ వైసీపీ శ్రేణులు అందరికీ ఈ బాధ్యతను అప్పగించినందుకు కృతజ్ఞతలు తెలియజేసారు...

## ప్రపంచ పర్యాటక దినోత్సవంలో భాగంగా గాంధీ విగ్రహం నుండి మెసానికల్ గ్రౌండ్ వరకు 2 కె రన్

- జెండా ఊపి ప్రారంభించిన చిత్తూరు ఎంపి
- విజ్ఞాన, వినోద యాత్రలు శ్రమించి అలసిన వారికి ఉపశమనం కలిగిస్తుంది
- పర్యాటక రంగ అభివృద్ధి రాష్ట్రానికి అవసరం
- పర్యాటక రంగంతో పాటు సాంస్కృతిక కళల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కృషి
- మన ఆచార వ్యవహారాలు ప్రపంచ దేశాలను ఆకర్షిస్తున్నాయి. : చిత్తూరు ఎంపి







ప్రజాభూమిప్రతినిధి - చిత్తూరు
ప్రజలు, విద్యార్థులు తమ దయనందిన జీవితంలో ప్రతి రోజూ శ్రమించి అలసిపోతారని, వీరిలో విజ్ఞాన, వినోద యాత్రలు నూతన ఉత్సాహం నింపుతాయని చిత్తూరు ఎంపి దగ్గుమళ్ళ ప్రసాద్ రావు పేర్కొన్నారు. శనివారం ప్రపంచ పర్యాటక దినోత్సవం సందర్భంగా గాంధీ విగ్రహం నుండి మెసానికల్ గ్రౌండ్ వరకు 2కె మారథాన్ రన్ ను చిత్తూరు ఎంపి దగ్గుమళ్ళ ప్రసాద్ రావు జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం మెసానికల్ గ్రౌండ్స్ లో విద్యార్థులతో నిర్వహించిన సభలో ఎంపి ప్రసంగించారు. ఈ సందర్భంగా ఎంపి మాట్లాడుతూ విద్యార్థులు తమ చదువుల్లో, పెద్ద వారు వృత్తి, వ్యాపారం పరంగా తీరిక లేని జీవనం గడుపుతూ అలసిపోయి, విసుగెత్తిపోతుంటారని, వీరికి విజ్ఞాన, వినోద యాత్రలు నూతన ఉత్సాహం అందిస్తుందని తెలిపారు. టూరిజం అభివృద్ధి జరిగితే స్థానికంగా ఉపాధి కలుగుతుందని, ప్రజలకు, రాష్ట్రానికి ఆదాయం చేకూరుతుందన్నారు. ప్రపంచంలో స్విట్జర్లాండ్, న్యూజీలాండ్ లాంటి దేశాలతో పాటు మన దేశంలో కాశ్మీర్, కేరళ, గోవా లాంటి రాష్ట్రాలు కూడా పర్యాటక రంగం ద్వారా అధిక శాతం ఆదాయం పొందుతున్నదన్నారు. యాత్రలు చేయడం ద్వారా విద్యార్థులకు తరగతి గదులలో చదువుకున్న పాఠాలతో పాటు మరింత జ్ఞానం పొందవచ్చన్నారు. పర్యాటక శాఖ ద్వారా మన చారిత్రాత్మక కట్టడాలు, ఆలయాలు, తదితరాల గుర్తింపు, పరిరక్షణ, అభివృద్ధి చేసుకోవడం జరుగుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సాంస్కృతిక కళల అభివృద్ధి పరిరక్షణలో భాగంగా సెప్టెంబర్ 27న పర్యాటక దినోత్సవంతో పాటు సాంస్కృతిక దినోత్సవంగా గుర్తించిందన్నారు. పండుగలు, ప్రవర్తన సంస్కృతిలో భాగమని, మన ప్రవర్తనను బట్టి సంస్కృతిని అంచనా వేస్తారన్నారు. భారతదేశ సాంస్కృతిక కళలైన భరత నాట్యం, కూచిపూడి, కథకళి లాంటి కళల అభవృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తున్నదన్నారు. సంస్కృతి, సాంప్రదాయాలు దేశ ఔన్నత్యాన్ని చాటి చెప్తాయి..కళాఖండాలకు, చారిత్రాత్మక నిర్మాణాలకు, ప్రకృతి రమణీయతకు పెట్టింది పేరు భారతదేశం అని పేర్కొన్నారు. జిల్లా టూరిజం అధికారి నరేంద్ర మాట్లాడుతూ ప్రపంచంలో పర్యాటక ప్రదేశాల గుర్తింపు, పరిరక్షణ, చారిత్రక కట్టడాల పరిరక్షణ కొరకు ప్రపంచ పర్యాటక సంస్థ సెప్టెంబర్ 27 ను ప్రపంచ పర్యాటక దినోత్సవంగా గుర్తించడం జరిగిందన్నారు. విద్యార్థులు తమ చుట్టు పక్కల ప్రదేశాలలో ప్రముఖ ప్రదేశాలు, ఆలయాలను ప్రభుత్వం దృష్టికి తీసుకురావడం ద్వారా వాటి అభివృద్ధికి తోడ్పడవచ్చన్నారు. పరిశ్రమలతో పాటు పర్యాటక రంగ అభివృద్ధి జరిగితే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందన్నారు. అనంతరం 2కె రన్, ఎస్ఏ రైటింగ్, వక్తృత్వ పోటీలలలో గెలు పొందిన విద్యార్థులకు ఎంపి చేతుల మీదుగా ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్పోర్ట్ అథారిటీ అధికారి బాలాజీ, సమగ్ర శిక్షా ఏపిసి వెంకటరమణా రెడ్డి, ఎస్టేట్ ఎస్సి ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ బాబు, చిత్తూరు పట్టణ సి ఐ మహేశ్వర్, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## మసిపూసి మారేడు కాయ చేస్తున్నారా...?

- రైల్వే బఫర్ జోన్ లో లేఅవుట్ కి పర్మిషన్ ఎవరిచ్చారు..
- రైల్వే అధికారుల నుండి పర్మిషన్ కోసం మీరు ఎంత ఇచ్చారు..?
- నాయుడుపేటలో నాణ్యత ప్రమాణాల సంగతి ఏమిటి..
- మున్సిపల్ అధికారులు ధనానికి దాసోహమై రైల్వే బఫర్ జోన్లో లేఅవుట్ కి పర్మిషన్ ఇస్తారా..
- లేక అవినీతి ధనానికి దహన సంస్కారాలు చేసి నీతి, నిజాయితీ వైపు నిలబడి పర్మిషన్ ఇవ్వకుండా పకడ్బందీగా ఉండగలరా..





ప్రజాభూమి ప్రతినిధి - నాయుడుపేట
తిరుపతి జిల్లా నాయుడుపేటలోనీ చంద్రబాబు నాయుడు కాలనీ సమీపంలో రైల్వే బఫర్ జోన్ ప్రాంతాల్లో నూతనంగా వెంచర్ వేసి ప్రజలకు ప్లాట్లు అంట కట్టే యోజనలో యజమానులు. పంట పొలాలను నాశనంచేసి వాటిని లేఔట్‌లో రూపంలోకి మార్చి కోట్లు గడించే యోచనలో ఎందరో మహానుభావులు అందరికీ వందనాలు. మహానగరాలలో బఫర్ జోన్లో గృహాలను నిర్మించుకున్నారు కొందరు యజమానులు. చిన్నపాటి వర్షం పడితే చాలు గృహ నిర్మాణాలు చేపట్టిన ప్రాంతం చెరువులను తలపిస్తుంది. బఫర్ జోన్‌లో గృహ నిర్మాణాలు చేపడితే రాబోయే కాలంలో నాయుడుపేటకు ఇదే పరిస్థితి ఎదురవుతుందని నిపుణులు చెబుతున్నారు. గవర్నమెంట్ అధికారులు ఎవరూ నాయుడుపేటలో ఉండరు.

ఉద్యోగరీత్యా అనేక ఊరులు తిరుగుతూ ఉంటారు. అధికారులకు పోయేది ఏమీ లేదు బఫర్ జోన్‌లో లేఔట్లకు పర్మిషన్ ఇస్తే పట్టణ ప్రజలకు, లేఅవుట్లో ప్లాట్లు కొనుక్కున్న ప్రజలకు మాత్రమే తెలుస్తోంది ఆ నొప్పి ఏమిటో.. అధికారులు లేఔట్లకు పర్మిషన్ ఇచ్చేటప్పు డు ఒకటికి రెండు సార్లు ఆలోచించమని పట్టణ ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు. అధికారులు ప్రజల పక్షమా..లేక పైసలు ఉన్న లేఔట్ యజమానుల పక్షమా త్వరలో తెలుస్తోంది..వేచి చూద్దాం...

## ప్రతి ఒక్క వినియోగదారునికి జి ఎస్ టి 2.0 పై అవగాహన కల్పించాలి

### - శ్రీకాళహస్తి పట్టణంలో జిల్లా కలెక్టర్ డా. ఎస్ వెంకటేశ్వర్





ప్రజాభూమి ప్రతినిధి - శ్రీకాళహస్తి:
శనివారం శ్రీకాళహస్తి పట్టణంలో తగ్గిన జి ఎస్ టి అమలు తీరుపై పలు దుకాణాలను ఆకస్మిక తనిఖీ చేసి, తగ్గిన జి.ఎస్.టి పై అవగానన కల్పించేలా కమర్షియల్ ట్యాక్స్ సిబ్బంది, సచివాలయ సిబ్బంది, మునిసిపల్ సిబ్బందితో కలిసి ర్యాలిని జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ శ్రీ కాళహస్తి పట్టణం లోని బజార్ వీధిలో గల బజాజ్ ఎలక్ట్రానిక్స్, శరవన బిగ్ బజార్ మరియు ఓంకార్ బుక్ షాప్ లను ఆకస్మిక తనికి చేసి దుకాణ యజమానులతో మరియు వినియోగదారులతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకొచ్చిన జి ఎస్ టి 2.0 అమలు పై అవగాహన కల్పించి దిశా నిర్దేశం చేశామన్నారు. ప్రజలందరూ ఈ ధరల తగ్గుదలను గమనించాలని తెలిపారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకొచ్చినటువంటి జీఎస్టీ మార్పులు అన్ని కూడా ప్రజలందరికి కూడా అందుతున్నాయా అని మనం నిన్నట్నించి ఒక నెలరోజుల పాటు పట్టణంలో సూపర్ జీఎస్టీ, సూపర్ సేవింగ్స్ అనే వినూత్నమైనటువంటి కార్యక్రమానికి గౌరవ ముఖ్యమంత్రి స్వీకారం చు ట్టారని తెలిపారు. అందులో భాగంగానే ఈ రోజు శ్రీ కాళహస్తి పట్టణంలోని బజార్ వీధిలో అందరితో మాట్లాడి వారందరికీ కూడా అవగాన కల్పించిడ0 జరిగిందన్నారు. నాలుగు వారాల్లో వారాంతక టీమ్ కింద మనం ఈ కార్యక్రమం చేసుకోవడం జరుగుతుందన్నారు. మొదటి వారంలో మనం ఏదైతే ఇంట్లో రోజువారి సరుకులు కొనుగోలు చేస్తామో వాటిలో ఎంత మేరకు తగ్గుతుంది ఏమిటీ అనేది కూడా మొదటి వారంలో వాటి మీదా ఫోకస్ చేయడం జరిందన్నారు. ఎలక్ట్రికల్ పరికరాలపై ముఖ్యంగా టీవీలు, ఏసీలు, ఎయిర్ కండిష్నర్స్, వాషింగ్మెషిన్ లు వాటిమీద ఇప్పుటివరకు 28 శాతం నుండి 18 శాతానికి తగ్గిందన్నారు. సుమారుగా ప్రతి ఒక్క వస్తువు పై మూడు వేల నుండి నాలుగు వేల వరకు ధరలు తగ్గుతున్నాయన్నారు. అలాగే స్టేషనరి షాప్ కి వెళ్ళగా స్టేషనరి అన్నీ 12 శాతం నుండి జీరో శాతం జియస్టీకి తగ్గిందన్నారు. అదేవిదంగా నిత్యావసర వస్తువులు దొరకేటటువంటి సూపర్ మార్కెట్ కు కూడా వెళ్లి షాప్ యజమానులకు, వినియోగదారులందరికి అవగాహన కల్పించడం జరిగిందన్నారు. ఇంకా చిన్నపాటి సమస్యలు ఏదైతే జియస్టీ తగ్గించారో సమాచారాన్ని మారుమూల ఉన్న వినియోగదారుడికి కొన్ని చోట్ల చేరవేయలేదని జి.ఎస్.టి అమలు లో చిన్న చిన్న సమస్యలు ఉన్నాయని వారి బిల్లింగ్ సిస్టం లో మార్పులు చేయకపోవడం, పాత స్టాక్ మీద ఓల్డ్ ఎమ్మార్పి ఉండడం ఇలా అనేక రకమైనటువంటి సమస్యలు గుర్తించడం జరిగిందన్నారు. ఇవన్ని వెంటనే పరిష్కరిచేలా కమర్షియల్ టాక్సస్ డిపార్ట్మెంట్ వారికి ఆదేశాలు ఇవ్వడం జరిగిందన్నారు. జి.ఎస్.టి సంస్కరణలు అన్నీ కూడా రోజువారి నిత్యావసర వస్తువులు, స్టేషనరి, ఎలక్ట్రానిక్, మెడికల్ వస్తువులు ధరలు తగ్గాయని, ఈ సమాచారాన్నంతా కూడా వినియోగదారులకు తెలిసేలా ప్రతి గ్రామంలోని గడప గడపకు వెళ్లి తగ్గిన ధరల గురించి నెలరోజుల పాటు విస్తృతంగా ఈ అవగాహన సదస్సులు నిర్వహించాలని సంబందిత అధికారులను ఆదేశించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ కాళహస్తి ఆర్.డి.ఓ భానుప్రకాష్ రెడ్డి, జీఎస్టీ 2.0 జిల్లా నోడల్ అధికారి మరియు అడిషనల్ కమిషనర్ నాగేంద్ర, శ్రీ కాళహస్తి పురపాలక కమిషనర్ భవాని ప్రసాద్, డి ఎల్ డి ఓ, గ్రామ, వార్డు సచివాలయ సిబ్బంది, రెవిన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## భీమవరంలో స్వస్త్ నారి సపక్త పరివార్ కార్యక్రమం

ప్రజాభూమిప్రతినిధి - నాయుడుపేటరూరల్



నాయుడుపేట మండలం భీమవరం గ్రామంలో శనివారం స్వస్త్ నారి సపక్త పరివార్ అభియాన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న భీమవరం గ్రామ సర్పంచ్ నెలవల అమృత సరళమ్మ మాట్లాడుతూ ఆరోగ్యకరమైన మహిళలు బలమైన కుటుంబాల కోసం ప్రభుత్వం అవగాహన శిబిరాలు ఏర్పాటు చేయడం చాలా సంతోషకరమన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శంకరయ్య ఐసిడిఎస్ అధికారులు, సచివాలయ సిబ్బంది,గ్రామ ఉపసర్పంచ్, ఏఎంసి డైరెక్టర్ గోను బాబు, తదితరులు పాల్గొన్నారు.

# తిరుపతి ఐఐటీలో రూ.1250 కోట్లతో అభివృద్ధి పనులను వర్చువల్ విధానంలో ప్రారంభించిన భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ : జిల్లా కలెక్టర్





ప్రజాభూమి ప్రతినిధి – శ్రీకాళహస్తి / ఏర్పేడు: ఏర్పేడు వద్ద ఉన్న తిరుపతి ఐఐటీ నందు రూ.1250 కోట్లతో పలు అభివృద్ధి పనులకు వర్చువల్ విధానంలో భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ప్రారంభించారనీ జిల్లా కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్ తెలిపారు. శనివారం ఉదయం ఏర్పేడు వద్ద ఉన్న ఐఐటి క్యాంపస్ నందు పలు అభివృద్ధి పనులకు సంబందించి వర్చువల్ విధానంలో ప్రారంభం చేయుటకు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో తిరుపతి పార్లమెంట్ సభ్యులు ఎం. గురుమూర్తి, ఐఐటి అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్ పాల్గొన్నారు. తిరుపతి పార్లమెంట్ సభ్యులు ఎం. గురుమూర్తి మాట్లాడుతూ ఐఐటి తిరుపతి స్థిరమైన సాంకేతికతలతో కూడిన క్యాంపస్‌లలో తిరుపతి ఐ.ఐ.టి ఒకటని పేర్కొన్నారు. సెమీకండక్టర్లు మరియు శక్తి నిల్వ వంటి రంగాలలో జరుగుతున్న ముఖ్యమైన పరిశోధన కార్యకలాపాలను గూర్చి తెలిపారు. ప్రాంతీయ పర్యావరణ వ్యవస్థకు మద్దతు ఇచ్చే పరిష్కారాలను అందించడానికి ఐఐటి తిరుపతి స్థానికంగా సంబంధిత సవాళ్లను కూడా చేపట్టాలని చెప్పారు. ఐఐటిలకు, ముఖ్యంగా ఐఐటి తిరుపతికి, ఫేజ్ బి అభివృద్ధి కోసం నిధులు కేటాయించినందుకు గౌరవ ప్రధానమంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈరోజు గౌరవ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గారు ఒరిస్సా లోని జార్స్ గూడ నుండి దేశవ్యాప్తంగా 8 ఐఐటీలలో సుమారుగా 11 వేల కోట్లతో వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసారని తెలిపారు. అందులో భాగంగా తిరుపతి నందు గల ఏర్పేడు ఐఐటిలో సుమారు 1250 కోట్లతో ఫేస్ - బి పనులకు ప్రారంభం చేసారని తెలిపారు. ఈ పనులను రాబోయే నాలుగు సంవత్సరాలలో పూర్తి చేయనున్నామని తెలిపారు. ఈ చేపట్టబోయే పనులతో ఐఐటీలో 3 అకడమిక్ బ్లాక్స్, ఒక మెగా ఇండోర్ ఆడిటోరియం, ఒక ఓపెన్ ఎయిర్ ఆడిటోరియం, రెసిడెన్షియల్ ఫెసిలిటీస్, స్పోర్ట్స్ ఫెసిలిటీస్ రాబోతున్నాయని తెలిపారు. ప్రస్తుతం ఉన్న ఐఐటి క్యాంపస్ లో 1800 మందికి వసతి సదుపాయం ఉందని, ఈ ఫేస్- బి పనులు 2029 కల్లా పూర్తి చేయ గలిగితే మరో 2650 మంది విద్యార్థులకు వసతి కలగనుందని తెలిపారు. ప్రస్తుతం తిరుపతి ఐఐటీ నందు 8 బీటెక్ కోర్సులు, 15 ఎంటెక్ కోర్సులు , వివిధ పీహెచ్డీ కోర్సులు అందిస్తున్నారని, ఈ పనులు పూర్తయ్యేటప్పటికి మరిన్ని కోర్సులు అందుబాటులోకి రానున్నాయనీ తెలిపారు. ఫేస్- బి నందు జరగున్న పనులు 2029 కల్లా పూర్తి అయ్యి తిరుపతి ఐఐటీ పూర్తి స్థాయిలో అందుబాటులోకి రానుందని తెలిపారు. ఇందులో భాగంగా గౌ.భారత ప్రధాన మంత్రి గారు ఒరిస్సా లోని జార్జి గూడ నందు శిలాఫలకంను ప్రారంభించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ విజయవాడ నుండి ఈ కార్యక్రమానికి వర్చువల్ ద్వారా పాల్గొన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో చీఫ్ ఇంజనీర్–కమ్–ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ బి.ఎస్. రెడ్డి, బ్రిగేడియర్ (డాక్టర్) కృష్ణ కుమార్, రిజిస్ట్రార్, డీన్‌లు, ఫ్యాకల్టీ, సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# మాజీ జస్టిస్ ఎన్వి రమణ దంపతుల సత్కరించిన మయూర్

## – శ్రీకాళహస్తీశ్వర స్వామి సన్నిధిలో మర్యాదపూర్వకంగా కలిసిన ఎంజీఎం గ్రూప్ ప్రతినిధులు



ప్రజాభూమి ప్రతినిధి – శ్రీకాళహస్తి టౌన్ : భారతదేశ మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్వి రమణ, ఆయన సతీమణి ఎన్వి శివమాల దంపతులు శ్రీకాళహస్తి శ్రీ జ్ఞాన ప్రసూనాంబ శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి ఆలయంలో సర్పదోష నివారణ పూజ నిమిత్తం విచ్చేశారు. ఈ సందర్భంగా ఎంజీఎం గ్రూప్ డైరెక్టర్ డాక్టర్ గుడ్లూరు మయూర్, ఆయన తండ్రి ఎంజీఎం గ్రూప్ చైర్మన్ గుడ్లూరు మల్లికార్జున నాయుడు దంపతులను మర్యాదపూర్వకంగా కలిసి, ఆలయ శేష వస్త్రంతో సత్కరించారు. ఈ సందర్భంగా జస్టిస్ ఎన్వి రమణ మాట్లాడుతూ, గతంలో కంటే ఇప్పుడు శ్రీకాళహస్తికి భక్తులు అధికంగా వస్తున్నారని, దేవాలయం పరిశుభ్రంగా ఉందని సంతోషం వ్యక్తం చేశారు. డాక్టర్ గుడ్లూరు మయూర్ మాట్లాడుతూ, త్వరలో శ్రీకాళహస్తిలో ఎంజీఎం సంస్థల ఆధ్వర్యంలో సీబీఎస్ఈ పాఠశాలను ప్రారంభించనున్నట్టు తెలిపారు. దంపతులు ఈ సందర్భంగా మాట్లాడుతూ, ఈసారి శ్రీకాళహస్తి పర్యటనలో తప్పకుండా ఎంజీఎం సంస్థలను సందర్శిస్తామని, ఎంజీఎం గ్రూప్ తరపున జరుగుతున్న సేవా కార్యక్రమాలు ప్రశంసనీయమని కొనియాడారు.

# సామ్రాజ్యవాదాన్ని ఎదిరించడమే భగత్ సింగ్ కు నిజమైన నివాళి - సిపిఎం



ప్రజాభూమి ప్రతినిధి – తిరుపతి కలెక్టరేట్: బ్రిటిష్ సామ్రాజ్యవాదాన్ని గడగడలాడించి భారతదేశ స్వాతంత్రం కోసం ఉరికంబాన్ని ముద్దాడిన విప్లవ యోధుడు భగత్ సింగ్ కు అని సిపిఎం జిల్లా కార్యదర్శి వందవాసి నాగరాజు అన్నారు. శనివారం సిఐటియు కార్యాలయంలో భగత్ సింగ్ కు నివాళులర్పిస్తూ జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వందవాసి నాగరాజు మాట్లాడుతూ నాడు బ్రిటిష్ సామ్రాజ్యాన్ని తరిమికొట్టాము కానీ నేడు అమెరికన్ సామ్రాజ్యవాదానికి పాలకులు మోకరిల్లుతున్నారని అమెరికన్ సామ్రాజ్యవాదాన్ని ఎదిరించడమే భగత్ సింగ్కు మనం ఇచ్చే నిజమైన నివ్వాలన్నారు. మనుషులను చంపగలరేమో కానీ,వారి ఆశయాలను చంపలేరని చాటిచెప్పిన విప్లవవీరుడు సర్దార్ భగత్‌సింగ్ అన్నారు. ఇంక్విలాబ్ జిందాబాద్ నినాదంతో స్వేచ్ఛాకాంక్షను రగిల్చి,స్వరాజ్య సాధన పోరాటంలో చిరుప్రాయంలోనే ప్రాణాలను తృణప్రాయంగా అర్పించిన యోధుడు, గొప్ప విప్లవకారుడిగా, స్వాతంత్ర్య సమరయోధుడిగా చరిత్రలో నిలిచిపోయిన వీరుడు భగత్‌సింగ్ అన్నారు. ఆ ధైర్యమే విప్లవ ప్రవాహంలా మారి నేటి తరాలకు మార్గదర్శకమైందన్నారు. 1907 సెప్టెంబర్ 28న నేటి పాకిస్తాన్‌లోని లాహోర్ సమీపంలోని ఓ గ్రామంలో జన్మించిన భగత్‌సింగ్ మతాల మధ్య సామరస్యతకు, దేశ ప్రజల నడుమ శాంతియుత సహజీవనానికి ప్రతీకగా నిలిచారన్నారు. అంటరానితనంపై కూడా ఘాటైన వ్యాసాలు రాశారు. విప్లవం అంటే బాంబులు, తుపాకుల సంస్కృతి కాదు. విప్లవం అంటే ప్రస్తుత పరి స్థితుల్లో మార్పు తేవడమనేది ఒక న్యాయమైన ప్రణాళికపై ఆధారపడి జరగాలి అంటూ భగత్‌సింగ్ వివరించారు. జలియన్‌వాలాబాగ్ ఘటనలో మరణించిన వారిలో అన్ని మతాల వారున్నారు. 1925లో ఆరెస్సెస్ ఏర్పడింది. ముస్లిం మతతత్వం కూడా ఆ సమయంలో విస్తరిస్తోంది. బ్రిటీష్ ఎత్తుగడల వల్ల ఆనాడు ప్రజల్లో మత ప్రాతిపదికన లోతైన చీలిక ఏర్పడుతోంది. కొహాట్,పంజాబ్‌లో ఘర్షణల ప్రభావం మరింత ఎక్కువగా ఉన్నది. కనుక రాజకీయాల నుంచి మతాన్ని వేరుచేయడమే దీనికి పరిష్కారమని, మతం వ్యక్తిగతమైన విషయం, దానిలో ఎవరూ జోక్యం చేసుకోకూడదని' భగత్‌సింగ్ అన్నారు. ఎవరూ మతాన్ని రాజకీయాల్లోకి జొప్పించే ప్రయత్నం చేయకూడదు. ఎందుకంటే మతం ఎవ్వరినీ ఐక్యంగా ఉంచదు,అందరూ కలిసి ఐక్యంగా పనిచేసుకోనివ్వదన్నారు. నాటి గదర్ పార్టీ పిలుపుతో ఉద్యమంలో సిక్కులు, హిందువులు, ముస్లింలు ఉరికంబాలెక్కేందుకు ముందుండేవారన్నారు. మతతత్వాన్ని నిర్మూలించడానికి ఏకైక మార్గం వర్గ చైతన్యమే అన్నారన్నారు. స్వేచ్ఛాయుత ఆలోచనలకు అడ్డుపడే ప్రతీదీ నశించాల్సిందే అని పేర్కొన్నారు. సమానత్వం, సామాజిక న్యాయం గురించి భగత్‌సింగ్ చాలా రచనలు చేశారన్నారు. సంకుచిత స్వపక్ష దురభిమానులను భగత్‌సింగ్ ప్రజల శత్రువుగా చూశారు. అందుకే నేడు దేశంలో 'భగత్‌సింగ్ తమ్ములం..భరతమాత బిడ్డలం' అని పైకి నినాదాలిచ్చే ఆరెస్సెస్ సంఘీయులు, కర్నాటకలో బీజేపీ అధికారంలో ఉన్నప్పుడు పదోతరగతి పాఠ్యపుస్తకంలో భగత్‌సింగ్ పాఠాన్ని తొలగించి దానికి బదులు ఆరెస్సెస్ వ్యవ స్థాపకుడు హెగ్డేవార్ పాఠాన్ని చేర్చారు. భగత్‌సింగ్ బలంగా నమ్మి ప్రచారం చేసిన లౌకిక, ప్రజాస్వామ్య భావాల పట్ల వారిలో దాచిపెట్టుకున్న వ్యతిరేకతకు ఇది ప్రత్యక్ష నిదర్శనం. దేశ ప్రజలకు సంపూర్ణ స్వాతంత్రాన్నిచ్చే మేలైన భారతదేశాన్ని సృష్టించేందుకు భగత్‌సింగ్ చేసిన కృషిని ముందుకు తీసుకువెళ్లే బాధ్యత మనపై ఉన్నది. ప్రజాస్వామిక వ్యవస్థ స్థాపన కోసం సమిధలైపోయిన ఎందరో వీరుల త్యాగఫలాన్ని నేడు ప్రతి భారత పౌరుడూ ఆస్వాదిస్తున్నాడంటే ఆ ఘనత భగత్‌సింగ్ వంటి వీరులు,ధీరులకే దక్కుతుంది. అందుకే నేడు దేశంలో వేళ్లూనుకుపోయిన కుల, మత మౌఢ్యాలు పోవాలంటే లౌకిక, ప్రజాస్వామిక శక్తులు భగత్‌సింగ్ స్ఫూర్తితో దేశ ప్రజలను చైతన్యపరచాలి. నేడు పాలకులు దేశస్థులను సంకెళ్లు వేసి మన దేశానికి పంపుతున్న నోరెత్తడంలేదని విమర్శించారు. మన దేశ ఆర్థిక వ్యవస్థను లొంగదీసుకోవడానికి పన్నుల మీద పనులు వేసి శాసిస్తున్న ఎదురు తిరగడం లేదన్నారు. మన దేశ స్వతంత్ర ప్రతిపత్తిని సౌభ్రాతత్వాన్ని దెబ్బతీస్తున్న అమెరికన్ సామ్రాజ్యవాధానికి వ్యతిరేకంగా పోరాడటమే భగత్ సింగ్కు మనమిచ్చే నిజమైన నివ్వాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నేతలు కందారపు మురళి, టి సుబ్రమణ్యం, ఎస్ జై చంద్ర, ఎన్ మాధవకృష్ణ, ఆర్ వెంకటేష్, జి బాలసుబ్రమణ్యం, ఆర్ లక్ష్మి, జి బాలాజీ, ఎస్ ముద్రాజ, ప్రసాద్ రావు, గురవయ్య, రమేష్, సుజాతమ్మ, పద్మ, శ్రీనివాసులు, ఈఎస్ కుమార్ పాల్గొన్నారు.

# శ్రీకాళహస్తీశ్వర ఆలయంలో చెప్పుల సమస్యపై భక్తుల ఆవేదన

ప్రజాభూమి ప్రతినిధి – శ్రీకాళహస్తి టౌన్ :



శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి ఆలయానికి ప్రతి రోజూ వేలాది మంది భక్తులు వస్తారు భక్తుల సౌకర్యార్థం ఆలయ అధికారులు నాలుగు గోపురాల వద్ద చెప్పులు స్టాండ్లు ఏర్పాటు చేసినా, భక్తులు అవగాహన లేక గోపురాల వద్దే చెప్పులు విడిచిపెట్టి వెళ్ళిపోతున్నారు. దర్శనం ముగిసిన తర్వాత ఆ చెప్పులు అక్కడ కనిపించక, బయట నాలుగో గేటు వద్ద గుట్టలుగా పడేయబడటంతో భక్తులు తమ చెప్పులు వెతుక్కుంటూ తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. చెప్పుల స్టాండ్లు ఖాళీగా ఉన్నప్పటికీ, వాటి గురించి ఎవ్వరూ భక్తులకు తెలియజేయకపోవడం సమస్యగా మారింది. గోపురాల వద్ద భక్తులను మార్గనిర్దేశం చేసే సిబ్బందిని నియమిస్తే, అందరూ చెప్పులను క్రమబద్ధంగా స్టాండ్లలో వదిలి వెళ్ళేవారని భక్తులు సూచిస్తున్నారు. ఇకపై ఇలాంటి సమస్యలు పునరావృతం కాకుండా తగిన ఏర్పాట్లు చేసి, చెప్పుల స్టాండ్ల వినియోగంపై భక్తులకు స్పష్టమైన మార్గనిర్దేశం చేయాలని హిందూ ధార్మిక మండలి కన్వీనర్ గరికపాటి రమేష్ బాబు అధికారులను కోరారు.

# వైసీపీ మహిళా విభాగం జనరల్ సెక్రటరీగా కండ్రిగ కవిత



ప్రజాభూమిప్రతినిధి – వరదయ్యపాలెం తిరుపతి జిల్లా సత్యవేడు నియోజకవర్గంలో వైస్సార్సీపీపార్టీలో పలు నియమాలలో వైసీపీ నాయకత్వం దగ్గర వరదయ్యపాలెం మండలం నాయకులు కొందరు తమ విశ్వాసం నిలబెట్టుకున్నారు.అందులో భాగంగా తొండూరు గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్, వైసీపీ సీనియర్ నాయకురాలు కండ్రిగ కవిత వేణు జిల్లా మహిళా విభాగం జనరల్ సెక్రటరీగా నియమితులయ్యారు. పార్టీ కార్యక్రమాలలో చురుకైన పాత్ర పోషిస్తూ, మహిళా కార్యకర్తలను ఐక్యంగా నడిపించడంలో కవితవేణు ఇప్పటికే ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు. పార్టీ నిర్ణయానికి అనుగుణంగా ఆమెకు ఈ పదవి అప్పగించగా, జిల్లా వ్యాప్తంగా మహిళా కార్యకర్తలు ఆనందం వ్యక్తం చేశారు. మహిళల సమస్యల పరిష్కారం, సమాజంలో వారిని మరింత ముందుకు తీసుకెళ్లడమే తన లక్ష్యమని కవితవేణు స్పష్టం చేశారు. ప్రజల మధ్యకే వెళ్లి సమస్యలు విని, వాటి పరిష్కారానికి కృషి చేస్తానని సంకల్పం వ్యక్తం చేశారు. నియామకంపై పార్టీ నేతలు, కార్యకర్తలు అభినందనలు తెలుపుతూ, కవితవేణు నాయకత్వంలో పార్టీ మహిళా విభాగం మరింత బలోపేతం అవుతుందనే నమ్మకం వ్యక్తం చేస్తున్నారు.

# మహిళల ఆరోగ్యం కోసం స్వస్త్ నారి సశక్త్ అభియాన్

- ముఖ్య అతిథిగా చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు
- డిఎంహెచ్ఓ డాక్టర్ సుధారాణి ఆధ్వర్యంలో కార్యక్రమం





ప్రజాభూమి ప్రతినిధి – చిత్తూరు: కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా కుటుంబ సంక్షేమ శాఖ ప్రజలకు నిర్వహిస్తున్న స్వస్త్ నారి సశక్త్ అభియాన్ కార్యక్రమం ద్వారా మహిళల ఆరోగ్యం చాలా మెరుగవుతుందన్నారు. చిత్తూరు జిల్లాలోని మురకంబట్టు ఆసుపత్రిలో స్వస్థ్ నారీ సశక్త్ పరివార్ అభియాన్ కేంద్రాన్ని చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు ప్రారంభించడం జరిగినది. ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావుతో కలిసి మేయర్ కుమారి అముద, మాజీ ఎమ్మెల్సీ దొరబాబు, మాజీ ఎమ్మెల్యే ఏ.యస్ మనోహర్, చుడా ఛైర్పర్సన్ కఠారి హేమలత, డిఎంహెచ్ఓ డాక్టర్ సుధారాణి, నోడల్ అధికారి జి. వెంకట ప్రసాద్ పాల్గొన్నారు. స్వస్థ్ నారీ సశక్త్ పరివార్ అభియాన్ కేంద్రంలో ఏర్పాటు చేసిన పౌష్టిక ఆహార స్టాల్స్, ఉచిత వైద్య శిబిరాలను పరిశీలించడం జరిగినది. గర్భిణీ స్త్రీలకు పసుపు, కుంకుమ పౌష్టిక ఆహార పదార్థాలు అందించి, మహిళా మణులను ఆశీర్వదించిన ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరోగ్య వంతమైన మహిళ శక్తివంతమైన కుటుంబానికి ఆధారం, ఆరోగ్యవంతమైన స్త్రీ అభివృద్ధి చెందిన సమాజానికి ఆధారమన్నారు. మహిళ ఆరోగ్యం బలపడితే కుటుంబం మొత్తం సంతోషంగా ఉంటుంది, తల్లి ఆరోగ్యంగా ఉంటే తన పిల్లలు ఆరోగ్యంగా పెరుగుతారు, మహిళా శక్తి సమాజ శక్తికి పునాది అవుతుందన్నారు. తల్లి ఆరోగ్యం పిల్లలకు బలమైన భవిష్యత్, స్త్రీ శక్తి కుటుంబానికి సంతోషం, సమాజాభివృద్ధి అన్నారు. ఈ సందర్భంగా డిఎంహెచ్ఓ డాక్టర్ సుధారాణి మాట్లాడుతూ ప్రత్యేక వైద్య శిబిరాలలో అందించే వైద్య సేవలు మహిళలలో గుండె జబ్బులు, మధు మేహం, నోటి కాన్సర్, గర్భాశయ కాన్సర్‌లను పరీక్షల ద్వారా తగిన వైద్య చికిత్సలను, రెఫరల్ సేవలను అందించడం జరుగుతుందన్నారు. మహిళలు, కిషోర బాలికలలో రక్త హీనతను గుర్తించి తగిన చికిత్సలను చేయడం, బాలికలలో రక్తహీనత ను గుర్తించి తగిన చికిత్స చేయడం జరుగుతుందన్నారు. గర్భవతులను పరిక్షించి సరైన పోషకాహారం ఆవశ్యకతను తీసుకోవల్సిన జాగ్రత్తలను గురించి కౌన్సిలింగ్ నిర్వహించడం జరుగుతుందన్నారు. కిశోర బాలికలలో హిమాగ్లోబిన్ పరీక్షలు చేయడం, రక్త హీనత కల వారికి చికిత్స చేయడం జరుగుతుంది. గర్భిణులకు ఎమ్ సి పి కార్డ్ లు అందజేయడం జరుగుతుందన్నారు. పిల్లలలో సికిల్ సెల్ అనీమియా గుర్తించి అవసరమైన వారికి చికిత్స చేయడం జరుగుతుందన్నారు. పిల్లలకు మరియు గర్భిణి స్త్రీలకు వ్యాధి నిరోధక టీకాలు అందజేస్తారన్నారు. యుక్త వయస్సు బాలికలు మరియు మహిళలకు బహిస్టు పరిశుభ్రత గురించి అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. రక్తదాన శిబిరాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఆయుష్మాన్ ఆరోగ్య కార్డులు అందించడం జరుగుతుందన్నారు. ప్రత్యేక అవగాహనా కార్య క్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమం ద్వారా మహిళల ఆరోగ్యాన్ని కాపాడి కుటుంబం బలపరిచే లక్ష్యంతో ప్రణాళికలు సిద్దం చేయడమైనదన్నారు. ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశాలు మహిళ ఆరోగ్యం పై అవగాహన పెంచడం, మహిళలకు సమయానుకూల వైద్య సేవలు అందించడం, పోషకాహారాన్ని ప్రోత్సహించడం, కుటుంబాలను స్వశక్తి చేయడమన్నారు. కావున జిల్లా వ్యాప్తంగా జరిగే ఈ వైద్య శిబిరాలను ప్రజలందరూ ఉపయోగించుకోవలసినదిగా కోరుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ హెల్త్ ఆఫీసర్ లోకేష్, 2వ వార్డు కార్పోరేటర్ నవీన్, డి సి హెచ్ ఎస్ డాక్టర్ పద్మంజలి, టిడిపి నాయకులు ఉదయ, ఒకటవ వార్డు టిడిపి ఇంచార్జ్ శ్రీకాంత్, మూడవ వార్డు టిడిపి ఇంచార్జ్ నలిని తిరుమారన్, జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారులు, సిబ్బంది, గర్భిణీ స్త్రీలు తదితరులు పాల్గొన్నారు.



# శ్రీకాళహస్తీశ్వర దర్శనానికి ఉత్తమ్ కుమార్ రెడ్డి

## – కుటుంబ సమేతంగా స్వామి వారిని దర్శించుకున్న తెలంగాణ మంత్రి



ప్రజాభూమి ప్రతినిధి – శ్రీకాళహస్తి టౌన్ : తెలంగాణ రాష్ట్ర ఇరిగేషన్ సిఏడి ఫుడ్ సివిల్ సప్లై మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి శనివారం కుటుంబ సమేతంగా శ్రీకాళ హస్తీశ్వర స్వామి వారి ఆలయాన్ని దర్శించుకున్నారు. ఆలయ అధికారులు వారిని సాదరంగా ఆహ్వానించి, ప్రత్యేక దర్శనాన్ని కల్పించారు. అనంతరం వేదపండితులు మంత్రికి వేదాశీర్వచనంతో పూర్ణకుంభ స్వాగతం అందించారు. ఈ సందర్భంగా ప్రోటోకాల్ ఏఈఓ మోహన్, ఆలయ ఏఈఓ విద్యాసాగర్, పర్యవేక్షకులు నాగభూషణం, టెంపుల్ ఇన్స్పెక్టర్ సుదర్శన్, ఏపీఆర్ఓలు రవి, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రజాభూమి



# ఆకర్షణీయమైన ఆభరణాల డిజైన్లతో పీఎంజే జ్యువెలర్స్ - మున్సిపల్ కమిషనర్ ఎన్. మౌర్య

## - స్టోర్‌లో 9 రోజుల పాటు వివాహ, హాఫ్-సారీ ఆభరణాలు అతిపెద్ద ఎగ్జిబిషన్ నిర్వహణ







ప్రజాభూమిప్రతినిధి - తిరుపతి

ఆకర్షణీయమైన బంగారు ఆభరణాలు అద్భుతమైన డిజైన్లతో ఉన్న పీఎంజే జ్యువలరీ షోరూమ్ ను తిరుపతి నగరపాలక సంస్థ కమిషనర్ నారపరెడ్డి మౌర్య ఐఏఎస్ చేతుల మీదులుగా ఘనంగా ప్రారంభించారు. శనివారం స్థానిక ఎయిర్ బైపాస్ రోడ్డు, ఎం ఆర్ పల్లి కూడలి సమీపంలో పి.ఎం.జె జ్యువెలర్స్ లో బంగారు నగల ప్రియుల కోసం అక్టోబర్ 5వ తేదీ వరకు 9 రోజుల పాటు బిగ్గెస్ట్ వెడ్డింగ్ - హాఫ్-సారీ జ్యువెలరీ ఎగ్జిబిషన్" నిర్వహిస్తోందని క్లస్టర్ మేనేజర్ కందకూరి అరవింద్ కుమార్,తిరుపతి స్టోర్ మేనేజర్ చంద్రబాబు లు తెలిపారు. భారతదేశంలోని నాలుగు రాష్ట్రాలలో 40కి పైగా స్టోర్ల వున్నాయని ఈ సంస్థ సంప్రదాయాన్ని, ఆధునికతను కలగలిపి తీర్చిదిద్దిన ఈ స్టోర్, వినియోగదారులకు ఒక ప్రత్యేకమైన షాపింగ్ అనుభవాన్ని అందిస్తుందని, ఇందులో టెంపుల్ జ్యువెలరీ,పాతకాలపు బంగారు, నెక్లెస్‌లు, వడ్డాణాలు, పెళ్లి కోసం ప్రత్యేకమైన జ్యువెలరీ సెట్లు,హాఫ్ సారీ, ఇతర సందర్భాలకు తగినట్లుగా డైమండ్స్,రంగుల రత్నాలతో చేసిన ఆభరణాలు ఉన్నాయన్నారు. తిరుపతిలో పీఎంజే జ్యువెలర్స్ గ్రాండ్ రీలాంచ్‌లో భాగం కావడం, 9 రోజుల పాటు పెళ్లి, హాఫ్-సారీ ఆభరణాల ఎగ్జిబిషన్‌ను ప్రారంభించడం 6, దశాబ్దాలకు పైగా ఉన్న బ్రాండ్ పీఎంజే తమ కస్టమర్ల నమ్మకాన్ని, సంప్రదాయాలను గౌరవిస్తోంది అని ఈ ఎగ్జిబిషన్‌లో ప్రదర్శించిన ఆభరణాలు కేవలం అలంకరణ వస్తువులు మాత్రమే కావు, అవి కళకు అద్దం పట్టే ఆవిష్కరణలు అని పేర్కొన్నారు. పీఎంజే ఏపీ స్టేట్ క్లస్టర్ మేనేజర్ కందకూరి అరవింద్ కుమార్ మాట్లాడుతూ తిరుపతి స్టోర్‌ను ఘనంగా పునఃప్రారంభించడం ఆనందంగా ఉందని కొత్తగా తీర్చిదిద్దిన ఈ స్టోర్, ఎగ్జిబిషన్ మా వినియోగదారులకు ఆభరణాల షాపింగ్‌ని మరింత అందంగా మారుస్తాయి అని అన్నారు. తిరుపతి స్టోర్ మేనేజర్ చంద్రబాబు మాట్లాడుతూ తాజా ఆభరణాలను, అద్భుతమైన డిజైన్‌లను బిగ్గెస్ట్ వెడ్డింగ్ అండ్ హాఫ్-సారీ జ్యువెలరీ ఎగ్జిబిషన్'లో ప్రదర్శిస్తున్నామని వినియోగదారులకు ప్రత్యేకమైన ఆభరణాలను తయారు చేస్తుంది. ఇవన్నీ పీఎంజే సంస్థ అందించే నాణ్యత, విలువ, ప్రత్యేకమైన డిజైన్‌ల హామీతో లభిస్తాయి. పెళ్లి ఆభరణాల ప్రదర్శనకు చాలామంది ప్రముఖులు, సంస్థ నమ్మకమైన కస్టమర్లు హాజరవుతారని భావిస్తున్నామని తెలిపారు.

## శ్రీలలితాత్రిపురసుందరిగా శ్రీశక్తి చాముండేశ్వరమ్మ కటాక్షం

### - అమ్మవారికి ప్రత్యేక పూజలు



ప్రజాభూమిప్రతినిధి - తిరుపతిరూరల్

తుమ్మలగుంట క్రాస్ రోడ్డు యల్ఎస్ నగర్ కాలనీలోని శ్రీశక్తి చాముండేశ్వరి అమ్మవారి ఆలయంలో దేవి శరన్నవరాత్రుల ఉత్సవాల్లో భాగంగా శనివారం అమ్మవారు శ్రీలలితాత్రిపురసుందరి అలంకారంలో అనుగ్రహించారు. ఉదయం అమ్మవారికి ప్రత్యేక అభిషేకం, అలంకారం, హోమం నిర్వహించారు. అనంతరం మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమాలకు ఉభయదారులుగా బిరుదాల జయసుధ హనుమంత రెడ్డి దంపతులు, చంద్రబాబు దంపతులు సేవలు అందించారు. ముఖ్య అతిథులుగా టిడిపి చిత్తూరు పార్లమెంట్ అధ్యక్షులు సి.ఆర్. రాజన్, రాష్ట్ర బిసి నాయకులు మునిరత్నం రెడ్డి, తిరుచానూరు మాజీ వార్డు మెంబర్ మోహన్ రెడ్డి, శ్రీపద్మావతి మహిళా పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ పద్మావతి పాల్గొన్నారు. భక్తులు పెద్ద సంఖ్యలో విచ్చేసి అమ్మవారిని దర్శించుకుని అన్నదానంలో పాల్గొన్నారు. ముఖ్య అతిథులు, ఉభయదారులను ఆలయ ధర్మకర్త బిరుదాల భాస్కర్ రెడ్డి ఘనంగా పూర్ణకుంభంతో స్వాగతించారు. వారికి అమ్మవారి తీర్థ ప్రసాదాలు, చీరలు, అందజేసి సత్కరించారు. భక్తుల సౌకర్యార్థం ప్రత్యేక దర్శన ఏర్పాట్లు కూడా చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు, సిబ్బంది పాల్గొన్నారు.


## మహాచండి దేవిగా భక్తులకు దర్శనమిచ్చిన శ్రీ ఎల్లమ్మ పరమేశ్వరి



ప్రజాభూమిప్రతినిధి - చిట్టమూరు

తిరుపతి జిల్లా చిట్టమూరు మండలం , ఆరూరు గ్రామంలో వెలసిన శ్రీ ఎల్లమ్మ పరమేశ్వరి దేవి ఆలయం నందు దసరా శరన్నవరాత్రుల్లో భాగంగా ఐదవ రోజు శ్రీ అమ్మవారు శ్రీ మహచండి దేవి మాతగా భక్తులకు దర్శనమిచ్చారు. ఉదయం ఆలయ అర్చకులు అమ్మవారికి పంచామృత అభిషేకం నిర్వహించి, పరిమళభరిత పుష్పాలతో శ్రీఅమ్మవారిని సర్వాంగ సుందరంగా అలంకరించారు. ఆలయ అర్చకుల ఆధ్వర్యంలో గ్రామ పురోహితులు శ్రీ తాడేపల్లి పవన్ కుమార్ శర్మ మహిళల చే అమ్మవారికి సామూహిక కుంకుమార్చన నిర్వహించడమైనది. త్రిమూర్తుల అంశ, వేదమాత, సకల మంత్ర శక్తి దేవత అయిన గాయత్రీ మాతను పూజించడం వలన ఆరోగ్యం, చక్కని విద్య, సత్ప్రవర్తన కలుగుతాయని గాయత్రి మాత పూజ యొక్క విశిష్టతను గూర్చి అర్చకులు భక్తులకు తెలియజేశారు. వెంకయ్య నాయడు కుటుంబ సభ్యులు ఐదవ రోజు ఉభయ దాతలు గా వ్యవహరించారు. పూజలో పాల్గొన్న భక్తులందరికీ తీర్థప్రసాదాలు, తదుపరి అన్న ప్రసాదం వితరణ చేయడమైనది.

## శ్రీ ధూమావతీ దేవి అలంకరణలో శ్రీ మరకత శక్తి కాళీ దేవి దర్శనం



ప్రజాభూమి ప్రతినిధి- రామచంద్రపురం

రామచంద్రపురం మండలం రాయల చెరువు కట్ట దగ్గర వెలసియున్న శ్రీ శక్తి పీఠం నందు శనివారం శ్రీ దశమహావిద్యా దేవతల దివ్యోత్సవములు ఆరవ రోజు కుర్తాళం పీఠాధిపతి శ్రీ సిద్ధేశ్వరానందభారతీ మహాస్వామి దివ్య సమక్షంలో మంత్ర మహేశ్వరి శ్రీ శక్తి పీఠాదీశ్వరి మాతాజీ శ్రీ రమ్యానందభారతీ స్వామినీ వారి ఆధ్వర్యంలో అంగరంగ వైభవముగా జరుగుతున్నాయి. శ్రీ ధూమావతీ దేవికి విశేష పంచామృత అభిషేకం, హోమం మరియు



ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆనంతరం శ్రీ మరకత శక్తికాళీ దేవికి శ్రీ ధూమావతీ దేవి రూప అలంకరణలో , విశిష్ట పూజ, హోమము, పూర్ణాహుతి నిర్వహించారు. స్త్రీమూర్తులకు సువాసిని పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమనికి దేశ విదేశాల నుండి విశేష సంఖ్యలో భక్తులు పాల్గొని గురువుల, దేవతల అనుగ్రహమును పొందారు.అందరికీ అన్న ప్రసాద వితరణ చేయడము జరిగినది. సాయంత్రం కళాకారులచే గాన కచేరి, జగద్గురువుల దివ్య సమక్షంలో పూజ్యశ్రీ మాతాజీ వారిచే శ్రీ మరకత శక్తికాళీ దేవికి శ్రీ ధూమావతీ దేవి రూప అలంకరణలో శ్రీ మరకత శక్తి కాళీ దేవికి దర్బారు సేవా నిర్వహించారు

## వైభవంగా శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి గ్రామోత్సవం

ప్రజాభూమి ప్రతినిధి = అప్పలాయగుంట

తిరుమల తిరుపతి దేవస్థానం అనుసంధాన ఆలయం అప్పలాయగుంటలో కొలువై ఉన్న ప్రసన్నవేంకటేశ్వ స్వామి ఆలయం భక్తులతో కిట కిట లాడింది. పెరటాశి నెల రెండవ శనివారం కావడంతో భక్తులు తరలివచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. అభయహస్తాధీశుడైన ప్రసన్న వేంకటేశ్వరస్వామికి మొక్కు ఉన్న భక్తులు తలనీలాలు సమర్పించారు. అఖిలాండం వద్ద కొబ్బరికాయలు కొట్టి కర్పూర హారతులతో ముడుపులు చెల్లించారు. అంతకుముందు సుప్రభాతసేవతో స్వామివారిని మేల్కొలిపి నిత్య కైంకార్యాలు నిర్వహించారు. సాయంత్రం ఉభయ నాంచారులతో ప్రసన్న వేంకటేశ్వరుడిని సర్వాంగ సుందరంగా అలంకరించి ఊయలపై అధిష్టింపజేసి భక్తుల గోవిందనామ స్మరణల నడుమ ఊంజల సేవ నిర్వహించారు. అనంతరం శ్రీ పద్మావతీ, ఆండాల్ సమేత శ్రీ ప్రసన్న వేంకటేశ్వరుడిని మేళతాళాల నడుమ మాడవీధుల్లో గ్రామోత్సవం నిర్వహించారు. డిప్యూటీ ఈఓ శ్రీవాణి, ఆలయ అధికారి వేణుగోపాల్ ఏర్పాట్లను పర్యవేక్షించారు.



## నారాయణ విద్యార్థుల పొందిన ఉపాధ్యాయ ఉద్యోగుల సభ

### -కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతలు

ప్రజాభూమిప్రతినిధి - తిరుపతిప్రెస్ క్లబ్

ఆంధ్రప్రదేశ్ మెగా డీఎస్సీ 2025 ఫలితాలలో జిల్లా వారీగా అత్యుత్తమ ఫలితాలను సాధించిన నారాయణ మెగా డీఎస్సీ లో ఉపాధ్యాయ ఉద్యోగం సాధించి విజేత లైనటువంటి ఉపాధ్యాయులందరికీ సోమవారము అనగా 29 - 9 - 25 న కచ్చపి ఆడిటోరియం నందు భారీ సన్మాన సభను నిర్వహించడం జరుగుతుందని డీఎస్సీ నారాయణ కోచింగ్ సెంటర్ చైర్మన్ నారాయణ తెలిపారు.. శనివారం స్థానిక ప్రెస్ క్లబ్ లో విలేకరుల సమావేశంలో నారాయణ సంస్థ చైర్మన్ నారాయణ మాట్లాడుతూ మా ఈ సంస్థలో కోచింగ్ పొందిన విద్యార్థులకు జిల్లాస్థాయి రాష్ట్రస్థాయి ఉపాధ్యాయ ఉద్యోగాలను సాధించిన అందరికీ సన్మానించేందుకు ఈ సభను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు..




నారాయణ విద్యార్థుల తరఫున కూటమి ప్రభుత్వానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నామని అన్నారు. ఈ యొక్క సన్మాన సభలో మన తిరుపతి ఎమ్మెల్యే అరణి శ్రీనివాసులు,, చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని, శ్రీకాళహస్తి ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి, మరియు తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి, ఎక్స్ ఎమ్మెల్యే మోహన్ , మరియు సుగుణమ్మ నరసింహ యాదవ్ , రవి నాయుడు, మాజీ మంత్రివర్యులు పరసారత్నం , బీసీ నాయకులు ఆల్ మేం రాజు, మరియు నగరంలోని ప్రముఖులు ఎస్వీ యూనివర్సిటీ వైస్ చాన్సిలర్ కలెక్టర్, ఎస్పీ,, లు పాల్గొంటారని.సి సెల్వం ఐ ఎఫ్ ఎస్ తిరుపతి సర్కిల్ వారు పాల్గొని విజేతలను సన్మానం చేయడం జరుగుతుంది సుమారు ఐదు జిల్లాలలోని మా విద్యార్థులందరూ పాల్గొంటారని అలాగే స్థానికులు పాల్గొని విజయవంతం చేయాలని కోరుకుంటున్నా అని తెలిపారు. ఈ కార్యక్రమంలో వడ్ల జగదీష్, బీసీ అధ్యక్షులు రఘునాథ్ సింగ్ , సతీష్, పాల్గొన్నారు.

## గూడూరు లో వంతెనలు పూర్తిచేసి అందుబాటులోకి తీసుకురావాలి

### గూడూరులో ఆర్వీ బ్రిడ్జి పనులు ఆగిపోవడం నిధులు ఉన్నా నిర్లక్ష్యం - అసెంబ్లీలో ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్

ప్రజాభూమిప్రతినిధి(సురేష్) - గూడూరు

గూడూరు పట్టణంలో ఒకటో పట్టణాన్ని రెండో పట్టణంతో కలిపే ఆర్వీ బ్రిడ్జి నిర్మాణం దశాబ్దాలుగా పూర్తి కాకపోవడం స్థానిక ప్రజల్లో తీవ్ర అసంతృప్తి కలిగిస్తోంది అని పాసం సునీల్ కుమార్ ఈ సమస్యను ప్రస్తావిస్తూ అధికారులను వెంటనే చర్యలు తీసుకోవాలని అని శాసనసభలో కోరారు. 2008లో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం కాలంలోనే ఈ ఆర్వీ బ్రిడ్జి ప్రాజెక్ట్ ఆమోదం పొందింది. రాష్ట్ర ప్రభుత్వం 60 శాతం, కేంద్ర రైల్వే శాఖ 40 శాతం నిధులు మంజూరు చేయాల్సి ఉంది. అయితే, అప్పటి కాంట్రాక్టర్ కేవలం 30



శాతం పనులు పూర్తి చేసి, ఒప్పందాన్ని మూసివేసి వెళ్ళిపోయాడు. దీంతో ప్రాజెక్ట్ నిలిచిపోయింది. తరువాత 2021లో మళ్లీ రివైజ్డ్ ఎస్టిమేట్ సిద్ధం చేసి, శ్రీనివాస 85 ప్రైవేట్ లిమిటెడ్ అనే సంస్థకు పనులు అప్పగించారు. అప్పట్లో 28.99 కోట్ల రూపాయల వరకు అదనంగా వ్యయం కేటాయించారు. నిధులు మంజూరు అయ్యి, కాంట్రాక్ట్ కూడా ఇచ్చినా, పనులు ప్రారంభం కాకపోవడం ప్రజల్లో నిరాశను కలిగిస్తోంది. అసెంబ్లీలో పాసం సునీల్ కుమార్ మాట్లాడుతూ నిధులు అందుబాటులో ఉండి కూడా అధికారులు పనులు మొదలుపెట్టకపోవడం చాలా దురదృష్టకరం. ప్రతి ఎన్నికల సమయంలో ఈ బ్రిడ్జి పూర్తి చేస్తామని వాగ్దానాలు చేస్తారు, కానీ ఇప్పటివరకు ఒక్క అడుగు ముందుకు వేయలేదు. వెంటనే ఆర్అండ్బి అధికారులు, రైల్వే అధికారులు కాంట్రాక్టర్‌ను పిలిపించి పనులు ప్రారంభించేలా ఆదేశాలు ఇవ్వాలి అని డిమాండ్ చేశారు. గూడూరులో ఈ బ్రిడ్జి పనులు ఆలస్యమవడంతో రాకపోకలలో తీవ్రమైన సమస్యలు తలెత్తుతున్నాయి. రోజూ వందలాది వాహనాలు, పాదచారులు ఇబ్బందులు పడుతున్నారని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. స్థానికంగా ప్రజలు మాత్రం ఇక మాకు వాగ్దానాలు కాదు, పనులు కావాలి. నిధులు కేటాయించినప్పటికీ ఈ స్థాయిలో నిర్లక్ష్యం అంగీకారయోగ్యం కాదు. ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకుని బ్రిడ్జి పనులను పూర్తిచేయాలి అని డిమాండ్ చేస్తున్నారు.

## పట్టణ కాలువలపై ఆక్రమణలు తొలగించాలి : షేక్ కరీముల్లా

ప్రజాభూమి ప్రతినిధి - శ్రీకాళహస్తి టౌన్ :

శ్రీకాళహస్తి పట్టణంలో కాలువలపై ఉన్న ఆక్రమిత బండలను తొలగించి, వర్షాకాలం ముందే కాలువలను శుభ్రం చేయాలని కాంగ్రెస్ పార్టీ తిరుపతి జిల్లా మైనార్టీ సెల్ జనరల్ సెక్రటరీ షేక్ కరీముల్లా పురపాలక సంఘం కమిషనర్ పి. భవానీ ప్రసాద్‌కి వినతి పత్రం సమర్పించారు..ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్.ఎమ్.వాడ, ది స్కూల్ టర్నింగ్, జయరామరావు వీధి, రామమందిరం, రంగయ్య బడి, పూసల వీధి సచివాలయం, కుమారస్వామి తిప్ప మున్సిపల్ అప్పర్ ప్రైమరీ స్కూల్, మసీదు ప్రాంతం, బజారు వీధి, నగిరి వీధి వంటి పలు ప్రాంతాల్లో వర్షాలు పడితే రోడ్లు నీటమునిగి స్థానికులు, విద్యార్థులు, పాదచారులు, ద్విచక్రవాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. కాలువల్లో పేరుకుపోయిన చెత్త, ప్లాస్టిక్ కవర్లు, వాటర్ బాటిల్స్, పూడికను తొలగించాలని, అలాగే కాలువలపై ఉన్న ఆక్రమిత బండలను తొలగించి రాబోయే వర్షాలకు ముందే జాగ్రత్త చర్యలు తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. వినతి పత్రంపై స్పందించిన కమిషనర్ పి. భవానీ ప్రసాద్ సమస్యపై సానుకూలంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు బంగారు రమేష్ రాయల్, కాంగ్రెస్ బోర్డ్ ఆఫ్ డైరెక్టర్ అర్జున గురుమూర్తి, ఎమ్మెల్యే కన్టెంటెడ్ ఎస్. చిరంజీవి, కేకేసి పట్టణ అధ్యక్షులు షేక్ ఫక్రుద్దీన్, మైనార్టీ సెల్ పట్టణ జనరల్ సెక్రటరీ హతాన్ అల్తాఫ్, వైస్ ప్రెసిడెంట్ షేక్ జిలాని భాష, షేక్ బబ్లు, వెంకీ టి, షేక్ రహంతుల్లా, కన్నప్ప, షేక్ మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.



## ఓం శక్తి తల్లిని దర్శించిన బియ్యపు శ్రీవాణి రెడ్డి

### నవరాత్రి శుభ సందర్భంగా ప్రత్యేక పూజలు

### తిరువళ్ల శనివారాల అలంకరణలో పెరుమాళ్ స్వామి దర్శనం

ప్రజాభూమి ప్రతినిధి - శ్రీకాళహస్తి టౌన్ :

శ్రీకాళహస్తి పట్టణంలోని ఓం శక్తి తల్లి ఆలయంలో దేవీ నవరాత్రుల శుభ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి సతీమణి బియ్యపు శ్రీవాణి రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా 8వ వార్డు నాయకులు చందర్రాజు సహా ఇతరులు ఆమెకు స్వాగతం పలికి ప్రత్యేక దర్శన ఏర్పాట్లు చేశారు. అనంతరం మహిళలు శ్రీవాణి రెడ్డికి అమ్మవారి తాంబూలం, తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం తిరువళ్ల శనివారాల సందర్భంగా ప్రత్యేక అలంకరణ చేసిన పెరుమాళ్ స్వామిని కూడా ఆమె దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో మున్నా రాయల్, పఠాన్ ఫరీద్, అస్లాం, జీవీకే రెడ్డి, సూర్య, సతీష్, యాకూబ్, సురేష్, శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.



## గరుడ సేవ కోసం తిరుమల చేరిన గొడుగులు

ప్రజాభూమిప్రతినిధి - తిరుమల

తిరుమలలో జరుగుతున్న శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాలలో భాగంగా గరుడ సేవ కోసం చెన్నైకు చెందిన హిందూ ధర్మార్థ సమితి తరఫున 9 గొడుగులు శనివారం తిరుమలకు చేరాయి. ఈ గొడుగుల నుసదరు సమితి ట్రస్టీ ఆర్.ఆర్. గోపాల్ జీ టిటిడి చైర్మన్ బీ.ఆర్. నాయుడు, ఈవో అనిల్ కుమార్ సింఘాల్ లకు అందజేశారు. వరుసగా 21వ సారి శ్రీవారికి గొడుగులను సమర్పిస్తున్నారు. ఈ కార్యక్రమంలో టిటిడి బోర్డు సభ్యులు శాంతా రామ్, శ్రీమతి ప్రశాంతి, కృష్ణ మూర్తి వైద్యనాథన్ తదితర అధికారులు పాల్గొన్నారు.



# గూడూరును జిల్లా చేయండి - బల్లి

ప్రజాభూమి ప్రతినిధి - గూడూరు టౌన్

అసెంబ్లీ సమావేశాలు చివరి రోజున శాసనమండలిలో ఎమ్మెల్సీ బల్లి కళ్యాణ్ చక్రవర్తి మాట్లాడుతూ గూడూరు జిల్లా కావాలని ప్రభుత్వాన్ని కోరడం జరిగింది. రాష్ట్రంలో జిల్లాలు మండలాలు పేర్లు మార్పులు చేర్పుల కోసం మరియు చర్యలు అధ్యయనం కోసం ప్రభుత్వం మంత్రివర్గ ఉప సంఘాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. జిల్లాలు మండలాలు నిర్ణయించే ముందు స్థానిక ప్రాంతం చారిత్రక, సాంస్కృతిక నేపథ్యాన్ని పరిగణలోకి తీసుకొని సామాజిక, ఆర్థిక అభివృద్ధి కోసం అంతరాలు లేని విధంగా ప్రాంతాలను నిర్దేశించాలని ప్రభుత్వం సూచించిందని తెలిపారు. జిల్లా కేంద్రంగా ఏర్పాటు చేయుటకు గూడూరు పట్టణానికి అన్ని అర్హతలు ఉన్నాయి అని తెలిపారు.



గూడూరు పట్టణం ప్రధాన కేంద్రంగా సౌత్ సెంట్రల్ రైల్వే , సదరన్ రైల్వే కలుపుతూ గూడూరు రైల్వే జంక్షన్ ఉందని కృష్ణపట్నం పోర్టులోని సౌత్ పోల్ బెర్తులన్నీ గూడూరు నియోజకవర్గంలో ఉన్నాయని తెలిపారు. గూడూరు పట్టణం ఎన్ హెచ్-5 అనుకొని ఉంటుందని తెలిపారు. గంట ప్రయాణంలో రేణిగుంట విమానాశ్రయం సౌకర్యం ఉంటుందని తెలిపారు. చెన్నై-బెంగళూరు ఇండస్ట్రియల్ కారిడార్ క్రింద ఉన్న 10,500 ఎకరాలు భూమి కూడా గూడూరు నియోజకవర్గంలో ఉందని తెలిపారు. తక్షణమే జిల్లా కేంద్రంగా ప్రభుత్వ కార్యాలయాలు ఏర్పాటు చేయుటకు భవనాలు, ప్రభుత్వ భూములు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. గతంలో గూడూరు రెవెన్యూ కేంద్రంగా 19 మండలాలతో అతి పెద్ద రెవెన్యూ కేంద్రంగా ఉన్నదని ఇప్పుడు 25 నుంచి 30 మండలాలకు దగ్గరగా ఉంటుందని తెలిపారు. ఒక వేళ గూడూరు పట్టణాన్ని జిల్లా కేంద్రంగా ఏర్పాటు చేయుటకు వీలుకాని పక్షంలో గూడూరు నియోజకవర్గాన్ని నెల్లూరు జిల్లాలో కలపవలసిందిగా కోరారు. గూడూరు నియోజకవర్గంలోని ఐదు మండలాలలోని నాలుగు మండలాలు తీరప్రాంతంలో ఉన్నవి. గతంలో జిల్లా ప్రధాన కేంద్రమైన నెల్లూరుకి గూడూరు కేవలం 30 నుండి 50 కి.మీ దూరంలో ఉండేది. కానీ ఇప్పుడు గూడూరు నియోజకవర్గం తిరుపతి జిల్లా అయినాక తీరప్రాంత గ్రామాలకు 120 నుండి 150 కిలో మీటర్లు దూరంలో ఉంది. ఇక్కడ నుండి ప్రజలు వెళ్లి వారి సమస్యలు చెప్పుకోవాలంటే చాలా అసౌకర్యంగా , సామాన్యులకు ఆర్థిక ఇబ్బందిగా ఉందని కావున గూడూరు నియోజకవర్గ ప్రజల అభీష్టం మేరకు గూడూరు జిల్లా కేంద్రం కాని పక్షంలో జిల్లా నుండి మార్చి, నెల్లూరు జిల్లాలో కలపవలసిందిగా ప్రభుత్వాన్ని కోరిన ఎమ్మెల్సీ చక్రవర్తి...

# తిరుమల శ్రీవారికి శ్రీవిల్లి పుత్తూరు మాలలు

ప్రజాభూమిప్రతినిధి - తిరుమల

శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాల్లో భాగంగా గరుడసేవలో స్వామివారికి అలంకరించేందుకు తమిళనాడులోని శ్రీవిల్లిపుత్తూరు నుండి గోదాదేవిమాలలు శనివారం తిరుమలకు చేరుకున్నాయి. ముందుగా తిరుమలలోని శ్రీబేడి ఆంజనేయస్వామి ఆలయం వద్ద గల శ్రీ పెద్దజీయర్ మఠానికి మాలలను తీసుకొచ్చారు. అక్కడ తిరుమల పెద్దజీయర్‌స్వామి, చిన్నజీయర్‌స్వామి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ మాడవీధుల గుండా మంగళవాయిద్యాల నడుమ ఊరేగింపుగా గోదాదేవి మాలలను శ్రీవారి ఆలయంలోకి తీసుకెళ్లారు.





**రెండు కుటుంబాల వారీగా ఆండాళ్ మరియు శిఖామణి మాలలు**

ఆండాళ్ మాల - మాల అని కూడా పిలువబడే రెండు శిఖామణి దండలు పెద్ద బుట్టలలో ఉంచి, తిరుపతికి 650 కిలోమీటర్ల దూరంలో ఉన్న తమిళనాడులోని శ్రీవల్లిపుత్తూరుకు చెందిన రెండు కుటుంబాల పూల తయారీదారులు సమర్పిస్తున్నారు.

**భూదేవి అవతారం గోదాదేవి**

శ్రీవిల్లిపుత్తూరులో గోదాదేవికి అలంకరించిన మాలలను గరుడసేవ రోజు స్వామివారికి అలంకరించడం ఆనవాయితీగా వస్తోంది. శ్రీవిల్లిపుత్తూరులోని శ్రీరంగమన్నార్‌స్వామివారి ఆలయానికి గోదాదేవి తండ్రి శ్రీపెరియాళ్వార్ పుష్పకైంకర్యం చేసేవారని, రంగనాథునిపై అనన్యభక్తి కలిగిన శ్రీ గోదాదేవి పూలమాలలను మొదట తాను ధరించి ఆ తరువాత స్వామివారికి పంపేవారని పురాణాల ద్వారా తెలుస్తోంది. ఈ విషయాన్ని గుర్తించిన పెరియాళ్వార్ తన కుమార్తెను మందలించారని, ఆ తరువాత గోదాదేవి ధరించకుండా పంపిన మాలలను శ్రీరంగనాథుడు తిరస్కరించారని పురాణ కథనం. గోదాదేవి శ్రీవారి దేవేరి అయిన భూదేవి అవతారమని భావిస్తారు. ఈ కార్యక్రమంలో తమిళనాడు దేవాదాయశాఖ జాయింట్ మారియప్పన్, ఈవో చక్కరై అమ్మాళ్ శ్రీవారి ఆలయ డిప్యూటీ ఈవో లోకనాథం, శ్రీవిల్లిపుత్తూరు ఆలయ స్థానాచార్యులు రమేష్ రంగరాజన్, తదితరులు పాల్గొన్నారు.

# రేగడపల్లి గ్రామానికి పునరావాసం కల్పించేదెప్పుడు

ప్రజాభూమి ప్రతినిధి - రాపూరు



మండలం పరిధిలో కండలేరు జలాశయం నిర్మించడంతో తమిళనాడు తో పాటు ఇతర ప్రాంతాలకు దాహార్తిని తీర్చడమే కాకుండా లక్షలాది హెక్టార్లలో రైతుల పొలాలకు సాగు నీటిని అందిస్తుంది. ఈ కండలేరు ఆనకట్టకు ఆసియా ఖండంలోనే మట్టితో నిర్మించిన అతి పెద్ద పొడవైన ఆనకట్టగా పేరుంది. అయినప్పటికీ కండలేరు జలాశయం నిర్మాణంలో భాగంగా భూ సేకరణ చట్టం కింద రేగడపల్లి గ్రామంలోని నిమ్మ,జామ,దానేమ్మ, టేకు,వేప,బొప్పాయి తదితర పండ్ల తోటలతో పాటుగా ఇళ్లను భూ సేకరణ కింద స్వీకరించడం జరిగింది. అయితే ఈ గ్రామం కు పూర్తిస్థాయిలో నష్టపరిహారం చెల్లించలేదు. అంతేకాకుండా ఈ గ్రామస్తులకు ఇప్పటివరకు పునరావాసమును కల్పించకపోవడంతో అనేకసార్లు ఎమ్మెల్యే కి తెలియజేసినప్పటికీ. పలుమార్లు ఈ గ్రామం కు వచ్చి ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ, దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి, ఇతర పెద్దలు త్వరితగతనా మీ సమస్యలను పరిష్కరిస్తామని చెప్పినప్పటికీ ఇప్పటి వరకు కార్యాచరణ దాచలేదు. అంతేకాకుండా ఈ గ్రామస్తులు జిల్లా అధికారుల చుట్టూ అనేక సంవత్సరాల నుంచి తిరుగుతున్నప్పటికీ ఫలితం లేకపోవడంతో. రోజు రోజుకి కండలేరు జలాశయం నిటి సామర్థ్యమును పెంచుతుండటంతో అరకోర విద్యుత్ సౌకర్యంతో చేసేదేమీలేక చీకటి పడితే దోమలతో కుట్టించుకోవడం. విష సర్పాలు ఇళ్లలోకి రాకుండా ఇంటి ముందు మంటలేసుకొని కాపలా కాయడం. జీవనోపాధి లేక అరా కోరా చేపలు పట్టుకుంటే మత్స్యకారుల బెడద. ఇటు జీవనాధారం లేదు. అటు పునరావాసము లేదు. జీవనం సాగిస్తున్న పొలాలను పండ్ల తోటలను ప్రభుత్వం స్వాధీనం పరుచుకుంది. కానీ పూర్తిస్థాయిలో నష్టపరిహారం చెల్లించకుండానే నీటిని నింపేసింది. ఉద్యోగాలు కల్పిస్తామన్నారు. ఉద్యోగం అన్న ఊసే లేదు. ఎక్కడికైనా పోయి జీవనం సాగిస్తామంటే. చేతిలో చిల్లి గవ్వ కూడా లేదు. మరి జీవన సాగించడం ఎలా అని రేగడిపల్లి గ్రామస్తులు ప్రభుత్వాన్ని అధికారులని నిలదీస్తున్నారు. ఇప్పటికైనా ప్రజా ప్రతినిధులు, ఉన్నతాధికారులు త్వరితగతిన పూర్తిస్థాయిలో నష్ట పరిహారంను అందజేసి. డిడి డిఎన్‌ఏ ప్రకారం ఉద్యోగాలు కల్పించడంతో పాటుగా పునరావాసం ఏర్పాటు చేసి. మౌలిక వసతులు కల్పించాలని గ్రామస్తులు కోరుకుంటున్నారు.

## డ్రైఫ్రూట్ల మాలలతో శోభాయమానంగా స్నపన తిరుమంజనం

ప్రజాభూమిప్రతినిధి - తిరుమల



శ్రీవారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా శనివారం శ్రీవారి ఆలయంలో డ్రైఫ్రూట్లు, రోజామాలల అలంకారంతో స్నపనతిరుమంజనం శోభాయమానంగా జరిగింది. ఆలయంలోని రంగనాయకుల మండపంలో జరిగిన ఈ కార్యక్రమంలో వివిధ రకాల ఫలాలు, పుష్పాలతో స్వామి, అమ్మవార్ల ఉత్సవమూర్తులను అందంగా అలంకరించారు. బాదం, పిస్తా, కుంకుమపువ్వు, వట్టివేరు, పసుపు కొమ్ములు, ఎండు ద్రాక్ష, యాలకులు, తులసి, రోజామాలలతో శ్రీదేవి, భూదేవి సమేత శ్రీమలయప్పస్వామివారి ఉత్సవమూర్తులను అలంకరించారు. వివిధ రంగుల పుష్పాలు, ఫలాలు, సాంబ్రాణి, ధూపదీప నైవేద్యాల నడుమ రంగనాయకుల మండపం నూతనత్వాన్ని సంతరించుకుంది. ఈ సందర్భంగా పాలు, పెరుగు, తేనె, చందనం, పసుపు కొబ్బరినీళ్లు తదితర సుగంధద్రవ్యాలతో విశేషంగా అభిషేకం చేశారు. వేదపండితులు చతుర్వేదపారాయణం ఆలపించారు. బ్రహ్మోత్సవాల సమయంలో వాహనసేవల్లో తిరువీధుల్లో ఊరేగి అలసిపోయే స్వామివారు స్నపనతిరుమంజనంతో సేద తీరుతారని ఆలయ అర్చకులు తెలిపారు. కంకణభట్టర్ శ్రీ వేణుగోపాలదీక్షితులు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో చిన్నజీయంగార్, టిటిడి ఈవో అనిల్‌కుమార్ సింఘాల్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# చెవిరెడ్డి భాస్కర్ రెడ్డికి రిమాండ్ పొడిగింపు

## -కోర్టు అనుమతితో గోవింద మాల వేయనున్న చెవిరెడ్డి

ప్రజాభూమిప్రతినిధి - తిరుచానూరు



చంద్రగిరి మాజి ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి రిమాండ్‌ను విజయవాడ జిల్లా కోర్టు అక్టోబర్ 6, 2025 వరకు పొడిగించింది. ఈ మేరకు కోర్టు ఎసిబి కేసు పరిధిలో తన ఆదేశాలు జారీ చేసింది. రెగ్యులర్ బెయిల్ పిటిషన్‌పై ప్రభుత్వం తరఫున కౌంటర్ దాఖలు చేయగా, ఈ కేసులో వాదనలు సెప్టెంబర్ 29, 2025న జరగనున్నాయి. ఇదిలా ఉండగా, శ్రీవారి అనుగ్రహంతో భక్తి మార్గంలో కొనసాగుతున్న చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి ఈసారి కూడా గోవింద మాల ధరించనున్నారు. గత 23 ఏళ్లుగా తిరుమల శ్రీవారి బ్రహ్మోత్సవాల సందర్భంగా ఆయన ఆచారంగా కొనసాగిస్తూ వస్తున్న గోవింద మాల ధరించడం ఈసారి కూడా కోర్టు అనుమతితో జరగనుంది. ఎసిబి కోర్టు అనుమతితో సెప్టెంబర్ 27 నుండి అక్టోబర్ 2 వరకు ఆయన జైలులోనే గోవింద మాల ధరించనున్నారు. ఈ సందర్భంగా భక్తి ఆచారాల పట్ల గౌరవం చూపిన కోర్టుకు చెవిరెడ్డి కృతజ్ఞతలు తెలియజేశారు. భక్తి పరాయణతకు స్థానమిచ్చిన న్యాయవ్యవస్థకు చెవిరెడ్డి అనుచరులు మనఃపూర్వక ధన్యవాదాలు తెలిపారు. కేసు కోర్టు పరిధిలో ఉన్నప్పటికీ, భక్తి భావనల్ని ప్రక్కనపెట్టకుండా, సంప్రదాయాలకు గౌరవం చూపుతున్న తీర్పు న్యాయవ్యవస్థ యొక్క సానుకూల వైఖరికి నిదర్శనంగా భావిస్తున్నారు.

# పూలతోటలో స్వస్త్ నారీ, సశక్త్ పరివార్ అభియాన్

**-పాల్గొన్న దొరవారిసత్రం వీహెచ్చీ డాక్టర్ చైతన్య,ధనలక్ష్మి, ఐసీడీసీ అధికారులు**

**- ముఖ్య అతిథిలుగా శింగనాల్తూరు సర్పంచ్ దార మణి, కట్టువపల్లి ఆయకట్టు ఉపాధ్యక్షుడు ప్రసాద్ నాయుడు**

ప్రజాభూమిప్రతినిధి - దొరవారిసత్రం


స్వస్త్ నారీ, సశక్త్ పరివార్ అభియాన్ దేశవ్యాప్త ఆరోగ్య చొరవ ద్వారా ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ చేతులమీదుగా ప్రారంభించారు. ఇది భారతదేశం అంతటా మహిళలు, పిల్లల ఆరోగ్యం మరియు పోషణను మెరుగుపరచడంపై దృష్టి పెట్టింది. తో సారూప్యత లో నిర్వహించిన పోషణ్ మా - పోషకాహార అవగాహనకు అంకితం చేసిన నెల రోజుల ఉద్యమం - ఈ ప్రచారం బలమైన కుటుంబాలు, ఆరోగ్యకరమైన దేశాన్ని నిర్మించడంలో మహిళల ఆరోగ్యం యొక్క కీలక పాత్రను హైలైట్ చేస్తుంది.

## ప్రచార కార్యకలాపాలు వీటిని లక్ష్యంగా పెట్టుకున్నాయి

మహిళలు, కౌమార బాలికలు మరియు పిల్లల ఆరోగ్య ఫలితాలను మెరుగుపరచడం. అంటు, అంటువ్యాధి కాని వ్యాధుల కోసం స్క్రీనింగ్ అందించండి. పోషకాహారం, పరిశుభ్రతపై ఆరోగ్య సలహాలు, అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం. రోగ నిరోధక శక్తి ని, పిల్లల ఆరోగ్య సంరక్షణ ను బలోపేతం చేయాలి. దేశ వ్యాప్తంగా సమగ్రమైన ఆరోగ్య సేవలకు ప్రాప్యతను నిర్ధారించడం ఈ కార్యక్రమం ద్వారా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు లక్ష్యంగా ఏర్పరచుకొని ఉన్నాయి. అందులో భాగంగా దొరవారిసత్రం మండలం పూలతోట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు వైద్య అధికారులు ఐసిడిసి అధికారులు అంగన్వాడి కార్యకర్తలు ఏఎన్ఎంలో ఆశా వర్కర్లు ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. వైద్య సిబ్బంది చైతన్య డాక్టర్ సిహెచ్ఓ ధనలక్ష్మి అధ్వర్యంలో విద్యార్థులకు ప్రభుత్వ వైద్య సిబ్బంది ఆరోగ్య పరీక్షలు నిర్వహించి, ఔషధాలు అందజేశారు. మహిళల ఆరోగ్యం ద్వారా కుటుంబం ఆరోగ్యస్థాయి మెరుగవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో శింగనాల్తూరు పంచాయతి సర్పంచ్ దారా మణి, పూలతోట సీనియర్ నాయకులు కట్టువపల్లి ఆయకట్టు ఉపాధ్యక్షుడు ప్రసాద్ నాయుడు, ఐసిడిసి అధికారులు, అంగన్వాడి టీచర్లు, వైద్య సిబ్బంది, సచివాలయం ఏఎన్ఎంలు, అంగన్వాడి టీచర్లు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.



# గుర్రం జాషువా జీవితం ఆదర్శప్రాయం - కోలా ఆనంద్




ప్రజాభూమి ప్రతినిధి - శ్రీకాళహస్తి టౌన్ :

సమరసతా స్వరం, జాతీయతా గళం, భారతదేశం గర్వించదగ్గ కవికోకిల గుర్రం జాషువా 130వ జయంతి ఉత్సవాలు శనివారం తిరుపతి కచ్చపి ఆడిటోరియం లో నిర్వహించారు. ఈ సభలో ముఖ్య అతిథులుగా మాజీ కేంద్ర మంత్రి యలమంచిలి సత్యనారాయణ చౌదరి (సుజనా చౌదరి), బిజెపి సంఘటనా మంత్రి మధుకర్, జిల్లా అధ్యక్షులు సామంచి శ్రీనివాస్, ప్రముఖ కవులు, రచయితలతో పాటు బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు కోలా ఆనంద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ%”% జాషువా కవిత్వం కుల అసమానతలు, అంటరానితనం పై సమాజానికి చైతన్యం కలిగించిందని, జాతీయవాద సిద్ధాంతంతో దేశ సమైక్యత కాపాడేందుకు ఆయన కృషి చేశారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా పదాధికారులు, మండల అధ్యక్షులు, సీనియర్ నాయకులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## శ్రీ అన్నపూర్ణాదేవి అలంకరణలో శ్రీ దుర్గాదేవి దర్శనం

ప్రజాభూమి ప్రతినిధి= రామచంద్రపురం



రామచంద్రపురం మండలం సూరావారిపల్లి గ్రామం సమీపంలో ఉన్న సురభి గో సంరక్షణ శాలలో శనివారం అన్నపూర్ణాదేవి అలంకరణలో దుర్గాదేవి భక్తులకు దర్శనమిచ్చారు ఏకవీర సేవా ఫౌండేషన్ వ్యవస్థాపకులు ప్రతాప్ స్వామీజీ ఆధ్వర్యంలో అమ్మవారికి వివిధ రకాల సుగంధ భరితమైన ద్రవ్యాలతో అభిషేకాలు నిర్వహించారు నూతన వస్త్రాలు దరింపజేసి పలు రకాలుగా పుష్పాలతో అలంకరించి భక్తులకు దర్శనం భాగ్యం కల్పించారు గోమాత కు ప్రత్యేక పూజలు చేసిన ప్రముఖ న్యాయవాది ముమ్మడి లీలాకృష్ణ కుటుంబ సమేతంగా కలిసి మేళా తాళాలు మంగళ వాయిద్యాలు నడుమ అమ్మవారికి సారె సమర్పించిన అనంతరం ఉత్సవాల్లో పాల్గొనేందుకు వచ్చిన భక్తులకు అన్నదానం నిర్వహించారు

# మండలంలో జి ఎస్ టి సవరణ పాటించని వ్యాపారులు

## - పాత ధరలకే అమ్మకాలు అధికారులు చర్యలు తీసుకోవాలంటున్న ప్రజలు

ప్రజాభూమిప్రతినిధి - వరదయ్యపాలెం



తిరుపతి జిల్లా లోని వరదయ్యపాలెం మండలం పరిధిలోని దుకాణదారులు కేంద్ర ప్రభుత్వం చేపట్టిన జీఎస్టీ సంస్కరణలతో 22 నుంచి చాలా వస్తువుల ధరలు తగ్గాయి. అయితే, కొందరు వ్యాపారాలు పన్ను తగ్గింపు తర్వాత కూడా పాత ధరలకే అమ్మకాలు చేపడుతున్నారు. ఓల్డ్ స్టాక్ అంటూ కొందరు కహానీలు చెబుతున్నారు అని వినియోగదారులు ఆరోపణలు చేస్తున్నారు. దీంతో కొందరు వ్యాపారుల జేబుల్లోకి అతిగా జీఎస్టీ తగ్గింపు ప్రయోజనం వెళ్తుంది. వ్యాపారస్తులు మాత్రం ఈ విషయంలో తగ్గేదే లేదంటున్నారు. అలాంటి వారిపై అధికారులు చర్యలు తీసుకోవాలని వినియోగదారులు ప్రజలు కోరుకుంటున్నారు. ప్రభుత్వాలు మాత్రం ఇలాంటి అనుభవాలు ఎదురుకుంటే ఈ టోల్ ఫ్రీ నెంబర్ '1915'కి కాల్ చేసి ఫిర్యాదు చేయండి అని తెలుపుతుంది.

## శ్రీవారి ఆలయ సిబ్బందికి వస్త్ర బహుమానం

ప్రజాభూమిప్రతినిధి - తిరుమల



శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాల్లో సేవలందిస్తున్న శ్రీవారి ఆలయ అర్చకులు, వేదపారాయణదారులు, ఇతర సిబ్బంది, పోటు సిబ్బంది, వాహనం బేరర్లు, మేళం సిబ్బంది, కల్యాణకట్ట క్షురకులకు శనివారం ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్యే శ్రీమతి వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి దంపతులు వస్త్ర బహుమానం అందజేశారు. తిరుమల వైభవోత్సవ మండపంలో టీటీడీ చైర్మన్ బీ.ఆర్.నాయుడు చేతులమీదుగా వస్త్రాలను అందించారు. ఈ సందర్భంగా వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి మాట్లాడుతూ గత 8 సంవత్సరాలుగా బ్రహ్మోత్సవాల సిబ్బందికి వస్త్ర బహుమానం అందిస్తున్నట్టు చెప్పారు. స్వామివారి కృపతో సిబ్బందికి వస్త్ర బహుమానం అందించడం అదృష్టంగా భావిస్తున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీవారి ఆలయ పేష్కార్ రామకృష్ణ, పోటు పేష్కార్ మునిరత్నం, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## శ్రీ సీతాలాంబ తల్లి సేవలో బియ్యపు శ్రీవాణి రెడ్డి

**- ప్రత్యేక పూజలు, అన్నదాన కార్యక్రమం నిర్వహణ**

ప్రజాభూమి ప్రతినిధి - శ్రీకాళహస్తి టౌన్ :



శ్రీకాళహస్తి పట్టణంలో దేవీ నవరాత్రుల శుభ సందర్భంగా వెలసిన శ్రీ సీతాలాంబ అమ్మవారిని మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి సతీమణి బియ్యపు శ్రీవాణి రెడ్డి ప్రత్యేకంగా దర్శించుకున్నారు. ఈ సందర్భంగా దేవస్థానం మాజీ చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ముందుగా దేవస్థానం చైర్మన్ పాలమంగళం రవి కుటుంబ సమేతంగా బియ్యపు శ్రీవాణి రెడ్డిని స్వాగతించి ప్రత్యేక దర్శన ఏర్పాట్లు చేశారు. అనంతరం పూజారులు ఆశీర్వచనం చేసి తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం శ్రీ సీతాలాంబ తల్లి సమక్షంలో అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో చందర్ రాజు, బాలిశెట్టి శేఖర్, పుట్టా లీలావతి, ఆరిఫ్, కోళ్లూరు హరినాయుడు, మున్నా రాయల్, కంట ఉదయ్ కుమార్, శ్రీవారి సురేష్, వల్లం గోపి, మోహన్ గౌడ్, పఠాన్ ఫరీద్, పీఎం చంద్ర, ఆర్కార్డ్ శంకర్, కుమార్, నారాయణ, అస్లాం, జీవీకే రెడ్డి, సూర్య, సతీష్, యాకూబ్, సురేష్, శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాభూమి

తూర్పుగోదావరి 12

ఆదివారం , 28 సెప్టెంబర్, 2025

## గొల్లపాలెంలోమెగా డిఎస్సీ విజేతలకు సత్కారం

ప్రజాభూమి,కాజులూరు.



జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గొల్లపాలెం పూర్వ విద్యార్థులు 7 గురు మెగా డిఎస్సీలో ప్రభుత్వ ఉద్యోగాలు సాధించిన సందర్భంగా వీరిని ఘనంగా సత్కరించారు. ఈమేరకు శనివారం గ్రామ సర్పంచ్ పోతురాజు ప్రసన్న మౌనిక తోపాటు పలువురు ఈ సత్కారం చేసారు.వీరిలో పిఇటి చింతలక్రింద శ్రీనివాస్ రావు ,పోతురాజు శ్రీను ,వనుం తనుజ్ కుమార్ ,ఓలేటి మైథిలి, మసాబత్తుల శ్రీనుబాబు , పోతురాజు వెంకటేష్ బాబు ,దేగల రవళిలను గొల్లపాలెం ఉన్నత పాఠశాలకి ఆహ్వానించి పీడీ జి సునీల్ కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ ప్రసన్న మౌనిక మాట్లాడుతూ వీరంతా డీఎస్సీలో విజయం సాధించడం తమ గ్రామానికి గర్వంగా ఉందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమం లో గొల్లపాలెం సొసైట్ ఛైర్మన్ అంగర కృష్ణ, ఉప సర్పంచ్ తాడి భువనేశ్వరి వాసు రెడ్డి, పేరెంట్స్ కమిటీ ఛైర్మన్ ముర్రే శివ శంకర్, దీవెన మెడికల్స్ వెంకన్న బాబు, టీడీపీ యూత్ అధ్యక్షులు వెంకట రమణ, వనమాడి శ్రీను, గొల్లపల్లి చిన్న, కె. రాజ్, పిల్లారి శెట్టి రాంబాబు, నల్లం నాగేశ్వరావు, తాతారావు, చిన్న. పూర్వ విద్యార్థులు, ఎన్ సి సి క్యాడేట్స్, క్రీడాకారులు పాల్గొన్నారు.

## జగన్నాధగిరిలో స్వస్థ్ నారీ సశక్త్ పరివార్

ప్రజాభూమి,కాజులూరు.



గొల్లపాలెం పిహెచ్ సి పరిధిలోని స్వస్థ్ నారీ సశక్త్ పరివార్ కార్యక్రమంలో భాగంగా జగన్నాధగిరి ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ వర్ధ వైద్య శిబిరము నిర్వహించారు ..ఈ శిబిరాన్ని గ్రామ సర్పంచ్ కొటాని అచ్చుతాంబ అరుణ శ్రీనివాసరావు, స్థానిక ఎంపీటీసీ సభ్యురాలు కోప్పన లక్ష్మి ప్రారంబించారు. ఈ మేరకు శనివారం కార్యక్రమం కాజులూరు మండలం జగన్నాదగి గ్రామంలో జరిగింది. ఈ సందర్భంగా శిబిరంలో చెవి గొంతు ముక్కు వైద్య నిపుణులు డాక్టర్ అనన్య వైద్య సేవలు అందించారు .అరలాగే ఈ శిబిరంలో 130 మందికి వైద్య సేవలు అందించారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు పోషకాహార శిబిరం ఏర్పాటు చేశారు.ఈసందర్భంగా గర్భిణీ స్త్రీ లకు శ్రీమంతాలు ,పిల్లలకు అన్నప్రాసన కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలో ఆరోగ్య సేవలు అందించిన ఆశా కార్యకర్తలు ఎం మరియమ్మ, ఎల్. మంగతాయారు లను ఎంపీటీసీ సభ్యురాలు కోప్పన లక్ష్మి ఆధ్వర్యంలో గ్రామస్తులు ఘనంగా సన్మానించారు కార్యక్రమంలో స్థానిక మాజీ సర్పంచ్ కోటని గణేష్ , పైడికొండల రాజు , నల్లా వసంత , యాళ్ల సత్తిబాబు , యాళ్ల శంకర్ , గంపల సుబ్బారావు , అమలాకంటి సత్తిబాబు , .దవులూరి సురేష్ ,కాజువతి రామకృష్ణ , సూపెర్వైసర్ సి హెచ్ సూర్యారావు , సుజాత, వాసవి, దుర్గ, హెల్త్ అసిస్టెంట్ లు నరాల రాజారావు ,డి.సత్తి బాబు .శ్రీనివాసు , వెంకటేశ్వర రావు పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసరావు, పారామెడికల్ సిబ్బంది 104 సిబ్బంది , ఏఎన్ఎంలు, ఆశాలు తదితరులు పాల్గున్నారు

## ఏలేశ్వరం అర్బన్ లో పౌష్టికాహార మాసోత్సవాలు

### హాజరైన ప్రజా ప్రతినిధులు ఐసిడిఎస్ అధికారులు

ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం



కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజారోగ్యం పై ప్రత్యేక దృష్టి సారించారాని నగర పంచాయతీ చైర్మన్ అలమండ సత్యవతి చలమయ్య అన్నారు.ఈ నెల 17వ తేదీ నుండి పౌష్టికాహార మాసోత్సవాలు కేంద్ర రాష్ట్ర ఆదేశానుసారం నిర్వహింస్తున్నామని,దీనిలో భాగంగా ఏలేశ్వరం నగర పంచాయతీ అంబేద్కర్ నగర్ సచివాలయం 2,3,4,పరిధిలోసుపోసిత్ భారత్ సక్షం భారత్, స్వస్థ నారి సశక్త పరివార్ కార్యక్రమాన్ని, వైద్య శాఖ అంగన్వాడి సిబ్బంది ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధులు నగర పంచాయతీ చైర్మన్ అలమండ సత్యవతి,పలువురు నేతలు హాజరయ్యారు. కిషోర్ బాలికలకు ఆరోగ్య పరీక్షలు, ఫ్రీ స్కూల్ చిన్నారులతో యోగా కార్యక్రమాల, చిన్నారులకు అపార్ ఆధార్, అభా కార్డ్స్ , వంటి పలు అంశాలను నిర్వహించారు.అనంతరం అంగన్వాడీ విద్యార్థులు తల్లులకు కి క్విజ్ పోటీ చేపట్టారు. తండ్రులకు ఆడబిడ్డలతో బైక్ పోటీలు నిర్వహించారు. అనంతరం పోటీలలో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో నేతలు అలమండ చలమయ్య బొద్దిరెడ్డి గోపి, మూది నారాయణస్వామి, సిడగం వెంకటేశ్వరరావు, బదిరెడ్డి గోవింద్, బజిరెడ్డి వెంకటరమణమ్మ ,సుంకర రాంబాబు, సామంతుల సూర్య కుమార్, వాగు బలరాం, వాగు రాజేష్, జొన్నాడ వీరబాబు, ఐసిడిస్ సిడీపీఓ పద్మావతి సూపర్వైజర్ కె సూర్య కుమారి,నగర పంచాయతీ అధికారులుఆరోగ్య శాఖ అధికారులు.అంగన్వాడీ,టీచర్స్, హెల్పర్ ఆశా వర్కర్లు, తదితరులు పాల్గొన్నారు

## భద్రవరంలో స్వస్త నారీ సశక్త్ పరివార్ కార్యక్రమంలో పాల్గొన్న కూటమి శ్రేణులు

ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం



రాష్ట్రంలో ప్రతి ఒక్కరూ ఆరోగ్యకరమైన జీవితాన్ని గడపడం కూటమి ప్రభుత్వం లక్ష్యమని కూటమి శ్రేణులు అన్నారు.ఈ సందర్భంగా ఏలేశ్వరం మండలం భద్రవరం గ్రామంలో ఎమ్మెల్యే వరుపుల సత్య ప్రభ సూచనలతో స్వస్త్ నారీ సశక్త్ పరివార్ అభయాన్ కార్యక్రమం చేపట్టారు.ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్, కూనపురెడ్డి సుబ్బారావు,టీడీపీ నేతలు జిగటాపు సూరిబాబు,ఎంపీటీసీ కొప్పుల బాబ్జి ముఖ్య అతిథిదులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరంలో వైద్యాధికారులు గ్రామ ప్రజలకు పలు రకాల ఉచిత వైద్య పరీక్షలు అందించారు.ఆరోగ్యకరమైన మహిళలు బలమైన కుటుంబాల కోసం కూటమి ప్రభుత్వం ఈ కార్యక్రమము ఏర్పాటు చేశారని తెలిపారు. మహిళలలకు స్క్రీనింగ్, రక్తపోటు,మధుమ్యాహం,నోటి క్యాన్సర్,రొమ్ము క్యాన్సర్,గర్భాశయ క్యాన్సర్, మొదలగు వ్యాధులకు వైద్యులు నిర్ధారణ పరీక్షలు చేపట్టారు.అవసరమగు మందులను రోగులకు అందించారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి,పాలకవర్గ సభ్యులు,వైద్య ఆరోగ్య శాఖ అధికారులు,హెల్త్ సూపర్వైజర్స్, హెల్త్ అసిస్టెంట్లు,ఎంఎల్ హెచ్ పి లు, ఏఎన్ఎంలు ఆశా వర్కర్లు, అంగన్వాడీ కార్యకర్తలు,కూటమి నేతలు తదితరులు పాల్గొన్నారు.

## ఈవీఎం గుడౌన్లను తనిఖీ చేసి పరిశీలించిన జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి

ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం



జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి కేంద్ర, రాష్ట్ర ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలు మేరకు చేపట్టే సాధారణ తనిఖీల్లో భాగంగా శనివారం ఉదయం ఈవీఎమ్ గోడౌన్ ను పరిశీలించినట్లు తెలిపారు.ఈ సందర్భంగా, స్థానిక ఎఫ్ .సి .ఐ గోడౌన్ లో భద్రపరచిన ఈవీఎమ్ గోడౌన్ ను కలెక్టర్, రాజమండ్రి ఆర్డీఓ ఆర్. కృష్ణ నాయక్, మరియు వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలిసి సందర్శించడం జరిగింది. కలెక్టర్ కీర్తి చేకూరి మాట్లాడుతూ, కేంద్ర, రాష్ట్ర ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలు ప్రకారం నియోజకవర్గాలు వారీగా ఈవీఎమ్‌లను భద్రపరచిన గోడౌన్ ను రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో సందర్శించి, తనిఖీలు చేపట్టడం, సంబంధిత రిజిస్టర్‌లో సంతకాలు చేయించడం జరుగుతుందని చెప్పారు. స్ట్రాంగ్ రూమ్‌లలో ఈవీఎమ్‌లను నిరంతర సీసీటీవీ కెమెరాల ప్రత్యక్ష పర్యవేక్షణలో ఉంచడం జరుగుతుందని పేర్కొన్నారు.

కలెక్టర్ వెంట ఈవీఎమ్ నోడల్ అధికారి రాజమండ్రి ఆర్డీవో ఆర్. కృష్ణ నాయక్, అర్బన్ తహసిల్దార్ పి. హెచ్.జి. ఆర్. పాపారావు, రాజకీయ పార్టీల ప్రతి నిధులు బి. రామచంద్ర రావు( బీజేపీ ), దత్తాత్రేయ శర్మ %-% బీజేపీ ఆనంద్ %- టీడీపీ నాగరాజు - జనసేన , రెవెన్యూ, భద్రత సిబ్బంది పాల్గొన్నారు.

## గర్భిణీలు క్రమం తప్పకుండా పోషకాహారం తీసుకోవాలి

### శారదా నర్సింగ్ హెూమ్ గైనకాలజిస్ట్ శ్రావ్య.

ప్రజాభూమి,రామచంద్రపురం.



గర్భిణీ స్త్రీలు క్రమం తప్పకుండా పోషకాహారం గల ఆహార పదార్థాలను తీసుకోవాలని రామచంద్రపురం శారద నర్సింగ్ హెూమ్ గైనకాలజిస్ట్ శ్రావ్యా సూచించారు. శనివారంయనమదల గ్రామంలో స్వస్త్ నారి సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమంలో రామచంద్రపురం శారద నర్సింగ్ హెూమ్ గైనకాలజిస్ట్ డాక్టర్ శ్రావ్య పాల్గొని గ్రామములోని అంగన్వాడి సెంటర్ నుండి పిల్లలకు గర్భిణీలకు బాలింతలకు అందించే పోషకాహారాన్ని క్రమం తప్పకుండా తీసుకోవాలని, అలాగే ఆకుకూరలు ములగాకు, కరివేపాకు, గోంగూర మొదలగు వాటిలో ఐరన్ ఎక్కువగా ఉంటుందని, అందువల్ల రక్తంలో హిమోగ్లోబిన్ శాతం పెరుగుతుందని తెలిపారు. గర్భిణీ స్త్రీలు క్రమం తప్పకుండా చెకప్ లు చేయించుకోవాలని, ధనుర్వాతం రాకుండా వ్యాక్సిన్ వేయించుకోవాలని తెలిపారు. గ్రామ సర్పంచ్ పంపన వెంకటరమణ మాట్లాడుతూ యనమదల గ్రామంలో ప్రతి ఒక్కరు ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని అందువలన వ్యాధులను త్వరగా గుర్తించి చికిత్స పొందవచ్చునని తెలిపారు.కూటమి నాయకులు నిమ్మగడ్డ విజయ్ మాట్లాడుతూ కుటుంబంలోని స్త్రీ ఆరోగ్యంగా ఉంటే కుటుంబం శక్తివంతంగా ఉండి అభివృద్ధి చెందుతుందని, స్త్రీలను ప్రత్యేకంగా పరీక్షించుటకు ఇక్కడ గైనకాలజిస్ట్ సేవలు వినియోగించుకోవాలని , బిపి , షుగర్ , హిమోగ్లోబిన్ వంటి పరీక్షలు, అనుమానిత క్యాన్సర్ పరీక్షలు ఇక్కడ నిర్వహిస్తారని తెలిపారు. విత్తనాల వెంకటరమణ మాజీ ఎంపీటీసీ ఏర్పాట్లను పర్యవేక్షించారు.కూటమి నాయకులు నాగిరెడ్డి సతీష్ , ఆరోగ్య సేవలు అందిస్తున్న డాక్టర్ శ్రావ్యని, గ్రామ సర్పంచ్ కూటమి నాయకులను ,హెల్త్ అసిస్టెంట్లు లను, డివిజనల్ సూపర్వైజర్ ని ఘనంగా సత్కరించారు .అనంతరం స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర ప్రదేశ్ కార్యక్రమంలో భాగంగా మొక్కను నాటారు. ఈ కార్యక్రమంలో నాయకులు గుణ్ణం కృష్ణమూర్తి, కోటి ఏడుకొండలు , శ్రీకృష్ణ తదితరనాయకులు , డివిజన్ సూపర్వైజర్ జి కమల్ శేషు, సెక్రటరీ భాస్కరరావు, సూపర్వైజర్లు డి వైకుంఠ రావు, ఈ రత్నం , ఏఎన్ఎం సుధారాణి, హెల్త్ అసిస్టెంట్లు భాస్కర్ ,శ్రీనివాస్ మరియు ఆరోగ్య సిబ్బంది గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో ప్రతి కుటుంబం ఆరోగ్యంగా ఉండటమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

### ఏలేశ్వరం అర్బన్ పి హెచ్ సి ద్వారా బీసీ హాస్టల్ ఆవరణలో స్వస్త్ నారి సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమం

ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం



ఏలేశ్వరం అర్బన్ పిహెచ్సి పరిధిలో అంబేద్కర్ నగర్ ఎస్సీ బాయ్స్ హాస్టల్ వద్ద స్వస్త్ నారి సశక్త్ పరివార్ కార్యక్రమాన్ని అర్బన్ పిహెచ్సి హెల్త్ సూపర్వైజర్ ఎస్. విజయలక్ష్మి ఆధ్వర్యంలో శనివారం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కూటమి శ్రేణులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా కూటమి నాయకులు మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రతి కుటుంబం ఆరోగ్యంగా ఉండటమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో ఏర్పాటుచేసిన ఉచిత వైద్య శిబిరంలో పట్టణ ప్రజలకు వాళ్ళు రకాల ఉచిత వైద్య పరీక్షలు అందించారు. ఆరోగ్యకరమైన మహిళలు బలమైన కుటుంబాల కోసం కూటమికి ప్రభుత్వం ఈ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అంతేకాకుండా మహిళల్లో అధికంగా క్యాన్సర్ వ్యాధి రావడం జరుగుతుందని, తొలి దశలోనే వ్యాధికి సంబంధించిన స్క్రీనింగ్ టెస్ట్ లు వాటికి సంబంధించిన టెస్టులన్నీ చేయించుకుని జాగ్రత్తలు తీసుకోవాలి అన్నారు. ఈ కార్యక్రమంలో నగర పంచాయతీ చైర్పర్సన్ అలమండ సత్యవతి, కౌన్సిలర్లు అలమండ చలమయ్య,బొదిరెడ్డి గోపాలకృష్ణ,మూది నారాయణస్వామి,బదిరెడ్డి గోవింద్ బాబు,శిడగం వెంకటేశ్వరరావు,సామంతుల సూర్య కుమార్, సుంకర రాంబాబు,కోణాల వెంకటరమణ,ఎండగుండి నాగబాబు, హెల్త్ సూపర్వైజర్ ఎస్వీ రమణ, ఐసిడిఎస్ సూపర్వైజర్ సూర్యకుమారి,సబ్ యూనిట్ ఆఫీసర్ ఎన్ వి సత్యనారాయణ, ఫార్మసిస్ట్ మణికుమార్,హెల్త్ అసిస్టెంట్ రాజేంద్రప్రసాద్,ఏఎన్ఎంలు,ఆశా వర్కర్లు,అంగన్వాడి వర్కర్లు తదితర కూటమి పార్టీ శ్రేణులు,వైసీపీ శ్రేణులు, ఆసుపత్రి సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలంటూ " గాంధీ, అంబేద్కర్ విగ్రహాలకు వినతిపత్రాలు

ప్రజాభూమి,రామచంద్రపురం.





రామచంద్రపురం పట్టణం లో స్థానిక మహాత్మ గాంధీ, డాక్టర్ బి. ఆర్. అంబేద్కర్ లకు సచివాలయం ఉద్యోగులు తమ డిమాండ్లతో కూడిన వినతిపత్రంలు సమర్పించారు. ఈనెల 23 వ తేదీ నుండి వివిధ దశాలలో అనేక ఉద్యమాలు చేస్తున్నామని, వాలంటీర్ల స్థాయి సర్వేల నుండి మినహా ఇంపు ఇవ్వాలని, తదితర కోర్కెలు పరిస్కారానికి రాష్ట్ర జేఏసీ నాయకులను రాష్ట్ర ప్రభుత్వం చర్చలకు ఆహ్వానించి పరిష్కరించాలని కోరుతూ ఈమేరకు శనివారం మహాత్మ గాంధీ, అంబేద్కర్ లు కళలు కన్న గ్రామ స్వరాజ్యం స్థాపన లక్ష్యాలకు అనుగుణంగా సచివాలయం ఉద్యోగులు పనిచేస్తున్నామని తెలియచేస్తూ "ఓ...మహాత్ములారా మీరన్నా ప్రభుత్వానికి తెలియచేయండి మాకు న్యాయం జరిగేలా చూడండి అంటూ వినతిపత్రాలు అందించారు.ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు మరియు గౌరవ అధ్యక్షులు మద్దాల బాపూజీ, చైర్మన్ విత్తనాల హరి కృష్ణ, వైస్ చైర్మన్ పులగం రామారెడ్డి, కన్వీనర్ రుద్రాక్షుల దుర్గా ప్రసాద్, కో- కన్వీనర్ చోళ్లంగి సత్యనారాయణ మరియు 12 సచివాలయాల నాయకులు ఎమ్. గంగరాజు, గుబ్బల సూరిబాబు, సుందరపల్లి రాంబాబు, డివిటి రమణ, సత్యవాణి, సుమ,సమీరా, మహేశ్వరీ,శివ రామకృష్ణ, శ్రీనివాస్,తేజ, సత్యనారాయణ తదితరులు పాల్గున్నారు.

## మన డబ్బులు మన లెక్కలు" యాప్‌పై అవగాహన కార్యక్రమం

ప్రజాభూమి కొత్తపేట ప్రతినిధి.



రావులపాలెం మండల మహిళా కార్యాలయం వద్ద అమృతవర్షిణి విఓ ఆధ్వర్యంలో మహిళా స్వయం సహాయక బృందాల సభ్యులతో ర్యాలీ నిర్వహించడం జరిగింది. (ఎస్ హెచ్ జి) కోసం ప్రవేశపెట్టిన "మన డబ్బులు మన లెక్కలు" యాప్‌పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ యాప్ ద్వారా మహిళలు తమ పొదుపు, అప్పుల వివరాలను పారదర్శకంగా తెలుసుకోవచ్చని అధికారులు వివరించారు. ఈ సందర్భంగా గ్రామంలో ఒక ర్యాలీ కూడా నిర్వహించారు. సమావేశంలో మహిళా సాధికారతకు తోడ్పడే ఉద్దేశ్యంతో రూపొందించిన ఈ యాప్ గురించి అధికారులు తెలియజేశారు. "ఉమెన్ పవర్" అనే ఈ యాప్‌ను ప్లేస్టోర్ నుండి డౌన్‌లోడ్ చేసుకోవచ్చని, దీని ద్వారా సభ్యులు తమ వ్యక్తిగత ఐడి నంబర్ ఉపయోగించి ఆర్థిక లావాదేవీల వివరాలను సులభంగా తెలుసుకోవచ్చని చెప్పారు. దీనివల్ల సంఘంలో పూర్తి పారదర్శకత ఉంటుందని, మోసాలకు తావు ఉండదని స్పష్టం చేశారు.? ఈ కార్యక్రమంలో ఎల్‌సీ సీసీలు, ఏపీఎం కె విజయ్, క్లస్టర్ సీసీ, వీఓఏలు ఈ నారి సభ్యులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ వైద్య కళాశాలు ప్రయివేటీకరణపై ఆర్డిఓకి వినతి పత్రం

ప్రజాభూమి ,రామచంద్రపురం.



రాష్ట్రంలో మెడికల్ కాలేజీల ప్రవేటీకరణకు టెండర్ నోటిఫికేషన్ ను కూటమి ప్రభుత్వం విడుదల చేసిందని దానిని విరమించుకోవాలని వైద్య కళాశాలలు ప్రైవేటీకరణ వ్యతిరేకిస్తూ ఆర్డిఓ కార్యాలయంలో 23వ వార్డ్ కౌన్సిలర్, పార్టీ చీఫ్ విప్ సాయి ప్రసాద్ వాడ్రేవు మండపేట నియోజకవర్గం లీగల్ సెల్ చైర్మన్ బొడ్డపాటి సురేష్ ఒక వినతి పత్రం అందజేశారు.ఈమేరకు శనివారం వీరు మాట్లాడుతూ

పీపీపీ మోడల్ అంటే ముమ్మాటికి ప్రవేటీకరణే అనిఇలా చేయడం వల్ల పేద విద్యార్థులకు వైద్య విద్యను దూరం చేస్తుంది. రూ.8,000 కోట్ల విలువైన ప్రభుత్వ ఆస్తులను కేవలం రూ. 5వేలకే సంవత్సరానికి ప్రవేటు సంస్థలకు లీజుకు ఇవ్వడం ద్వారా ప్రజల ఆస్తులను దోచుకుంటున్నారని పేర్కొన్నారు.. కమీషన్ల కోసం మెడికల్ కాలేజీలను ప్రైవేటు వ్యక్తులకు అమ్మేస్తుందని ఆరోపించారు .ప్రవేటు వైద్య కళాశాలలో అన్నీ అవకతవకలే జరుగుతున్నాయని వీటితో పాటు వినతిపత్రంలో పలు అంశాలు చేర్చి అందజేశారు.

## వైసిపి నాయకుడు లోవరాజు కు పితృ యోగం



ప్రజా భూమి ఉప్పలగుప్తం

పితృవియోగం తో బాధపడుతున్న వై. సీ పీ మండల జేసిఎస్ కన్వినర్ కోటుం లోవరాజు ను పరామర్శించిన ఉప్పలగుప్తం మండల సర్పంచుల సమాఖ్య అధ్యక్షులు కడిమి చిన్నవరాజు, భీమనపల్లి సర్పంచ్ పెయ్యల రాజ్ కుమార్, వైసీపీ నాయకులు జనిపెల్ల సంపత్ కుమార్ పాత్రికేయులు ఏబిజే రెడ్డి బాబు వాకపల్లి వెంకటేశ్వరరావు తదితరులు పరామర్శించిన వారిలో ఉన్నారు.

## గోదావరి డెల్టా వ్యవస్థను కాపాడుకోవాల్సిన అవసరం ఉంది

### శాసనసభలో కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు.

ప్రజాభూమి కొత్తపేట ప్రతినిధి.



కొత్తపేట - గోదావరి డెల్టా ఆయకట్టును కాపాడుకోవాల్సిన అవసరం ఉందని శాసనసభలో కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు వ్యాఖ్యానించారు. శనివారం ఆయన సభలో మాట్లాడుతూ సర్ ఆర్థర్ కాటన్ మహాశయుడు 150 ఏళ్ల క్రితం ఏర్పాటుచేసిన గోదావరి డెల్టా వ్యవస్థ ప్రస్తుతం శిథిలావస్థకు చేరుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. సుమారు 10లక్షల ఎకరాలకు గోదావరి జిల్లాల్లో తూర్పు, సెంట్రల్, పశ్చిమ డెల్టా అనే మూడు వ్యవస్థలుగా సాగునీరు, మురుగునీరు పారుదల అందించే వ్యవస్థ అస్తవ్యస్తంగా తయారై మెరకలు, మేటలు, ఆక్రమణలతో పూడుకుపోయి వరదల సమయంలో సముద్రంలోకి నీరు వెళ్లేందుకు ఇబ్బందులు ఎదురవుతున్నాయన్నారు. కోనసీమ ప్రాంతం నుంచే మొత్తం గోదావరి నీరు సముద్రంలోకి చేరాలన్నారు. సాగునీరు విడుదల సమయంలో సైతం లెవెల్స్ మెయింటెనన్స్ కుదరక రబీ సమయంలో రైతులకు సాగునీటి ఇబ్బందులు ఎదురవుతున్నాయన్నారు. కోనసీమ ప్రాంతం సెంట్రల్ డెల్టా పరిధిలో ఉండి 2.20లక్షల ఎకరాలకు సాగునీరు అందుతుందన్నారు. 5 నియోజకవర్గాల్లో లాకులు, డిపీలు, యూటీలు, సైఫన్లు శిథిలావస్థలో ఉండి సాగునీటి పారుదల, మురుగునీటి పారుదల వ్యవస్థలు సక్రమంగా జరగడం లేదన్నారు. 150ఏళ్ల నాటి వ్యవస్థను పునర్నిర్మాణం చేయాలన్నారు. ప్రధానంగా సెంట్రల్ డెల్టాకు ఆయువుపట్టులాంటి లొల్లలాకులను పునర్నిర్మాణం చేయాలన్నారు. లొల్లలాకులు దెబ్బతింటే మొత్తం కోనసీమకు సాగునీటి సరఫరా దెబ్బతింటుందన్నారు. కొత్తపేట నియోజకవర్గంలో ఉన్న లొల్ల లాకులతో పాటు చొప్పెల్ల లాకులు, ఆలమూరు లాకులు, పలివెల లాకులు, వాడపాలెం లాకులు, గోపాలపురం లాకులు మొత్తం ఆరు లాకులను పునర్నిర్మాణం చేయాలన్నారు.. కొత్త ఆయకట్టు ఏర్పాటుకు కృషిచేస్తూనే నాబార్డు లేదా ప్రపంచబ్యాంకు నిధులను సమీకరించి గోదావరి డెల్టా వ్యవస్థను దశలవారీగా, నాలుగైదు సంవత్సరాల్లో అయినా శిథిలమైన లాకులు తదితర వ్యవస్థల పునర్నిర్మాణాలు చేపట్టి గోదావరి డెల్టా వ్యవస్థను ఆధునీకరించాలని కోరారు.

## గుర్తు తెలియని కారు ఢీకొని భవాని మృతి

ప్రజా భూమి గండేపల్లి:



గండేపల్లి మండలం మురారి గ్రామం జాతీయ రహదారిపై మోటార్ సైకిల్ పై వెళుతున్న భవాని మాలదారంలో ఉన్న వ్యక్తి జగ్గంపేట వైపు నుండి రాజమండ్రి వైపు వెళుతున్న కారు ఢీకొని వెళ్లిపోవడంతో భవాని నీ స్థానికులు బిఎస్ఎన్ఎల్ ఆస్పత్రికి తరలించారుఅప్పటికే మృతి చెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు . వివరాల మేరకు గండేపల్లి గ్రామానికి చెందిన బోసన కూరి రంగబాబు(40) అనే వ్యక్తి గండేపల్లి నుండి రాజమహేంద్రవరం పని నిమిత్తం వెళుతుండగా వెనక నుండి కారు ఢీకొట్టింది. కారు ఆపకుండా వెళ్లిపోవడంతో స్థానికులు పోలీసులకు సమాచారం ఇచ్చారు సంఘటన స్థలానికి వెళ్లిన పోలీసులు . స్థానిక ఎస్సై శివనాగు చాకచక్యంగా నూతన టెక్నాలజీతో కారు ఆచూకీ లభ్యమైంది. వారి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి పోస్ట్ మార్టం నిమిత్తం రాజమహేంద్రవరం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు ఎస్సై శివ నాగబాబు తెలిపారు

Printed and Published and owned by A.RAMAMOHANREDDY, Printed at Mohaneeswar Publications, H.No. 12/3/135, 5TH CROSS, SAINAGAR, ANANTAPURAMU-515001, Andhra Pradesh.and Published from H.No. 12/3/135, 5TH CROSS, SAINAGAR, ANANTAPURAMU-515001, Andhra Pradesh. Editor : K.PURUSHOTHAMA KUMAR.RNI NO:APTEL/2023/90641, Cell :9110780469/ 9502116677